


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 182 • పేజీలు : 12 • సోమవారం 25 మార్చి 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


## రంగుల పండుగ
# హోలీ



- చెడుపై మంచి సాధించిన విజయం హోలీ పండుగ
- ప్రజలందరిలో సౌభ్రాతృత్వం,సద్భావనలను బలపరిచే పండుగ హోలీ
- శక్తివంతమైన పండుగకు చిహ్నంగా హోలీ
- ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

**విజయవాడ,మార్చి 24 (ఆంధ్రపత్రిక) :**"హోలీ పండుగ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు నా శుభాకాంక్షలు మిగతా 7లో



## ఎపి బిజెపి జాబితాపై
# తుది కసరత్తు

- ఏపీలో పోటీ చేసే బిజెపి అభ్యర్థుల ఫైనల్..?
- ఒకటి రెండు స్థానాల అభ్యర్థుల మార్పుపై సస్పెన్స్..
- బీజేపీ విడుదల చేసే జాబితాలో కొన్ని సీట్లు ప్రకటిస్తారని ప్రచారం

**అమరావతి, మార్చి 24 (ఆంధ్రపత్రిక) :**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో బీజేపీ పోటీ చేసే లోక్ సభ, అసెంబ్లీ స్థా నాల అభ్యర్థులు దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తుంది. అలాగే, కొందరు సీని యర్లను అసెంబ్లీక్ పోటీ చేయాలని బీజేపీ అది ,స్థానం సూచిం చింది.ప్రతి ఒక్కరూ ఎంపీ స్థానాలే ఆశిస్తే ఎలా అని కమలం పార్టీ ప్రశ్నిం చినట్లు తెలుస్తుంది. అలాగే, అనపర్తి అభ్యర్థి విషయంలో కసరత్తు కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. ఇక, తాజాగా వైసీపీని వీడి కమలం మిగతా 7లో

## త్వరలో ప్రజల్లోకి చంద్రబాబు

- 27 నుంచి చంద్రబాబు 'ప్రజాగళం' ప్రచారం..
- రోజుకు 3 నుంచి 4 నియోజకవర్గాల్లో సభలు, రోడ్ షోలు
- త్వరలో ఎన్నికల ప్రచారం ప్రారంభం
- ప్రణాళిక రూపొందించినట్లు తెదేపా వర్గాలు వెల్లడి



**అమరావతి, మార్చి 24 (ఆంధ్రపత్రిక) :** తెదేపా అధినేత చంద్రబాబు త్వరలో ఎన్నికల ప్రచా రం ప్రారంభించనున్నారు. 'ప్రజాగళం' పేరుతో నిర్వ హించే వివిధ మిగతా 7లో



## పీవోకే భారత్‌లో
# విలీనం..

- విశ్వాసం వ్యక్తం చేసిన రాజ్‌నాథ్ సింగ్
- కశ్మీరు వాళ్లు ఎప్పుడైనా స్వాధీనం చేసుకోగలరా?
- పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించి వాళ్లు ఆందోళన చెందాలి
- ప్రభుత్వం ఏదైనా ప్రణాళిక రూపొందిస్తోందా?
- ప్రపంచంలో ఏ దేశంపైనా దాడి చేయం..

**ఢిల్లీ,మార్చి 24 :** భారత్ లో విలీనం కావాలని పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజల నుంచే స్వయంగా డిమాం డ్లు వస్తున్నాయని భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ పేర్కొన్నారు. పీవోకే ప్రజలు భారత్లో విలీనం అవుతారనే విశ్వాసం తనకు ఉందన్నారు. కశ్మీర్‌పై పాక్ మిగతా 7లో

## కర్ణాటక సీఎం కీలక వ్యాఖ్యలు



**కర్ణాటక,మార్చి 24 :** మంత్రుల పిల్లలు, బంధువులకు టిక్కెట్లు ఇవ్వడం వంశపారంపర్య రాజకీయం కాదని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. ఓటర్ల సిఫార్సుల అంగీకారం కూడా అభ్యర్థులను ఎంచుకోవడానికి లేదా టికెట్స్ ఇవ్వడానికి కారణం అని ఆయన పేర్కొన్నారు.రాబోయే లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల రెండవ మిగతా 7లో

## బీజేపీకి ఉదయనిధి కౌంటర్



**చెన్నై,మార్చి 24 :** తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ బీజేపీ విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. బీజేపీ చేసిన వారసత్వ, కుటుంబ రాజకీయలకు సంబంధించిన వ్యాఖ్యలపై ఉదయనిధి ఆదివారం స్పందిస్తూ ఎదురుదాడి చేశారు.'బీజేపీ వాళ్లువిమర్శించినట్లు.. డీఎంకే పార్టీ కుటుంబ వారసత్వ పార్టీనే. నేను కూడా అంగీకరిస్తాను. అయితే తమిళనాడు ప్రజలు మొత్తం కరుణానిధి కుటుంబం' అని మంత్రి ఉదయనిధి అన్నారు.ఇటీవల మిగతా 7లో

## చావనైనా చస్తాను కానీ..ఆ స్థానాన్ని వీడను



**బిహార్, మార్చి 24 :** బిహార్‌లో లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఎన్డీయే పరస్పర అంగీకారంతో సీట్లను పంచుకుంది. కానీ మహాకూటమిలో సీట్ల పంపకాల సమస్య మరింత జటిలమయ్యేలా కనిపిస్తోంది.మొదట ఔరంగాబాద్ సీటు విష యంలో కాంగ్రెస్ నేతల్లో అసంతృప్తి వెల్లువెత్తగా ఇప్పుడు పూర్ణియా లోక్‌సభ సీటు విషయంలోనూ అదే పరిస్థితి నెల కొంది.తాజాగా బిహార్ మాజీ మంత్రి మిగతా 7లో

- గంజాయి బ్యాచ్ ఆగడాలకు హద్దు లేకుండా పోతోంది..
- ఇతర రాష్ట్రాలతో పోటీపడేలా ఏపీని అభివృద్ధి చేస్తాం..
- బోధనా పద్ధతుల్లో కేజీ నుంచి పీజీ వరకు సమూల మార్పులు చేస్తాం
- తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

## గంజాయి దొరుకుతున్నా
# చర్యలేవీ..

**అమరావతి, మార్చి 24 (ఆంధ్రపత్రిక):** తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపే రాష్ట్రంలో గంజాయి లేకుండా చేస్తామని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. సీఎం జగన్ నివా సం చుట్టూ గంజాయి దొరుకుతున్నా చర్యలు లేవని విమర్శించారు. ఆయన ఇంటి సమీపంలో తాగునీటి సమస్య ఉన్నా చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని వజ్ర రెసిడెన్సీ అపా ర్టుమెంట్ వాసులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో మాట్లాడారు. ఇతర రాష్ట్రాలతో పోటీపడేలా మిగతా 7లో





## సింగిల్‌గా
# పోటీ..

- ఫస్ట్ లిస్ట్ ప్రకటించిన మాయావతి
- పొత్తు పుకార్లను కొట్టిపారేసిన బీఎస్పీ అధినేత్రి మాయావతి

7లో

## గెలుపే లక్ష్యంగా
# పనిచేస్తా..

- పిఠాపురం నుంచి పవన్ భారీ మెజార్టీతో గెలిపిస్తాం
- తెదేపా ఇన్ఛార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ
- త్వరలో పిఠాపురం నుంచి పవన్ ప్రచారం ప్రారంభం

**అమరావతి, మార్చి 24 (ఆంధ్రపత్రిక) :** పిఠాపురం నుంచి జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెదేపా ఇన్ఛార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ చెప్పారు. ఆదివారం మిగతా 7లో



## మళ్లీ వైసిపిదే
# విజయం



- కులతత్వ,మతతత్వ పార్టీలు ఒక్కటయ్యాయి..
- ఆర్థిక ప్రయోజనాలు పొందిన నేతలు ఇప్పుడు మాపైనే విమర్శలు..
- వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి

**అమరావతి, మార్చి 24 (ఆంధ్రపత్రిక) :** వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి సమక్షంలో 100 మంది జనసేన నేతలు వైఎస్సార్ సీపీలోకి చేరారు. వారికి కండువా మిగతా 7లో

## కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా
# మెగా ర్యాలీ



- అరెస్టుకు నిరసనగా మార్చి 31న ఆప్ బ్లాక్ ర్యాలీ
- కాంగ్రెస్ నేతలు కూడా పాల్గొనే అవకాశం ఉంది
- ప్రజాస్వామ్యంపై దాడులను మేము సహించం..

**ఢిల్లీ,మార్చి 24 :** లిక్కర్ పాలసీ కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేసింది. అరెస్టుకు నిరసనగా వచ్చే ఆదివారం ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో ఇండియా ఆప్ బ్లాక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించింది.ఈ మిగతా 7లో

## వాస్తవాలు
# రాయండి



- సాక్షి పత్రికకు పరువు నష్టం దావా నోటీసులు పంపిన పురందేశ్వరి
- ఆధార రహిత వార్తలు ప్రచురించవద్దు..
- రూ.20కోట్లకు పరువు నష్టం దావా వేయనున్నట్టు సమాచారం

7లో

## వైసిపికి మరో
# ఎదురుదెబ్బ

- బీజేపీలోకి చేరిన గూడూరు వైసిపి ఎమ్మెల్యే
- వైసిపి ఎమ్మెల్యేకు బీజేపీ అధిష్ఠానం టికెట్ ఖరార్..
- ఎన్నికల వేళ..జోరందుకున్న పార్టీ ఫిరాయింపులు




**ఢిల్లీ,మార్చి 24 :** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వేళ.. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీల్లో ఫిరాయింపులు జోరందుకున్నాయి. టికెట్ దక్కని సీనియర్లు వలసబాట పట్టారు. సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు సైతం పార్టీలను మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
ఆంధ్రపత్రిక
వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# మనుషులు మారాలి

'ఉట్టి కొట్టలేనమ్మ స్వర్గానికి నిచ్చెనలు వేసింది' అన్న చందంగా, భూమిపై బతకడం చేతకాని మనిషి అంతరిక్షంలో కాలనీలు కట్టి కాపరం చేస్తానంటున్నాడు. ఆ దిశగా ఆధునిక మానవుడు పరిశోధనలు ముమ్మరం చేస్తున్నాడు.కానీ,అది అంత తేలిక కాదు,పైగా మనిషిని మనిషే చంపుకొని తినే దారుణమైన పరిస్థితులు వస్తాయని కొందరు శాస్త్రవేత్తలు భయపడుతున్నారు. కరోనా వంటి ఊహాతీతమైన వ్యాధులు వచ్చి, మనిషిని పట్టి పీడిస్తున్నాయి.భవిష్యత్తులో ఇంకా ఎటువంటి వ్యాధులను ఎదుర్కోవాల్సి వస్తుందోనని మనిషి భయపడు తూనే ఉన్నాడు.కొత్త కొత్త వైరస్ లు పుట్టుకొస్తూ వుంటే శాస్త్రవేత్తలు సైతం కంగారుపడిపోతున్నారు.సామాన్య మానవులు బెంబేలెత్తి పోతున్నారు.ఇది ఇలా ఉంటుండగానే,భూమి నుంచి దూరంగా వెళ్ళి,వేరే స్పేస్ లో జీవించవచ్చు అనే విశ్వాసాన్నీ పెంచుకుంటున్నాడు. ఇది కొత్తగా పుట్టిన కోరిక కాదు. ఎప్పటి నుంచో మనిషి ఆలోచిస్తున్నాడు. కరోనా కాలానికి ముందే కొందరు శాస్త్రవేత్తలు అంతరిక్ష జీవనాన్ని ప్రచారంలోకి తెచ్చారు. సాధ్యాసాధ్యాలపై ఇంకా విస్తృతంగా అధ్యాయనా లు జరుగుతూనే ఉన్నాయి. కొత్త ప్రపంచంలోకి అడుగు పెడదాం,కొత్త లోకాల్లో విహరిద్దాం అని మనిషి ఎప్పటి నుంచో కలలు కంటున్నాడు. భూమిపై ఏదైనా విపత్తు వచ్చినా,పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా వసతులు,వనరులు సరిపోక పోయినా! పైకెళ్లి జీవించాలనే ఆలోచనలకు శాస్త్రవేత్తలు మరింత పదును పెడుతున్నారు.అంగారక గ్రహం లేదా చంద్రమండలంపై కాలనీలు నిర్మంచి జీవించవచ్చు అని శాస్త్రవేత్తలు ఇప్పటికే గుర్తించారు కూడా! భూమి నుంచి ఆహారాన్ని పంపించే పరిస్థితులపైనా దృష్టి సారిస్తున్నారు. ఇవ్వన్నీ సాధించడానికి సుదీర్ఘకాలం వేచి చూడాల్సిందేనని అర్థం చేసుకోవాలి.ఆ మధ్య ఎడిన్ బర్గ్ యూనివ ర్సిటీకి చెందిన చార్లెస్ కొకెల్ కొత్త సిద్ధాంతాన్ని తెరపైకి తెచ్చారు,పాత విషయాలను కొన్నింటిని గుర్తు చేశారు.నిజంగా భూమి నివాసయోగ్యం కానప్పుడు అంతరిక్షం వైపు చూడవచ్చు. కానీ,దానిని సాధించాలంటే ఇంకా ఎన్నో పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుందని ఆయన చెబుతు న్నారు.19వ శతాబ్దంలో నార్త్ వెస్ట్ పాసేజ్ ను వెతకడానికి కెప్టెన్ సర్ జాన్ ఫ్రాంక్లిన్ బయలుదేరారు. సాంకేతిక సమస్య తలెత్తడంతో దారి తప్పారు.అత్యుత్తమ సాంకేతికత అందుబాటులో ఉన్నా,వారంతా ఒకరినొ కరు చంపుకుతినే దారుణమైన దుస్థితి వచ్చిందని ప్రొఫెసర్ చార్లెస్ కొకెల్ గుర్తుచేస్తున్నాడు. అంతరిక్షంలో కూడా అటువంటి పరిస్థితులు వస్తాయని హెచ్చరిస్తున్నాడు. వనరులు,వసతులతో పాటు ఆహారకొరత ప్రధాన సమస్యగా నిలుస్తుందని ఆయన భావిస్తున్నాడు.డాక్టర్ కామెరన్ స్మిత్ కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాడు. అంతరిక్షంలో మానవ మనుగడ వేళ్లూనుకోవాలంటే? వ్యవసాయ వ్యవస్థను అభివృద్ధి చేయాలని ఎడిన్ బర్గ్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు గట్టిగా చెబుతున్నారు. గ్రహాంతర వాసుల కోసం వెతుకులాట కూడా ఇప్పటికే మొదలైంది. అంతరిక్షంలోకి వెళ్లబోయే ముందు, ఈ భూమిని పవిత్రంగా,పచ్చగా కాపాడుకోవడం ముఖ్యం. స్వార్థం శృతి మించి, కోరికలు,విలాసాలు ఆకాశాన్ని అంటిన ఆధునిక మానవుడు సహజ వనరులను ధ్వంసం చేసుకుంటూ వెళ్తున్నాడు. తత్ఫలితంగా అడువులు అంతరించి పోతున్నా యి, జీవనదులు ఇంకిపోతున్నాయి. భూమి క్రుంగి పోతోంది,సముద్ర మట్టాలు పెరిగి పోతున్నాయి.అగ్ని గోళాలు బద్ధలై పోతున్నాయి. ఒక్కటేమిటి? విశ్వరూపమే మారిపోతోంది. ప్రకృతిని అందినకాడికి అంతం చేసుకుంటూ వెళ్తున్న క్రమంలో రుతువుల గమనం మారి పోయింది. భూమి వేడెక్కిపోతోంది.అతివృష్టి అనావృష్టి,ప్రకృతి వైపరీత్యా లు ప్రబలి పోయాయి. అణువణువూ కాలుష్య కాసారంగా మారింది. పీల్చే గాలి,త్రాగే నీరు,తినే ఆహారం అంతా కలుషితమై పోయింది. ఇంటాబయటా అంతా కాలుష్యమే.దీనికి ముందుగా మనిషి మనసే అత్యంత కలుషితమై పోయింది.అందుకే, కొంగ్రొత్త వింత వ్యాధులు పుట్టుకొస్తున్నాయి. మంచినీరే కాదు,మంచిగాలి కూడా కొనడానికి కూడా దొరకని దుస్థితి వచ్చేసింది.పల్లెల ముఖచిత్రం మారిపోయింది. చేతివృత్తులు ఎగిరిపోయాయి. వ్యవసాయ విధానమే మారిపోయింది. ఆహారరక్షణపై శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారు. అంతరిక్షానికి ఆహార సరఫరా సంగతి తర్వాత చూద్దాం. ముందుగా,భూమిపై పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా ఆహార ఉత్పత్తి జరగడమే ప్రమాదంలో పడింది. ఆధునిక మానవుడు ఎక్కడ కాలు పెడితే అక్కడ భస్మమై పోతోంది. భూమిని పాడుచెయ్యడమే కాక, గ్రహాలను సైతం పాడు చెయ్యడానికి మనిషి తయారవుతున్నాడని కొందరు శాస్త్రవేత్తలు, మేధావులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో, కరోనా వంటి ప్రాణాంత కమైన వ్యాధులు ప్రబలకుండా చూడడం శాస్త్రవేత్తల ప్రథమ కర్తవ్యం. ప్రకృతిని,భూభాగాన్ని రక్షించుకోవడం మానవాళి ప్రాథమిక అవసరం. సహజ వనరులను నిలబెట్టు కోవడం అత్యంత ముఖ్యమైన అంశం. వీటన్నిటిపై దృష్టి సారించడమే అందరి తక్షణ కర్తవ్యం.సమాంతరంగా అంతరిక్ష పరిశోధనలు కొనసాగించుకోవచ్చు. అన్నింటి కంటే ముందు గా, మంచి వైపు మనిషి మారితే? అంతా మంచే జరుగుతుందని విశ్వసిద్దాం.

# కవితా కార్టూనిస్టు రాంభట్ల కృష్ణమూర్తి



రెండేళ్ళ వయసులో తండ్రిని పోగొట్టుకున్నారు. కొంతకాలం తాతా గారి వద్ద పెరిగారు. ఇంకొంతకాలం చిన్నాన్న దగ్గర పెరిగారు. ఆ తర్వాత మేనమామ దగ్గరకు చేరి అక్కడ పెరిగారు. నిలకడలేని జీవితంలో చదువు చట్టబండలైపోయింది. థర్డ్ ఫారం మూడుసార్లు తప్పారు. అటు తర్వాత ఫిఫ్త్ ఫారంతో చదువు ఆగిపోయింది. ఎన్ని ఇబ్బందులెదురైనా, ఎన్ని ఒత్తిడులు వచ్చినా చదువుపై మక్కువ చావలేదు, మమకారం వదల్లేదు. ఉన్నత చదువులు చదవకపోయినా, ఉత్తమ చదువులు చదవాలన్న ఆశ చావలేదు. ఆపేక్ష తగ్గలేదు. కాలంతో ఎదురొడ్డి ఆంధ్ర, ఆంగ్ల భాషలపై పట్టు సాధించుకోగలిగారు. అక్కడితో ఆగకుండా వేదమంత్రాలు కూడా అధ్యయనం చేశారు. పాతికేళ్ళు నిండకముందే పాత్రికేయునిగా నిలిచారు. అతను పనిచేస్తున్న పత్రిక కోసం పాఠకులు ఎదురు చూసేలా మలచారు. కార్టూను, గేయరచయితగా నిలిచి వేలాదిమంది పాత్రికేయులను రాష్ట్రానికి అందించారు రాంభట్ల కృష్ణమూర్తి. రాంభట్ల కృష్ణమూర్తి 1920 మార్చి 24న జన్మించారు. తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం తాలూకా, అనాతవరం వీరి జన్మస్థలం. వారి బాల్యమంతా కష్టాలు, కడగండ్లతో గడిచింది. స్థిరంగా వుండటానికి అవకాశమే లేకుండా పోయింది. రెండేళ్ళ వయసులో తండ్రి గతించటం అందుకు కారణం. కష్టపడుతూ హైదరాబాదు చేరుకున్నారు. శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో పుస్తక పఠనం ప్రారంభించారు. తెలుగు, సంస్కృత భాషా గ్రంథాలను లెక్కకు మించి చదివారు. స్వయంకృషితో నేర్చుకున్న ఆంగ్లం, బాల్యంలో చదువుకున్న కొద్దిపాటి తెలుగు, ఉర్దూ భాషలు వారి భవిష్యత్తుకు బాటలు వేశాయి. యవ్వనంలోకి అడుగు పెట్టిన కృష్ణమూర్తి ఆర్య సమాజం పోకడలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఆర్య సమాజ వ్యవస్థాపకులు దయానంద సరస్వతి "అందరికీ విద్య, జ్ఞాన ప్రాప్తి" ఆదర్శం రాంభట్లను ప్రభావితం చేసిందంటారు. 'నాల్గు విషయాలు నేర్చుకోవటం, నేర్చుకున్న దాన్ని నేర్పటం' అనే ఆశయాన్ని నమ్మిన రాంభట్ల జీవితం కొత్త మలుపులు తిరిగింది. దయానంద సరస్వతి వద్ద వేదమంత్రాలు, వాటి ప్రతిపదార్థాలు తెలుసుకోవటంతో ఆగిపోలేదు. ఫ్రెడ్రిక్ రాసెల్, ఫ్రాంజ్ బాఫ్, రుడాల్ఫ్ షాన్ రాతో, ఫ్రెడ్రిక్ మ్యాక్స్ ముల్లర్ లాంటి మహనీయుల రచనలు వంటబట్టించుకున్నారు. అలాగే జవహర్ లాల్ నెహ్రూ, శ్రీపాద అమృత పాద డాంగే, రాహుల సాంకృత్యాయనో లాంటి మేధావుల రచనలు కూడా చదివేవారు. ఋగ్వేదకాలపు గణ సమాజాన్ని పరిశీలించే ప్రయత్నం చిన్ననాటనే చేశారు. తంత్ర సంస్కృతి పట్ల ఆయన పెంచుకున్న పరిజ్ఞానం భౌతికవాదం వైపు నడిపించింది.మనిషి జీవించటా నికి ఏదో ఒక వృత్తి చేపట్టక తప్పదు. అలాంటి సమయంలో కలం కుపని చెప్పారు. 'గోలకొండ' పత్రికకు వ్యాసాలు రాయటం ప్రారంభించారు. సృజనాత్మక సాహిత్యంలోకి అడుగుపెట్టారు. 1943 నాటికి అడివి బాపిరాజు సంపాదకత్వంలో హైదరాబాదు నుండి 'మీజాన్' పత్రిక వెలువడుతుండేది. తెలంగాణ పోరాటం జరుగుతున్న రోజుల్లో 'మీజాన్' పత్రికలో చేరారు. ఆ కాలంలోనే తెలంగాణ సమరయోధునిగా కీర్తింపబడిన కామ్రేడ్ రావి నారాయణరెడ్డిని ఇంటర్వ్యూ చేసి మంచి గుర్తింపు పొందారు. కాల గమనంలో సంపాదకీయాలు రాసే స్థాయికి ఎదిగారు. 1945లో 'లేచింది లేచింది ఒక విప్లవ జ్వాల' అంటూ సంపాదకీయాన్ని వెలువరించారు. ఆ సంచిక విప్లవజ్వాలై ప్రజ్వరిల్లింది. 1946లో ఇంకొంచెం ముందుకెళ్ళారు. "నిజాం నవాబును నారాయణగూడ చౌరస్తాలో ఉరితీయాలి" అనే సంపాదకీయం పెద్ద సంచలనం సృష్టించింది. ఆ సంపాదకీయం రాసింది రాంభట్లే అయినా, నిజాం నవాబుల కోపతాపాలు ఎడిటర్‌గా కొనసాగుతున్న బాపిరాజు మీదకు మళ్ళుతాయని, అతన్ని ఉరి తీసే ప్రయత్నం నిజాం పాలకులు చేస్తారని చాలామంది భయపడ్డారట. ఆ సంచిక బయటకు రాకుండా తగులబెట్టారట.

నిజాం నవాబులను ఎదిరించి కలం ఝళిపించారు యవ్వన దశలోనే రాంభట్ల కృష్ణమూర్తి. 1945లోనే పొలిటికల్ కార్టూనులు వేయటం ప్రారంభించారు. పాఠకులను అవి బాగా ఆకట్టుకున్నాయి. కార్టూనుకు అనుసంధానంగా కవితలు రాసి ప్రచురించటం చేశారు. అవి మరీ పాఠకుల్ని ఆకట్టుకున్నాయి. ఇలాంటి ప్రక్రియ తెలుగు పత్రికల్లో మొదలైంది మీజాన్ పత్రికతో, రాంభట్ల కృష్ణమూర్తితోనే అంటారు. పాత్రికేయుల సమ్మె మొదట నిర్వహించింది మీజాన్ పత్రిక ఉద్యోగులేనట. అటు తర్వాత మీజాన్ పత్రికకు రాజీనామా చేశారు. 1948లో 'తెలుగుదేశం' పక్షపత్రికలో చేరారు. 1949–51 మధ్య కాలంలో మద్రాసు నుంచి వెలువడుతున్న 'సందేశం' పత్రికలో సంపాదకవర్గ సభ్యునిగా చేరారు. అటు తర్వాత ప్రజాశక్తి, విశాలాంధ్ర పత్రికల్లో చేరారు.విశాలాంధ్రలో కూడా రాజ కీయ కార్టూనులు, కవితలు ధారావాహికంగా వెలువరించే వారు. 'శశ విషాణం' అనే శీర్షిక కొనసాగించారు. శశ విషాణం అంటే కుందేటి కొమ్ము లేదా గగనకుసుమమని నిర్వచించేవారు. కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలు గిట్టనివారు, రాంభట్ల కార్టూను, కవితల కోసం విశాలాంధ్ర పత్రిక కోసం ఎదురుచూసేవారట. 1970లో అరసం పునర్ముద్రణలో కీలక భూమిక పోషించారు. కొంతకాలం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1970 దశకంలో చిన్నపాటి శిష్య బృందాన్ని వెంటబెట్టుకుని, గలగలా మాట్లాడుతూ మైళ్ళ తరబడి పర్యటించారట. వేదాలతో తృప్తి పడక 'ఫ్రాయడియన్ సైకో ఎనాలిసిస్' వరకూ లెక్చరర్లు దంచుతూ నడిచేవారట. వారి అభిమానులు అది తిలకించి 'నడిచే సర్వస్వం' అని ప్రశంసించేవారు.1976లో ఈనాడు దినపత్రికలో చేరారు. ఈనాడు నియోజకవర్గానికి ఒక పాత్రికేయుణ్ణి నియమించాలనే నిర్ణయంతో ఎక్కువమంది పాత్రికేయులు అవసరమయ్యారు. పాత్రికే యులకు శిక్షణ ఇవ్వటం కోసం ఒక శిక్షణాలయం ఏర్పాటు చేసింది ఈనాడు యాజమాన్యం. పాత్రికేయుల శిక్షణాలయం ప్రిన్సిపాలుగా బాధ్యతలు నిర్వర్తించారు. పత్రికల్లో వివిధ హోదాల్లో కొనసాగిన రాంభట్ల ఈనాడులో చేరకముందు 'పిడకల వేట', 'గరిక పరకలు', 'మథనం' లాంటి శీర్షికలతో వందలాది వ్యాసాలు రాశారు. 'జరిగిన కథ', 'పారుటాకులు', 'వేల్పుల కథ' 'వేదభూమి', 'సొంతకథ' లాంటి గ్రంథాలను రచించారు. తన శిష్యులను ప్రేమగా 'ఫ్రెండూ' అని పిలవటం ఆయనకు అలవాటు."తొలి తెలుగు పొలిటికల్ కార్టూనిస్టు", జర్నలిస్టులను తీర్చిదిద్దిన జర్నలిస్టుగా గుర్తింపు పొందిన రాంభట్ల కృష్ణమూర్తి 2001 డిసెంబరు 7న స్వర్గస్తులయ్యారు.

- దాసరి ఆళ్వారస్వామి

# సాటిలేని మేటి సంపాదకులు చలపతిరావు



మానికొండ చలపతిరావు (1908 –1983) పత్రికా రచయిత, సంపాదకుడు, గ్రంథకర్త, సాహితీవేత్త, మానవతా వాది. నిర్భయమైన, నిష్పాక్షికమైనశక్తి వంత మైన, పాఠకులను ఎంతగానో ఆకట్టుకునే రచనలకు చలపతి రావు, భారత దేశం లోనే ఇంగ్లీష్ జర్నలిజంలో గొప్ప సంపాదకులుగా మిగిలి పోయారు. భారతదేశ ప్రభుత్వం ప్రెస్ కమిషన్ ఏర్పాటు చేయడానికి ఆయనే ప్రధాన కారకులు. మానికొండ చలపతి రావు1908 సంవత్సరంలో విశాఖపట్నంలో జన్మించారు. బాల్యం నుండి ఆయన జర్నలిస్టు కావాలని అనుకోలేదు. అయితే వార్తా పత్రిక లను మొదటి నుండి చివరి వరకు ఆసాంతం ఇష్టంగా చదివే అలవాటు చేసుకున్నారు. ఎం.ఏ., బి.ఎల్. పట్టాలను పొంది కొంతకాలం న్యాయవాదిగా పని చేశారు. ఆయన విశాఖ పట్నంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యక్షతన "ఎథేనియం" అనే పేరుతో సాహిత్య సాంస్కృతిక సంస్థను నెలకొల్పి తాను కార్యదర్శిగా పనిచేశారు. తర్వాత "పీపుల్స్ వాయిస్", "వీక్ ఎండ్", "హిందూస్థాన్ టైమ్స్" పత్రికలలో వేర్వేరు కాలాలలో సహాయ సంపాదకులుగా పనిచేశారు.జవహర్‌లాల్ నెహ్రూ 1938 లో స్థాపించారు. జవహార్ లాల్ నెహ్రూ 1938 లో లక్నో నుండి ప్రారంభించిన "నేషనల్ హెరాల్డ్" దినపత్రికకు చలపతి రావు ను సహాయ సంపాదకునిగా నియమించారు. అయన చిత్తశుద్ధితో, అంకిత భావంతో, రాజీ లేని, ఒత్తిళ్ళకు లొంగని శక్తివంతమైన సంపాదకీయాలు, వ్యాసాలు రాశారు. దేశంలో కొద్దిమంది జర్నలిస్టులు అటువంటి శక్తితో వ్రాయ గలిగారు, అతి తక్కువ మంది ఆయన అనుసరించిన పదబంధాలను, భాషపై పట్టును కలిగి ఉండేవారు. నేషనల్ హెరాల్డ్ మూసి వేయడం ద్వారా దిహిందూస్తాన్ టైమ్స్‌లో అసిస్టెంట్ ఎడిటర్‌గా పని చేయడానికి ముందు స్వాతంత్ర్య పోరాటంలో ప్రెస్ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు.1946 లో అప్పటి ప్రభుత్వం మూసివేసిన తరువాత తిరిగి తెరిచినప్పుడు ఆయన నేషనల్ హెరాల్డ్ ఆఫ్ లక్నోకు సంపాదకులు అయ్యాడు. అదే పత్రికకు సంపాదకులుగా 1946 నుండి 1978 వరకు కొనసాగి నెహ్రూకు సన్నిహిత మిత్రుడై భారత దేశం లోని ప్రముఖ పత్రికా సంపాదకులుగా పేరుపొందారు. శక్తివంతమైన సంపాదకీయాలు మరియు వ్యాసాలు రాశారు. దేశంలో కొద్దిమంది జర్నలిస్టులు మాత్రమే అటువంటి శక్తితో వ్రాయ గలిగారు, తక్కువ మంది ఆ పదబంధాన్ని కలిగి ఉండేవారు. యునెస్కో ప్రెస్ నిపుణుల కమిటీలో సభ్యుడిగా పని చేశారు. ఆయన 1955 లో యుఎస్ ఎస్ఆర్, పోలాండ్ మరియు యుగోస్లేవియాలో పర్యటించిన జవహర్ లాల్ నెహ్రూతో కలిసి వచ్చిన ఇండియన్ ప్రెస్ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు. 1958 లో, ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించారు. చలపతి రావు ఇంటర్నేషనల్ ప్రెస్ ఇన్స్టిట్యూట్ ఇనిషియేటింగ్ కమిటీ సభ్యులు కూడా.ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అనే సంస్థను వ్యవస్థీకరించి దానికి మొదటి అధ్యక్షులై, ఆ సంస్థను 1950 నుండి 1955 వరకు ట్రేడ్ యూనియన్ పద్ధతిలో నడిపి దేశంలోని పత్రికా రచయితలకు మేలైన స్థితిగతులను కల్పించ డానికి ఎంతగానో పాటు పడ్డారు.1952 లో చైనాకు భారత ప్రభుత్వ గుడ్విల్ మిషన్ సభ్యులు. ఆయన జవహర్ లాల్ నెహ్రూ, గోవింద వల్లభ పంత్ ల జీవిత్ర చరిత్రలను ఆంగ్లంలో రచించారు. ది ప్రెస్ ఇన్ ఇండియా అనేది ఆయన ప్రసిద్ధిచెందిన గ్రంథం.ఆయన1983 మార్చి 25 తేదీన పరమ పదించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల

# కామదహనం

# ఫాల్గుణ శుద్ధ చతుర్దశి



సతీదేవి దక్ష యాగములో దేహత్యాగం చేసిన తరువాత శివుడు రుద్రుడై వీరభద్రుణ్ణి , భద్రకాళిని సృష్టించి యాగాన్ని ధ్వంసం చేసి దక్షుడి అహంకారాన్ని , గర్వాన్ని అణిచాడు. ఒకనాడు తారకాసురుడు అనే రాక్షసుడు ఘోరతపస్సు చేయగా బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై ఏం వరం కావాలో కోరుకోమన్నాడు. అయితే అప్పటికే సతీదేవి దక్ష యాగములో దేహత్యాగం చేసినదనీ శివుడు భార్యాహీనుడైనాడని తెలిసి తనకు శివపుత్రుని చేత మరణం కావాలని కోరతాడు తారకాసురుడు. భార్యావియోగంలో శివుడు మరల వేరొకరిని వివాహమాడడని తానిక అమరుడినని భావించిన తారకుడు విజృంభించి ముల్లోకాలను జయించి దేవతలు , జనులు , ఋషులను బాధించసాగాడు. పర్వతరాజు హిమవంతుడు , మేనాదేవి దంపతులు సంతానానికై అమ్మవారి కోసం తపస్సు చేస్తారు. వారి తపానికి మెచ్చిన జగన్మాత ప్రత్యక్షమై ఏం వరం కావాలో కోరుకోమనగా

" నీవే మాకు పుత్రికగా రావాలి! "

అని కోరతారు.

సరెనన్న జగజ్జనని ఆ తరువాత పార్వతీదేవిగా హిమవంతుడికి జన్మిస్తుంది. శివుడు భార్యావియోగంతో రుద్రుడైనా మరల శాంతించి తపస్సులోకి వెళ్ళిపోతాడు. హిమవంతుని పుత్రికయైన హైమావతి చిన్ననాటి నుండే అపరశివభక్తి కలదై ఆయననే మనస్సునందు నిలుపుకొని రోజూ శివపూజ చేసేది. హిమాలయాలలో తపములోనున్న శివుడిని పూజించడానికి రోజూ వెళ్ళేది. కానీ తపములోనున్న శివుడు ఒక్కసారైనా పార్వతీదేవిని చూడడు.

**యాలలు:**

అంబికాదేవి యంతాలో హరుని సాన్నిధ్యముకే తెంచి
సంబరమున ప్రాణేశునిజూచి యో మౌనులారా !
చాల భక్తి గలిగి మ్రొక్కేనూ
దినదినా మీరితి గౌరి దేవి పూజజేసి పోంగ ఘనుడు
శంబుడి సుమంతైననూ ఓ మౌనులారా !
కానడు బ్రహ్మానందమువలనా

ఈలోగా తారకాసురుడు పెట్టే బాధలను భరించలేని దేవతలు , నారదుడు ఇంద్రుడి వద్దకు వెళతారు. అప్పుడు అందరూ కలిసి పార్వతీశివుల కళ్యాణం అయితే తప్ప వారికి పుత్రుడుదయించి తారకాసురుడిని చంపగలడని తొందరగా శివపార్వతుల కళ్యాణం కోసం ప్రయత్నం చేయమని అభ్యర్థిస్తారు. నారదుని సలహా మేరకు వెంటనే ఇంద్రుడు మన్మథుడిని పిలిచి శివుడి తపస్సు భంగపరిచి పార్వతీదేవిని శివునకు దగ్గర చేయమని వారి కళ్యాణానికి బాటలు వేయమని ఆదేశిస్తాడు. శివుడి కోపాన్ని ఎరిగిన కామదేవుడు మొదట ఈ పనికి భయపడినా ఇంద్రుడి ఆజ్ఞవలన చేసేది లేక సరేనంటాడు.

**గద్యం:**

అమరాధిపునిజేరి యానారదుండి
విమలుడీవిధమెల్ల వినిపించగాను
మంచిదని వృత్రారి మన్మథున్జూచి
యెంచి సహాయము లిడి బ్రతిమాలి
కాలకంఠునిజేరి కాచుకోనియుండి
బాలపార్వతి మీద భ్రమనొందజేయు
మనుచు సురపతి పయన మంపేటివేళ
కనుగొని కాముని కాంత యిట్లనియె.

తన మిత్రుడైన వసంతుడితో సహా బయలుదేడానికి సిద్ధపడతాడు. ఇదివరకే శివుడి కోపం గురించి తెలిసిన మన్మథుడి భార్య రతీదేవి మన్మథుని కార్యాన్ని ఆపడానికి ఎంతగానో ప్రయత్నిస్తుంది. కానీ ఎంత చెప్పినా మన్మథుడు వినిపించుకోడు.

మ. రతియిటెంతయు జెప్పినన్ వినక మూరంబొంది యామన్మథుం
డతిగర్వించి వసంత మధవునిలో నావేళతా వేళ్ళుచున్
శితికంఠున్ని పుడేమహామహిమచే స్త్రీలోలునింజేసి యా
వ్రతనేమంబున భంగపుత్తునని యా ప్రాంతంబునం జేరినన్

వసంతుడితో సహా ఆ శివుడు తపస్సు చేసే ప్రాంతానికి చేరిన మన్మథుడు శివుడిపై పుష్పబాణాలు వేస్తాడు. ఆ బాణాలవలన శివుడు చలించి అప్పుడే పూజార్థమై వచ్చిన పార్వతీదేవిని చూసి మోహిస్తాడు. కానీ వెంటనే తేరుకుని తన తపస్సు భంగపరచినది ఎవరు అని కృద్ధుడై అన్ని దిక్కులా పరికించిచూడగా ఓ మూలన భయపడుతూ కనబడతాడు మన్మథుడు. వెంటనే రుద్రుడై మూడోకన్నును తెరిచి కామదేవుడైన మన్మథుడిని భస్మం చేస్తాడు.

ద్వి. విరహకంటకుడట్లు వేగానజూచి
హరమూర్తినిటలాక్ష మదిదెర్వగాను
ప్రళయానలముబట్టి పారేటివేళ
బలువైనకాముండు భస్మమైపోయె
పసలేకరతిదేవి పడిమూర్చబోయె

కుసుమ శరుడు భీతి గొని పారిపాయెఆ కాముడు భస్మమైన రోజు ఫాల్గుణ శుద్ధ చతుర్దశి అని అంటారు. ఆ రోజు ప్రజలు కామదహనంగా జరుపుకుంటారు. తెల్లవారి హోలిపండుగగా , కాముని పున్నమిగా జరుపుకుంటారు. మరల దేవతలందరూ శివుణ్ణి ప్రార్థించగా తిరిగి మన్మథుడిని అనంగుడిగా మారుస్తాడు శివుడు. అప్పుడు అందరూ వసంతోత్సవం జరుపుకు న్నారని అదే హోళి అని అంటారు.

ఎస్.రమేష్ (సీనియర్ జర్నలిస్ట్)

# నిజాయితీ, అంకితభావంతో మెలగాలి

## లైలా గ్రూప్ కంపెనీల సీఎండీ గోకరాజు గంగరాజు

## విజ్ఞాన్స్‌లో ఘనంగా ముగిసిన మొట్టమొదటి రాష్ట్రస్థాయి ఫార్మా విజన్-2కే24 కాన్ఫరెన్స్



**గుంటూరు సిటీ, మార్చి 24 (ఆంధ్రప్రత్రిక):** ఫార్మసీ వృత్తి పట్ల విద్యార్థులు నిజాయితీగా, అంకిత భావంతో మెలగాలని లైలా గ్రూప్ కంపెనీల సీఎండీ గోకరాజు గంగరాజు సూచించారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మసీ, అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) , విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో " రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఫార్మాస్యూటికల్ అండ్ అప్లైడ్ సైన్సెస్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్" అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగిన ఫార్మా విజన్-2కే24 అనే మొట్టమొదటి రాష్ట్రస్థాయి కాన్ఫరెన్స్‌ను ఆదివారం ఘనంగా ముగించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లైలా గ్రూప్ కంపెనీల సీఎండీ గోకరాజు గంగరాజు మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి తగినంత జ్ఞానం, నైపుణ్యాలను పొంది భారతీయ జనాభాకు ప్రయోజనం చేకూర్చేలా చూడాలని విద్యార్థులకు సూచించారు. జీవితంలో విజయం సాధించడానికి కృషి, క్రమశిక్షణ, పని పట్ల ఉండాల్సిన నిబద్ధత గురించి నొక్కి చెప్పారు. కాన్ఫరెన్స్‌లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన మౌఖిక, పోస్టర్ ప్రదర్శనలు, క్విజ్ పోటీలు, ఇంటరాక్టివ్ టెక్నాలజీ ప్రదర్శనలు, ఆవిష్కరణ ప్రదర్శనల కోసం వివిధ ఫార్మసీ సంస్థల నుండి 600 మందికి పైగా విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. విజేతలకు ప్రశంసా పత్రాలతో పాటు మొదటి బహుమతి రూ.8000, రెండవ రూ.6000, మూడవ రూ.4000 నగదు బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, కేంద్ర కార్యవర్గ సభ్యుడు చిరిగె శివ కుమార్, రామినేని ఫౌండేషన్ చైర్మన్ ధర్మప్రచారక్ రామినేని, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ పి మురళీధరన్, బాపట్ల ఫార్మసీ కళాశాల డాక్టర్ టి గోపాలకృష్ణ మూర్తి, బెంగళూరులోని ప్రభుత్వ ఫార్మసీ కళాశాలకు చెందిన ఎస్ రామచంద్ర శెట్టి, ఎస్ఆర్‌సీ ల్యాబరేటరీస్ ఎండీ వై రామచంద్రారెడ్డి, వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు ప్రపంచానికే శాంతిదూత

## మట్టల ఆదివారం సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

## రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని



**గుంటూరు సిటీ మార్చి 24 (ఆంధ్రపత్రిక):** ఏసుక్రీస్తు ప్రపంచానికే శాంతిదూత అని, ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు సందేశాలను అర్థం చేసుకుని, వాటిని ఆచరణలో అన్వయించుకుని తమ జీవన విధానంగా మార్చుకోగలిగితే ప్రపంచమంతా శాంతిమయం అవుతుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. మట్టల ఆదివారం సందర్భంగా ఆమె నగరంలోని పలు చర్చిలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరి పాపాల పరిహారానికి తాను రక్తం చిందించిన మహోన్నతుడు ఏసు ప్రభువు అని కొనియాడారు. ఏసుక్రీస్తును విశ్వసించే ప్రతి వ్యక్తి ఆయన బోధనలను క్షుణ్ణంగా ఆకళింపు చేసుకుని, జీవితంలో ఆచరించి చూపాల్సిన అవసరం ఉందన్నారు. తొలుత మంత్రి రజిని నగరంలోని హిందూ కాలేజీ సెంటర్‌లో ఉన్న వెస్ట్ ప్యారిస్ చర్చి, సీఎస్ఐ చర్చి, కన్నావారితోటలోని బ్రెథిల్ మిషను, తెలుగు బాప్టిస్టు చర్చి, ఏటీ అగ్రహారం నాలుగో లైనులోని చర్చిలను సందర్శించారు. ప్రభువు సన్నిధిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల ఫాదర్లు, పాస్టర్లు, పెద్ద సంఖ్యలో క్రీస్తు విశ్వాసులు మంత్రిని ఆశీర్వదించారు.

# ప్రజాస్వామ్యం ఓటు హక్కు ప్రాధాన్యత పై రౌండ్ టేబుల్ సమావేశం

## ప్రధాన వక్తగా జస్టిస్ జాస్తి చలమేశ్వర్

**విజయవాడ, మార్చి 24 (ఆంధ్రపత్రిక):** సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ బుధవారం ఉదయం 10:30 గంటలకు విజయవాడలోని హోటల్ ఫార్చ్యూన్ మురళి లో ప్రజాస్వామ్యం- ఓటు హక్కు ప్రాధాన్యతపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో హైకోర్టు పూర్వ న్యాయమూర్తి సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ చైర్మన్ జస్టిస్ గ్రంధి భవానీ ప్రసాద్ అధ్యక్షతన జరిగే సమావేశంలో ప్రధాన వక్తగా సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ రాష్ట్ర ఎన్నికల అధికారి సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కార్యదర్శి డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ తో పాటు దాదాపు 30 పౌర సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం కావాలని కోరుకునే ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను, సూచనలను ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు

## నగర కమిషనర్ కీర్తి చేకూరి



**గుంటూరు, మార్చి 24 (ఆంధ్రపత్రిక):** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్, గుంటూరు తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి స్పష్టం చేశారు. శనివారం తూర్పు నియోజకవర్గానికి సంబంధించి ఆన్ లైన్ ద్వారా ఎన్నికలకు సంబంధించి అందిన ఫిర్యాదులపై నిర్దేశిత సమయంలోపు స్పందించడంలో జాప్యంపై ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం కు షోకాజ్ నోటీసులను జారీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్, రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ 2024 సాధారణ ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పటిష్టంగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి వారి ఆదేశాల మేరకు ఫ్లైయింగ్ స్క్వాడ్ లను నియమించామని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 24 గంటలు అందుబాటులో ఉండేలా 3 బృందాలను ఏర్పాటు చేశామని, అందులో షిఫ్ట్ 2 బృందం ఆన్ లైన్ ద్వారా అందిన ఫిర్యాదులను నిర్దేశిత సమయంలో పరిష్కారం చేయడంలో జాప్యం చేశారన్నారు. కేటాయించిన ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంపై బృందంలోని పి.ఉమాదేవి, ఎం.ప్రమీల, కె.మహేష్, ఎస్.శ్రీనివాసరావు, వి.ఇందిరలకు 24 గంటల్లో వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఏ విధమైన నిర్లక్ష్యాన్ని సహించబోమని, విధుల్లో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, అంకితభావంతో ఉండాలన్నారు.

# గుంటూరులో అభివృద్ధి కళ్లకు కనిపిస్తోంది

## ప్రతిపక్షాలు కళ్లుండీ చూడలేని గుడ్డివాళ్లు

## రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని



**గుంటూరు సిటీ మార్చి 24 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో పేదల భవిష్యత్తు భద్రంగా ఉండాలంటే జగనన్నే మళ్లీ సీఎం కావాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. నగరంలోని దేవాపురం 5వ లైనులో బర్మా వెంకటరావు నివాసంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ విషయంలో పేద ప్రజలకు స్పష్టత ఉందని, ప్రతిపక్షాలు ఎన్ని కూటములు కట్టినా పేదలంతా జగనన్నను గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గుంటూరు నగరంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక చేసిన అభివృద్ధి ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందని, అన్ని ప్రధాన రహదారులు, ఉద్యానవనాలను, గాంధీ పార్కును, శిల్పారామంను అభివృద్ధి చేసి ప్రారంభించామని అన్నారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నారు. సమావేశాన్ని వైఎస్సార్ సీపీ నాయకుడు కణతం సాంబయ్య నిర్వహించారు. 33వ డివిజన్ గోపి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కంచేటి సాయి అరెస్టును ఖండించిన భాష్యం ప్రవీణ్

**గుంటూరు సిటీ ,మార్చి 24 (ఆంధ్రపత్రిక):** అమరావతిలోని వైసిపి



కార్యాలయాన్ని తగలబెట్టిన ఘటనలో సంబంధంలేని టిడిపి నాయకుడు కంచేటి సాయి పై అక్రమ కేసు పెట్టి ముంబై ఎయిర్ పోర్ట్ లో పోలీసులు అరెస్టు చేసి, సహారా పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని పెదకూరపాడు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి అయిన భాష్యం ప్రవీణ్ తీవ్రంగా ఖండించారు. గుంటూరులోని తన కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ప్రస్తుత నియోజకవర్గ ఎమ్మెల్యే నంబూరి శంకరావు అతని కుటుంబ సభ్యుల నుండి సాయి కి ప్రాణ హాని ఉందని గతంలో సాయి ఇంటిపై కి ఎమ్మెల్యే తనయుడు నంబూరి కల్యాణ్ రౌడిలను వెంట బెట్టుకుని దాడికి వెళ్లినట్లు ఆరోపించారు. గతంలో ఎమ్మెల్యే నంబూరి అనుచరుడైన సాయి పార్టీ మారినందుకు అతన్ని పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు తనతో పాటు అమరావతి వైసిపి నాయకులైన దండ నాగేంద్రం, జానీలపై వైసిపి ప్రభుత్వం కక్షపూరితంగా పార్టీ ఆఫీస్ తగలబడిన ఘటనలో కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు , పెదకూరపాడులో రౌడీ రాజ్యం నడుస్తోందన్నారు. టిడిపి కార్యకర్తలను పార్టీ మారా లంటూ ప్రస్తుత ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు ఒత్తిడి చేస్తున్నార న్నారు. సాయికి ఏదైనా జరిగితే ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు తో పాటు జిల్లా పోలీసులు కూడా బాధ్యత వహించాల్సిందే అన్నారు.

# క్రీస్తు కృప ప్రజలందరి పై ఉండాలి

## సకినా చర్చ్ లో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నసీర్



**గుంటూరు సిటీ మార్చి 24 (ఆంధ్రపత్రిక):** గుంటూరు తూర్పు నియోజకవర్గం 54వ వార్డ్ బ్యాంకర్స్ కాలనీలోని మట్టల ఆదివారం సందర్భంగా సకినా చర్చ్ లో జరిగిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ అహ్మద్ పాల్గొని క్రైస్తవ సోదరీ సోదరీమణులందరికీ ఈస్టర్" పండుగ "శుభాకాంక్షలు తెలియజేశారు.. నేడు చాలా శుభపరిణామమని క్రీస్తు పై విశ్వాసం, ప్రేరణ "గొప్ప శక్తిగా మారి నడిపించే శుభదినమని ఆ క్రీస్తు కృప ప్రజలందరి పై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ విజయ్ కుమార్, పూర్ణచంద్రావు, జి దేవదాస్, పి ఆంజనేయులు, వి.వి సుబ్బారావు, జి బాలకృష్ణయ్య, వి వెంకట సతీష్,ఆనంద్, గొల్ల ప్రభాకర్ మహంకాళి నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.

# 502 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్






**బాపట్ల,మార్చి 24 (ఆంధ్రపత్రిక):** స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదే శం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్ప ంతో బాపట్ల నియోజకవర్గ టిడిపి, జన సేన పార్టీ ఉమ్మడి ఎం.ఎల్.ఏ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు 502వ రోజు బాపట్ల పట్టణంకు చెంది న కి.శే పాపినేని సత్య నారాయణ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారము తో దాదాపు 400 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది.వారి కుటుంబ సభ్యులను బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ వేగేశన నరేంద్ర వర్మ దుసాల్వతో సన్మాంచి, కృతజ్ఞతలు తెలిపారు.

# సాధారణ భీమా పెన్షనర్ల సమస్యలపై ప్రభుత్వం చిత్తశుద్ధి కనపర్చాలి




**గుంటూరు : మార్చి 24( ఆంధ్రపత్రిక ):** మిగతా ప్రభుత్వ రంగ బ్యాంకులు, భీమా కంపెనీల విశ్రాంత ఉద్యోగులకు ఇస్తున్నట్లే సాధన భీమా విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్, ఇతర సదుపాయాలు విషయంలో సమానత్వాన్ని ప్రదర్శించేటట్లుగా కేంద్ర స్థాయిలో పోరాటం చేస్తున్నట్లు సాధారణ భీమా పెన్షనర్ల సంఘం జాతీయ నాయకులు గురుమూర్తి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నగరాలు పాండు రంగ నగర్ నవీన విద్యాసంస్థల సమావేశ మందిరంలో జిల్లా సాధారణ భీమా పెన్షనర్ల అసోసియేషన్ రెండవ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గద్దె పానకాలరావు సభకు అధ్యక్షత వహించగా మన్నవ సాంబశివరావు కార్యదర్శి నివేదికను సమర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జాతీయ నాయకులు గురుమూర్తి మాట్లాడుతూ సాధారణ భీమా సంస్థలు నాలుగింటిని విలీనం చేయాలని, భీమా పరిశ్రమను కు రక్షణ కల్పించాలని, సాధారణ భీమా ఉద్యోగుల వేతన వేతన సవరణను సత్వరమే చేయాలని ప్రభుత్వం పై పోరాటం చేస్తున్నట్లు వివరించారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సాధారణ భీమా మహిళా పెన్షనర్స్ సంఘం సామాజిక బాధ్యతతో చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమన్నారు.

ఈ సందర్భంగా మహిళా పెన్షనర్లు ఇందిరా ప్రేమ జ్యోతి శారదలను ఘనంగా సత్కరించారు. సాధారణ భీమా పెన్షనర్లకు ఉద్యోగులకు జీతాలు పెరిగినప్పుడు పెన్షన్ అప్డేషన్ ఇవ్వాలని ఫ్యామిలీ పెన్షన్ 30% పెంచాలని జిల్లా సాధారణ సర్వసభ్య సమావేశ మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పీవీ సుబ్బారావు, కార్యదర్శి సాల్మన్ రాజు, కోశాధికారి కృష్ణారావు, ఆదినారాయణ, వై చిన్నపరెడ్డి జిల్లా విశ్రాంత ఉద్యో గులు మహిళా ఉద్యోగులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీనివాస కల్యాణం



**బాపట్ల , మార్చి 24 (ఆంధ్రపత్రిక):** బాపట్ల చీలురోడ్ శ్రీ పాండు రంగ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో శ్రీ లలితాత్రిపుర సుందరీపీఠం ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం అత్యంత వైభవంగా శ్రీనివాసకల్యాణమహోత్సవం,సామూహిక సౌభాగ్యప్రద లక్ష్మీకుబేర కుంకుమార్చన కార్యక్రమాలు జరిగాయి.

పీఠ నిర్వాహకులు నెమలికంటి హనుమంతరావు ఆధ్వర్యంలో మేడూరి వెంకట అప్పలా చార్యులు,రొంపిచర్ల కేశవాచార్యులు, పరాశరం రఘురామాచార్యులు యాజీకంలో శాస్త్రోక్తంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

# ఎం.వి రాజు పాలెం, మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన 20మంది నూతన ఓటర్లు టిడిపి లోకి చేరిక

**బాపట్ల,మార్చి 24 (ఆంధ్రపత్రిక):** కర్లపాలెం మండలం, ఎం.వి రాజు పాలెం, మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన 20మంది నూతన ఓటర్లు బాపట్ల నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ రఫీ ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బాపట్ల నియోజక వర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎంఎల్ఏ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీ లోకి చేరారు.



# పెదకూరపాడులో రౌడీ రాజ్యం నడుస్తోంది

**పెదకూరపాడు మార్చి 24 (ఆంధ్రపత్రిక):** పెదకూరపాడు తెలుగు దేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూపెదకూరపాడులో రౌడీ రాజ్యం నడుస్తోంది.టిడిపి నేతలను బెదిరిస్తున్నారు అని ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన అన్నారు .పార్టీ మారాలంటూ ఒత్తిడి చేస్తున్నారు అని వైసిపి కార్యాలయాన్ని తగుల బెట్టిన కేసులో కంచేటి సాయి, దండ నాగేంద్ర జానీలను అక్రమ కేసులు పెట్టి, ఈరోజు కంచేటి సాయిబాబు ను ముంబైలో అరెస్టు చేసి, సహారా పోలీస్ స్టేషన్ కి తరలించారు.తప్పుడు కేసులు పెట్టిన వేధిస్తున్నారు. ఎమ్మెల్యే నంబూరి శంకరావు అతని కుటుంబ సభ్యుల నుండి సాయికి ప్రాణ హాని ఉంది.గతంలో సాయి ఇంటిపై కి ఎమ్మెల్యే తనయుడు నంబూరి కల్యాణ్ రౌడిలను వెంట బెట్టుకుని దాడికి వెళ్ళారు.గతంలో సాయి ఎమ్మెల్యే అనుచరుడే. పార్టీ మారినందుకు అతన్ని ఇబ్బంది పెడుతున్నారు.

# ప్రజల అంచనాలకు మించి మా అభివృద్ధి

## వ్యాపారవేత్త చాపరాల సూర్య ప్రకాష్ పుట్టినరోజు వేడుకల్లో డాక్టర్ పెమ్మసాని



**గుంటూరు : మార్చి 24 ( ఆంధ్రపత్రిక ):** జగన్ ప్రభుత్వం వైఫల్యం తర్వాత ప్రజలు టిడిపి వైపు ఆశగా చూస్తున్నారు. ప్రజల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా అభివృద్ధి చేసి చూపిస్తాం.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. గుంటూరుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త చాపరాల సూర్య ప్రకాష్ 84వ పుట్టినరోజు వేడుకలు స్థానిక మాజేటి రామ్ కళ్యాణ మండపం లో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పెమ్మసాని మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తన పాత మిత్రులను ఉపాధ్యాయులను కలుసుకోగలిగానని అన్నారు. రాజకీయాలు మాట్లాడాల్సిన వేదిక కాకపోయినా ఏదో ఒక సందర్భంలో ప్రజా సమస్యలు తమ కంట పడుతున్నాయని ఆయన తెలిపారు. టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోపే తమ అభివృద్ధి ఎలా ఉంటు ందో చూపిస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి మాట్లాడుతూ ప్రజలు సరైన సమయంలో సరైన నాయకున్ని ఎంచుకున్న నాడే అసలైన ప్రజాస్వామ్యం నిలబడుతుందని తెలిపారు. అలాగే గుంటూరు తూర్పు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి మహమ్మద్ నజీర్ అహ్మద్ మాట్లా డుతూ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను తీసుకున్న జగన్ ప్రభుత్వం అరాచక పాలనకు తెరతీసిందని, అడుగడుగునా నలిగిపోయిన ప్రజానీకం జగన్ ప్రభుత్వానికి తిలోదకాలు వదలడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ వేడుకల్లో ప్రముఖ ఎనలిస్ట్ అడుసుమిల్లి శ్రీనివాసరావు, డాక్టర్ రామశేషయ్య, బిజెపి నాయకులు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల పూర్తి మద్దతు వైసీపీ అభ్యర్థి, శాసనసభ్యులు కోన రఘుపతి కే

**బాపట్ల,మార్చి 24 (ఆంధ్రపత్రిక):** బాపట్ల నియోజకవర్గం లో ముస్లిం మైనార్టీల పూర్తి మద్దతు వైసీపీ అభ్యర్థి, శాసన సభ్యులు కోన రఘుపతికే ఉందని మాజీ కౌన్సిలర్, మైనార్టీ నాయకులు సయ్యద్ పీర్ తెలిపారు. ఆదివారం సాయంత్రం బాపట్ల పట్టణంలోని జమేదరు పేట 6,8




వార్డుల నుంచి 27 మంది ముస్లిం సోదరులు టిడిపి నుంచి వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి తో బిజెపి కలయిక ముస్లిం సమాజాన్ని విచ్ఛిన్నం చేయడానికే అని వారు తెలిపారు. అంతేకాకుండా బాపట్ల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న శాసన సభ్యులు కోన రఘుపతికి ఖచ్చితంగా తాము మద్దతు తెలియజేస్తున్నామని ఆయనకు మద్దతుగా ముస్లిం సమాజం నిలబడటమే నిజమైన సహకారం అందించటం అన్నారు. మేము చూసిన బాపట్ల వేరు అభివృద్ధి చెందిన బాపట్ల వేరని మరొకసారి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి, బాపట్లలో కోన రఘుపతి ఖచ్చితంగా విజయం సాధించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల మరింతగా అభివృద్ధి చెందాలని కోరుతున్నామన్నారు. వారి వెంట పలువురు ముస్లిం నాయకులు ఉన్నారు.

### అంబటి సిల్క్స్‌ను ప్రారంభించిన విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి

# స్వాత్మానంద సరస్వతి స్వామి



**విజయవాడ,మార్చి 24, ఆంధ్ర పత్రిక:** నగరంలో ఉప్పాడ, మైసూర్, కోయంబత్తూర్ నుండి అన్నీ రకాల వస్త్రాలు లభించే నూతన అంబటి సిల్క్స్‌ను విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి ఆదివారం నాడు లాంఛనంగా ప్రారంభించారు. మరిన్ని బ్రాంచులను అంబటి సిల్క్స్ ప్రారంభించాలని దీవించారు. నాణ్యమైన పట్టు వస్త్రాలకు మారుపేరుగా అంబటి సిల్క్స్ నిలవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. టిక్కిల్ రోడ్డులోని ఈ షోరూమ్ ప్రారంభ సందర్భంగా అంబటి సిల్క్స్ అధినేత రామకృష్ణ మాట్లాడుతూ.. అంబటి సిల్క్స్ విశాఖలో 2019లో ప్రారంభం అయ్యిందనీ, విజయవంతంగా విజయవాడలో ప్రారంభించామని చెప్పారు. విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామీజీ ఈ కార్యక్రమానికి రావడం, అంబటి సిల్క్స్ ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రెండు వేల రూపాయల నుంచి రెండు లక్షల వరకు విలువచేసే అన్ని రకాల వస్త్రాలు తమ వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త ముత్తవరపు మురళీకృష్ణ, నగర ప్రముఖులు తిరుమలరావు, బ్రహ్మం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకారం



**సోమల, మార్చి 24, ఆంధ్ర పత్రిక:** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని సోమల మండలం నకు చేరిన పొదల కుంట పల్లి గ్రామ పంచాయతీ కి చాలా కాలం గా రెగ్యులర్ కార్యదర్శి లేక ఇంతవరకు ఇంచార్జి పాలన తో సాగింది. ప్రస్తుతం రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలల నేపథ్యంలో నూతన కార్యదర్శి గా పులి చర్ల (మం) కల్లూరు సచివాలయంలో పనిచేస్తున్న ఫయాజ్ ను పొదల కుంట పల్లి గ్రామ కార్యదర్శి గా బాధ్యతలు చేపట్టాలని ప్రభుత్వ ఆదేశాలు. ఈ క్రమంలోనే ఫయాజ్ శనివారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఈయన మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు కు ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ముందుకు తీసుకెళతాని తెలిపారు.

## సదుంలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం



**సదుం, మార్చి 24 (ఆంధ్ర పత్రిక) :** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని సదుం మండలం లో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవ సందర్భంగా సదుం కమ్యూనిటీ వైద్యశాల అవగాహనా ర్యాలీ నిర్వహించడం జరిగింది. మెడికల్ సూపరింటెండెంట్ డా. జి సి పుష్ప కుమారి, డాక్టర్ గిరీష్, టి బి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ సమాజిక బాధ్యత, మన అందరి పంతం క్షయ వ్యాధిని అంతం చేయడం. క్షయ ఒక అంటువ్యాధి ముఖ్యంగా పేద ప్రజలుకు, అధిక జనాభా, మురికి వాడలలో నివసించే ప్రాంతంలో వున్నవారికి ఈ వ్యాది ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. ఈ వ్యాధి గ్రాస్తులు దగ్గినపుడు లేదా తుమ్మినప్పుడు తుంపరులు గాలిలో వెళ్లడం సూక్ష్మ క్రీములు వ్యాధి ఆరోగ్యవంతులకు వ్యాపింపజేస్తుంది క్షయ వ్యాధి లక్షణాలు రెండు వారాలకు మించి ఉండటం దగ్గినపుడు రక్తం పడటం, తరుచుగా జ్వరం రావటం, ఛాతిలో నొప్పి రావటం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం వాటి లక్షణాలు ఉంటే వెంటనే మీ సమీప ఆరోగ్యం కేంద్రంలో వైద్యులను సంప్రదించాలని తెలిపారు. క్షయ వ్యాధికి సంబందించిన గళ్ళ పరీక్షలు చేయించాలి కావలిసిన మందులు ఉచితంగా లభించును మరియు క్షయ రోగి మందులు వాడు సమయంలో పోషకాహారం తీసుకొనుటకు నెలకు 500 రూపాయలు మీ యొక్క బ్యాంకు ఖాతా లో జమ చేయడం జరుగును. కావున ఈ వ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండవలెనని తెలిపారు.

## బాలకోటయ్యను సత్కరించిన కోడి కత్తి శ్రీను



**అమరావతి,మార్చి 24, ఆంధ్ర పత్రిక:** అమరా వతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాల కోటయ్యను జనపల్లి శ్రీనివాసరావు ( కోడి కత్తి శ్రీను) సత్కరించారు. ఆదివారం ఆయన తన న్యాయవాది సలీం, సోదరులు సుబ్బరాజు తో విజయవాడ వచ్చి శాలువాతో సన్మానించారు. తన విడుదల కోసం ఎంతగానో శ్రమించి రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడిన వారిని గౌరవించుకోవటం తన భాధ్యత అని శ్రీను చెప్పారు. రాష్ట్రంలో అమరావతి, దళితులపై జరుగుతున్న దమనకాండను మడెం తిప్పకుండా పోరాడుతున్న ఇలాంటి ధీరులు తనకు ఆదర్శం అన్నారు. న్యాయ వాది సలీం మాట్లాడుతూ గత ఐదేళు గా బాలకోట య్య ఆయా టివి డిబేట్లలోనూ, దళితులతో కలిసి చేస్తున్న పోరాటం మరువలేనిది అన్నారు. రాజకీయ పక్షాలు ఆయనను గుర్తించి అసెంబ్లీకి పంపితే, అలాంటి రాజకీయ పార్టీకి విశ్వసనీయత ఉంటుంద న్నారు. లేనిపక్షంలో వారు ప్రజల విశ్వాసం కోల్పోతారని తెలిపారు. వైసీపీ పాలనపై పోరాటం అంటే ప్రాణాలతో చెలగాటం అని, ఇది తాను స్వీయ అనుభవంలోంచి చెబుతున్నాను అన్నారు. ఆయన పోరా టం నాలాంటి వాళ్ళకు ఎంతో ఉత్తేజం ఇచ్చిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జై హింద్ పార్టీ అధ్యక్షులు సి. దశరథరామి రెడ్డి, గరికపర్రు ఉద్యమకారులు వెంకటరత్నం, ముసలయ్య, సుబ్బరాజు, శిల్పాశెట్టి నాగేంద్ర రావు, కనకం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### ఐజే యు అధ్యక్షులు, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌ని

## సన్మానించిన ఏపీయూడబ్ల్యూజే కృష్ణాజిల్లా శాఖ



**విజయవాడ, మార్చి 24, ఆంధ్ర పత్రిక:** విజయవాడ శ్రీ రామా ఫంక్షన్ హాల్ లో ఐజేయూ, ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన "సార్వత్రిక ఎన్నికలు మీడియా పాత్ర" సెమినార్ కార్యక్రమానికి కృష్ణా జిల్లా శాఖ పక్షాన ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర నాయకులు, మరియు కృష్ణాజిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస రెడ్డిని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి చేతుల మీదుగా ఏపీ యూడబ్ల్యూజే నాయకులు చందమామ బాబు ఆధ్వర్యంలో జర్నలిస్ట్ మిత్రులు ఘనంగా శాలువా కప్పి జ్ఞాపికతో సత్కరించారు.

### ఎన్నికల సందడిలో సడే మియా,

# మట్టి మాఫియా బడే మియా

**బంటుమిల్లి,మార్చి 24, ఆంధ్ర పత్రిక:** బంటుమిల్లి మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ములపర్రు హరిజనవాడ రెవెన్యూ పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ చేపల రొయ్యల చెరువు తవ్వకాలు జరుగుతున్న చూచి చూడనట్టు వ్యవహరిస్తున్న గ్రామ రెవెన్యూ అధికారి. ఇప్పటికే గత పది రోజులుగా అనేక మిషన్లు, ట్రాక్టర్లు పెట్టి ఇష్టారాజ్యంగా చేపల రొయ్యల చెరువు తవ్వకాలు జరగడం విశేషం. మామూళ్ల మత్తులో పడి రెవిన్యూ శాఖ అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సామాన్య మధ్యతరగతి ప్రజలు చిన్న ఇంటి స్థలం మెరకపూర్చుకోవడానికి అనేక అనుమతుల కోరే రెవెన్యూ శాఖ అధికారులు గత పది రోజులుగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా తవ్వుతున్న ఉదాసీనంగా వ్యవహరిం చడం పెద్ద మొత్తంలో ముడుపు



అందాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే సదరు చెరువు తవ్వొద్దు అంటూ గ్రామస్తులు అనేక పర్యాయాలు రెవెన్యూ అధికారుల దృష్టికి గ్రామ పెద్దలు దృష్టికి తీసుకుపోయిన సరే కొంతకాలం స్తబ్దుగా ఉన్న సదరు భూస్వామి స్థానిక వైసిపి నాయకుడు అండదండలతో మళ్ళీ చేపల రొయ్యల చెరువు మొదలుపెట్టడం విశేషం. ఈ అనధికార చేపల రొయ్యల చెరువు



తవ్వకం పై మండల రెవెన్యూ అధికారిని వివరణ కోరగా, ములపర్రు రెవెన్యూ పరిధిలో ఇప్పటివరకు ఎటువంటి చేపల రొయ్యల చెరువులకు అనుమతులు ఇవ్వలేదని కచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి అనధికారిక చేపల రొయ్యల చెరువుల విషయంలో జిల్లా కలెక్టర్ రాజబాబు ప్రత్యేక దృష్టి తీసుకొని ప్రభుత్వ ఖజానాకు గండిపడకుండా చూడాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

# వ్యవస్థను నిలబెట్టేది మీడియానే..

**ఐజేయూ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి**
**'సార్వత్రిక ఎన్నికలు మీడియా పాత్ర'**
**అనే అంశంపై సదస్సు**
**శ్రీనివాసరెడ్డిని సన్మానించిన జర్నలిస్టులు,**
**ప్రజాసంఘాలు**

**విజయవాడ,మార్చి 24, ఆంధ్ర పత్రిక:** సమాజంలో మార్పు తీసుకురాగల శక్తి జర్నలిజానికి ఉందని, దిగజారిపోతున్న వ్యవస్థలను నిలబెట్టేది మీడియానే అని ఇండియా జర్నలిస్ట్స్ యూనియన్(ఐజేయూ) జాతీయ అధ్యక్షులు తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కె.శ్రీనివారెడ్డి ఉద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ వర్కిం గ్ జర్నలిస్ట్స్ యూనియన్(ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో 'సార్వత్రిక ఎన్నికలు మీడియా పాత్ర' అనే అంశంపై నిర్వహించిన సదస్సుల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు అధ్యక్షతన స్థానిక గాంధీనగర్‌లోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఈ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి వందల కోట్లు ఖర్చు చేస్తున్నా ఎన్నికల సంఘం కళ్లకు గంతలు కట్టుకున్నట్లు వ్యవహరిస్తుందన్నారు. మీడియాలో వార్తలు వస్తున్నప్పటికీ వాస్తవాలను బయటపెట్టటానికి సంకోచిస్తుందన్నారు. ఎన్నికల్లో డబ్బు ప్రాధాన్యత పెరిగిందని ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కనీస ఖర్చు రూ.10,702 కోట్లు ఉందన్నారు. రాజకీయ పార్టీలకు ఎలక్టోరల్ బ్యాండ్స్ ద్వారా డబ్బు సమకూరుతుందన్నారు. అంతేకాకుండా ఐటీ, ఈడీ, సీబీఐ సంస్థల దాడుల చేయటం ద్వారా కూడా వేల కోట్ల రూపాయలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి డబ్బులు సమకూరుతున్నాయని చెప్పారు. దేశంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 23శాతం ప్రజలు ఓటు వేసేందుకు డబ్బులకు ఆశపడి ఉండవచ్చునేమో గాని ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులు కూడా ఓటుకు డబ్బులు తీసుకోవటం దారుణం అన్నారు. పత్రికల స్వేచ్ఛ. హక్కుల కోసం ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉందని ఎలక్ట్రానిక్ మీడియాకు అలాంటి వ్యవస్థ లేకపోవటంపై విచారం వ్యక్తం చేశారు. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానికి మీడియా, సోషల్ మీడియాలను ఒకే వ్యవస్థగా తీసుకొని మీడియా కౌన్సిల్ ఏర్పాటు చేయాలని అనేక సార్లు కేంద్రానికి వినతిపత్రాలు ఇవ్వటం జరిగిందన్నారు. ప్రధాన స్రవంతిలోని మీడియా బయటకు తీయలేని వాస్తవాలను సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. స్వీయ నియంత్రణ పాటించాల్సిన సోషల్ మీడియాలో విశృంఖలత్వం పెరిగిపోవటం ఆందోళన కలిగిస్తుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఉన్న చట్టాన్ని కేంద్రం రద్దు చేసి జర్నలిస్టులను మెడికల్ రిప్రజెంటెటీవ్స్ కేటగిరిలో చేర్చిందన్నారు. జర్నలిస్టులు యాజమాన్యాల పేరు చెప్పి తాము చేయాల్సిన బాధ్యతను సక్రమంగా చేయాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై క్రిమినల్



కేసులు, నేరారోపణలు ఉంటే ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు. మీడియానే ప్రజాస్వామ్యానికి కళ్లు అని స్పష్టం చేశారు. సిటిజన్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వి.లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో డబ్బు ప్రాధాన్యత ఎక్కువ కావటం వల్ల 5 కోట్ల మంది జనాభా ఉన్న రాష్ట్రంలో 25 లోక్‌సభ అభ్యర్థుల కోసం 100 కుటుంబాలు, 175 అసెంబ్లీ అభ్యర్థుల కోసం 600 కుటుంబాలు మాత్రమే పోటీలో ఉంటున్నాయని చెప్పారు. ఎన్నికల్లో మద్యం కోసం చేసే ఖర్చు అత్యధికంగా ఉందన్నారు. ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత మద్యం వల్లనే ఎక్కువ మంది యువత మద్యానికి బానిసలుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వలంటీర్ వ్యవస్థ ప్రభుత్వం నుంచి గౌరవవేతనం తీసుకుంటూ ఒక పార్టీకి ఓటు వేయమని చెప్పటం సమంజసం కాదన్నారు. మీడియా ఎప్పుడూ స్వాతంత్రంగా పని చేయలేదని, మీడియా యాజమాన్యాలకు అనుగుణంగా జర్నలిస్టులు పని చేస్తారని చెప్పారు. అయినా సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, మంచి పనులను మీడియా ద్వారానే వెలుగు చూస్తున్నాయని చెప్పారు. ప్రొఫెసర్ ఎంసీ దాస్ మాట్లాడుతూ మీడియా సంస్థలు ఓటు హక్కు, ఓటు వేసే బాధ్యతపై ప్రజలకు అవగాహన కలిగించాల్సి అవసరం ఉందన్నారు. కొన్ని దేశాల్లో ఓటు వేయకపోతే ప్రజలకు ఆంక్షలు విధించే పద్ధతి అమలులో ఉందన్నారు. మనదేశంలో దాదాపు 60 కుంభకోణాలను వెలికితీసింది మీడియానే అన్నారు. జర్నలిస్టులకు కనీస వేతన చట్టం, రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. రాజ్యాంగం ఉల్లంఘన జరిగిన చోట సుప్రీంకోర్టు కల్పించుకుని చట్టబద్ధ రక్షణ కల్పిస్తేనే జర్నలిస్టులకు ధైర్యం ఉంటుందన్నారు. ఐజేయూ కార్యదర్శి డి.సోమసుందర్ మాట్లాడుతూ మీడియా కమీషన్, వేజ్‌బోర్డు ఏర్పాటు, జర్నలిస్టులకు రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. మీడియాలో రూ.3లక్షల కోట్లు పెట్టుబడులు ఉన్నాయని వాటిలో 86శాతం కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ చేతిలో ఉన్నట్లు చెప్పారు. పెయిడ్ న్యూస్ వంటి మీడియాలో జరుగుతున్న అవినీతిని ఐజేయూ, ఏపీయూడబ్ల్యూజే సంఘాలు బయటపెట్టటం జరిగిందన్నారు. పౌర సమాజం చైతన్యం అయితేనే మీడియాకు స్వేచ్ఛవస్తుందన్నారు. ఐజేయూ కార్యవర్గ సభ్యులు ఆలపాటి సురేష్‌కుమార్ మాట్లాడుతూ మీడియా యాజమాన్యాలు, జర్నలిస్టులు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి డబ్బులు తీసుకుని వారిని విమర్శిస్తూ వార్తలు రాయటం సాధ్యం కాదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఓటరుకు మంచి సమాచారాన్ని అందించలేమని తద్వారా ప్రజాస్వామ్యానికి ద్రోహం చేసినట్లు అవుతుందని పేర్కొన్నారు. విదేశాల్లో డిజిటల్ మీడియా పెరగటం ద్వారా ప్రజల్లో ఓటు, ఎన్నికల వ్యవస్థపై నమ్మకం పెరిగిందన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు, ఐవీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్‌లు ప్రసంగించారు. ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ అధ్యక్షులు చావా రవి అతిథులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఎస్‌కే బాబు, రామసుబ్బారెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియాఅసోసియేషన్ అధ్యక్షులు ఏల్చూరి శివ, విజయవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కంచర్ల జయరాజు, కార్యదర్శి దాసరి నాగరాజు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, ఫొటో జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు విజయభాస్కర్, ప్రధాన కార్యదర్శి రూబిన్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీనివాసరెడ్డికి ఘన సన్మానం:** తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి తొలిసారి విజయవాడకు వచ్చిన కె.శ్రీనివాసరెడ్డిని జర్నలిస్టు సంఘా లు, ప్రజాసంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. విశా లాంధ్ర సంపాదక మండలి చైర్మన్ కె.రామకృష్ణ, విశాలాంధ్ర విజ్ఞాన సమితి చైర్మన్ ముప్పాళ్ల నాగేశ్వరరావులు శ్రీనివాసరెడ్డికి పుష్ప గుచ్ఛం అందించి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. విశాలాంధ్ర ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఎం.మురళీకృష్ణ ఆధ్వర్యంలో విశాలాంధ్ర సిబ్బంది సన్మానించారు. వీరితో పాటు విజయవాడ నగరంలోని వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు శ్రీనివా సరెడ్డిని ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా సి.రాఘ వాచారి రాసిన సంపాదకీయల మూడవ సంపుటి 'రాజ్యాంగం, న్యాయస్థానాలు, చట్టసభలు' పుస్తకాన్ని సి.రాఘవాచారి ట్రస్ట్ సభ్యులు బి.జమందార్, అక్కినేని చంద్రరావు శ్రీనివాసరెడ్డికి అందించారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దు

**తిరువూరు, మార్చి 24(ఆంధ్రపత్రిక):** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేప థ్యంలో ఎట్టిపరిస్థితుల్లోనూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అబ్దుల్ నబీ పాత నేరస్తులను హెచ్చరిం చారు. విజయవాడ సీపీ క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు ఆదివారం తిరువూరు పోలీస్ స్టేషన్లో పాత నేరస్తులు, రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందు జాగ్రత్త చర్యగా గతంలో నేరాలకు పాల్పడినవారి కదలికలపై నిరంతరం పోలీసు నిఘా ఉంటుందని తెలిపారు. నేర ప్రవృత్తి వల్ల కుటుంబ జీవనం చిన్నాభిన్నం అవుతుందని, నేరాలు చెయ్యకుండా ఉపాధి అవకాశాలను ఎంచుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల అలజడులు సృష్టించడం, రిగ్గింగ్ కు పాల్పడటం, పోలింగ్ కేంద్రాల కేప్చరింగ్ వంటి నేరాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని



హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు రౌడీషీటర్లు ప్రతిరోజు పోలీస్ స్టేషన్లో హాజరు వేయించుకోవాలని నబీ ఆదేశించారు.

## బలిజల సంక్షేమానికి పెద్దపీట వేసిన వైకాపా ప్రభుత్వం

**- మంత్రి పెద్దిరెడ్డి,ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలు అభివృద్ధి ప్రదాతలు**

**- రాష్ట్ర కాపు యువ నాయకులు మిద్దింటి కిశోర్ బాబు**



**చౌడేపల్లి, మార్చి24 (ఆంధ్రపత్రిక):** బలిజల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,వైఎస్ఆర్సిపి ప్రభుత్వానిదేనిని రాష్ట్ర కాపు యువ నాయకులు, రాజంపేట, చిత్తూర్ వైఎస్సాఆర్ పార్టీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ మిద్దింటి కిషోర్ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెస్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయ ఆవరణంలో ఆదివారం జరిగిన పాత్రికేయ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా అభివృద్ధి పుంగనూరు నియోజకవర్గం, రాజంపేట పార్లమెంట్ పరిధిలో జరిగిందన్నారు.ముఖ్యంగా రాష్ట్రంలో ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న బోయకొండ గంగమ్మ ఆలయ అభివృద్ధిని చరిత్రలో నిలిచిపోయే విధంగా చేశారన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి,ఆయన తనయుడు ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలు అభివృద్ధి ప్రదాతలు అని కొనియాడారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే ప్రతిపక్ష పార్టీలు పెద్దిరెడ్డి కుటుంబంపై అనవసరపు ఆరోపణలు చేస్తున్నార ని విమర్శించారు.పెద్దిరెడ్డి కుటుంబానికి ప్రజాబలం ఎప్పుడు తరగదన్నారు. వైఎస్ఆర్సిపి అమలు చేసిన సంక్షేమ పథకాలు,పెద్దిరెడ్డి కుటుంబం చేసిన మంచి పనులే మరోసారి వారి విజయానికి దోహద పడతాయన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని నేరుగా ఎదుర్కొనే సత్తా లేకనే బిజెపి,జనసేనతో చంద్రబాబు నాయుడు పొత్తుపెట్టుకున్నారని ఎద్దేవా చేశారు.ఎన్ని పార్టీలు ఏకమైనా వైఎస్ఆర్సిపి ప్రభంజనాన్ని అడ్డుకోలేవన్నారు.అదేవిధంగా బలిజలకు సముచిత స్థానం కల్పించారన్నారు. జీవితాంతం పెద్దిరెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటామన్నారు.ఈ నియోజకవర్గంలో బలిజలందరికీ ఎన్నో విధాలుగా సహాయ, సహకారాలు అందించిన ఘనత పెద్దిరెడ్డి కుటుంబానికి దక్కిందన్నారు.కావున బలిజలంతా వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు మిథున్ రెడ్డి, తంబళ్లపల్లి శాసన సభ్యులు ద్వారకనాథ్ రెడ్డికి ఓట్లు వేసి,వేపించి వారి గెలుపులో మనం పాలు పంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ.కొత్తకోట,రవి,తుంగ సురేష్ మరియు కాటిపేరి రంగా,వైఎస్ఆర్సిపి యూత్ జిల్లా కార్యదర్శి పగడాల రామమూర్తి,కాటిపేరి మురళి, గాజుల మోహన తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం



**బంగారుపాళ్యం-మార్చి 24(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల వద్ద నుండి ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవంలో భాగంగా ర్యాలీగా నాలుగు రోడ్ల కూడలి వరకు వెళ్లి క్షయ వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డా.శిరీష మాట్లాడుతూ 2 వారాలకు మించి దగ్గు,కఫం, సాయంకాలం జ్వరం,ఆకలిలేకపోవడం,బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఎన్.టి.ఈ.పి కేంద్రంలో కఫం పరిక్ష చేయించుకోవడం మంచిది అని తెలియజేశారు.1882 సంవత్సరంలో మార్చి 24 వ తేదీన రాబర్ట్ కోచ్ మొదటిసారిగా క్షయ్యవ్యాధికి కారణం అయిన బ్యాక్టీరియాను అనగా మైకో బాక్టీరియమ్ ట్యూబర్క్యూలోసిస్ అనే బ్యాక్టీరియాను గుర్తించడం జరిగిందని తెలిపారు.అనంతరం డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ సి.పి.మణి మాట్లాడుతూ క్షయవ్యాధి-టీబీ వ్యాధి అనేది బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్, ఇది సాధారణంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందని క్షయవ్యాధి దగ్గు,తుమ్మడం, ఉమ్మివేయడం ద్వారా గాలిలో కలుస్తుంది.తద్వారా ఆరోగ్యంవంతమైన వాళ్లకు సోకుతుందని ప్రపంచ జనాభాలో నాలుగింట ఒక వంతు మంది క్షయవ్యాధి బారినపడుతున్నారని తెలిపారు.ఒక వేళ కఫం పరిక్ష చేసిన తరువాత క్షయవ్యాధి నిర్ధారణ అయితే క్షయ వ్యాధి గల రోగికి 6 నెలలు డాట్స్ అనే మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని క్షయవ్యాధి మందులు క్రమంతప్పకుండా 6 నెలలు పూర్తిగా వాడితే క్షయవ్యాధి నయమవుతుంది అని తెలియజేశారు.ఈ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.షుగర్ పేషెంట్లకు టిబి వచ్చే అవకాశం ఉన్నది అందువల్ల షుగర్ పేషెంట్లు ప్రతి 3 నెలలకొకసారి టిబి కఫం పరీక్ష చేయించుకోవవడం మంచిది అని తెలియజేశారు.అనంతరం మెడికల్ కౌన్సిలర్స్ డి.బాబు మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన ప్రతి ఒక్క పేషెంట్ క్రమం తప్పకుండ ప్రతి 6 నెలలకొకసారి టిబి కఫం పరీక్ష చేయించుకోవాలని తెలియజేశారు. క్షయవ్యాధి రొగులు మందులు క్రమంగా వాడుతూ బలమైన పోష్టికాహారం తీసుకోవాలని తెలియజేశారు.టిబి ముక్తు భారత్ అభయన్ కార్యక్రమం ద్వారా ప్రతి టిబి రోగికి టిబి మందులతో పాటు పౌష్టికాహారం కూడా అందించడం జరుగుతుంది అని తెలియజేశారు. గర్భిణీ స్త్రీలు 3వనెల,6 వనెలలో 9వ నెలలలో ముందు జాగ్రత్తగా టిబి కఫం పరీక్ష చేయించుకోవడం మంచిదని తెలిపారు.అనంతరం టిబి వ్యాధి నివారణ కొరకు అందరూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డా అఖిల్, డా భార్గవ్, డా జ్యోతి స్వరూప్, ఎస్‌టిఎస్ శివ,ఎస్‌టిఎల్ఎస్ ప్రకాష్, ల్యాబ్ టెక్నీషియన్ భువన హెడ్ నర్స్ సుమతి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ రాజకీయాలకోసం యువత రాజకీయాల్లోకి రావాలి

## గుంటూరు ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి.

## తెలుగు యువత రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో మీట్ గ్రీట్ ఆత్మీయ సమావేశం.





**గుంటూరు : మార్చి 24( ఆంధ్రపత్రిక ):** స్వచ్ఛ రాజకీయాలకోసం యువత రాజకీయాల్లోకి రావాలని, రానున్న ఎన్నికల్లో గుంటూరు జిల్లా పరిధిలో ఎంపి అభ్యర్థితో పాటు7 శాసనసభ సెగ్మెంట్ల అభ్యర్థుల గెలుపు కోసం తెలుగుయువత సైనికుల మాదిరిగా శ్రమించి చారిత్రక విజయం దిశగా అడుగులు వేయాలని గుంటూరు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి పిలుపునిచ్చారు. గుంటూరు పార్లమెంట్ టిడిపి జనసేన బిజెపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తో గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో "మీట్ గ్రీట్" పేరుతో జిల్లా స్థాయిలో తెలుగుయువత ఆత్మీయ సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పార్లమెంట్ ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ టిడిపి జనసేన బిజెపి అభ్యర్థి గళ్ళా (పిడుగురాళ్ల) మాధవి, కోవెలమూడి రవీంద్ర (నాని) ముఖ్య అతిధులుగా హాజరయ్యి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాల పైన తెలుగుయువత కు దిశానిర్దేశం చేసారు. అనంతరం మాజి ఎంపి జయదేవ్ గల్లా జన్మదినం సందర్భంగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఏర్పాటు చేసిన కేకును గుంటూరు పార్లమెంట్ టిడిపి జనసేన బిజెపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కట్ చేసి జయదేవ్ గల్లా కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భముగా పెమ్మసాని మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని యువతలో నేటి రాజకీయమంటే నెగిటివ్ అభిప్రాయాలు ఉన్నాయి. ఆ అభిప్రాయాలను పటాపంచలు చేస్తూ యువత రాజకీయాల్లోకి రావాలి.' అని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎంపీగా గెలిచి సైరన్ సౌండ్ వచ్చే వాహనాల్లో ప్రయాణించడానికి రాలేదని, తన వంతు సాయంగా యువతకు, ఇతరులకు తోడ్పాటును అందించేందుకు వచ్చామని చెప్పారు. యువత నిరుత్సాహపడకుండా సాంకేతికతతో పోటీపడుతూ ముందుకు సాగాలన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, తాను కలిసి రాబోయే పదేళ్లకు ఉపయోగపడేలా ప్రజలకు, యువతకు ఉపయోగపడేలా పలు ప్రణాళికలు రచిస్తున్నామని, యువత సహకరిస్తే మరెన్నో అద్భుతాలు సృష్టించగలమని ఆయన తెలిపారు. రాజధాని పరిధిలో మూడు యూనివర్సిటీలు తెచ్చిన ఘనత చంద్రబాబుదే అని అన్నారు. అయితే మరో 40 యూనివర్సిటీలు రాజధానికి రావడానికి సిద్ధంగా ఉండగా, జగన్ రద్దు చేయడంతో ఆగిపోయిన విషయం చాలామందికి తెలియదని వివరించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అకుంఠిత దీక్ష దక్షలతో అందరం శ్రమించి నారా చంద్రబాబు నాయుడని ముఖ్య మంత్రిగా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని మీ ముందున్న సాధారణ మాధవిని గెలిపొంచి ఒక్క అవకాశం ఇస్తే ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టేందుకు కృషి చేస్తానని కష్టపడ్డ ప్రతిఒక్కరికి గుర్తింపు గౌరవాన్ని ఇస్తూ అంకిత భావంతో ముందుకు సాగుతానని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడిన పార్టీ తెలుగుదేశం ఒక్కటేనని ఎస్సి ఎస్టి బిసి మైనారిటీల అభ్యున్నతి సంక్షేమం కోసం కృషి చేసిన నేత ఆనాడు ఎన్టీఆర్ అయితే నేడు చంద్రబాబు ఒక్కడే నన్నారు. రానున్న ఎన్నికల్లో గుంటూరు పశ్చిమలో గళ్ళా మాధవి ని సొంత తోబుట్టువు వలె ఆదరించి ఒక బిసి మహిళను అఖండ మెజారిటీతో గెలిపించి భారీ విజయాన్ని అందించాలని అందుకు తన వైపు నుండి ఎటువంటి సహాయ సహకారానికైనా సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేసారు. జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతు ఈ వైకాపా ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని ఎంతోమంది యువతను కేసులతో మానసిక వేధింపులతో ఇబ్బందులు పెట్టారని, అయినా తెలుగు యువత ఎక్కడా వెనకడుగు వేయకుండా ఇప్పటివరకు వెన్నుచూపని పోరాటం చేశామని భవిష్యత్లో కూడా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు ఆడకా శ్రీనివాస్ రావు,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా బాబు,జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు కొల్లిమర్ల రాము, గుత్తికొండ కిరణ్ యాదవ్, కొండపి శేఖర్, అధికార ప్రతినిదులు సింగు గోపి,తప్పెట్ల ప్రదీప్ చంద్, షేక్ షుకూర్, కార్యనిర్వాహక కార్యదర్శులు షేక్ రషీద్, పఠాన్ అథావుల్లా ఖాన్, కార్యదర్శులు వేమా విజయ కాంత్, మాచవరపు దాసు, గుంటూరు పశ్చిమ తెలుగు యువతి ప్రధాన కార్యదర్శులు పూసల శ్రీనివాస్, షేక్ ఇమ్రాన్, ఉపాధ్యక్షులు పప్పుల రాంబాబు, కృష్ణ బాబులతో పాటు పెద్ద సంఖ్యలో యువత విద్యార్థులు పాల్గున్నారు.

## ఎమ్మెల్సీ ఏసురత్నం జ్ఞాపికను అందజేసిన వైఆర్ యూత్

**గుంటూరు ప్రతినిధి, మార్చి 24 (ఆంధ్రపత్రిక):** గుంటూరు నగరంలోని సిద్ధార్థ నగర్ లో ఉన్న ఎమ్మెల్సీ ఏసురత్నం కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం ను ఆదివారం కలిసి ప్రత్యేక అభి నందనలు తెలిపారు. చంద్రగిరి ఏసురత్నం ఎమ్మెల్సీగా ఎన్నికై సం వత్సరం పూర్తయిన సందర్భంగా వై ఆర్ యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వారికి హృదయపూర్వక మైన శుభాకాంక్షలు తెలియ జేసినారు. ఈ కార్యక్రమంలో వై ఆర్ అభిమానులు, ఎం ఎన్ జి కృష్ణ, సాంబ, సిద్దూ, వైసిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కమ్యూనిస్టులతోనే ప్రజా సమస్యల పరిష్కారం

### సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ, మార్చి 24, (ఆంధ్రపత్రిక):** నిస్వార్ధ ప్రజా సేవకులు కమ్యూనిస్టులు అని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడటంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని సిపిఐ విజయవాడ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం 37, 50,51, 52, 53, 54,55 డివిజన్ల సీపీఐ పార్టీ సభ్యుల సమావేశం వన్‌టౌన్‌లోని లెనిన్ భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతు పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధికి సిపిఐ చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. విజయవాడ నగరాభివృద్ధి కమ్యూనిస్టుల వల్లే జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శివర్గ సభ్యులు తాడిపైడియ్య, కొట్టు రమణారావు, కార్యవర్గ సభ్యులు సింగరాజు సాంబశివరావు, నాయకులు భళ్ళా నరసింహారాజు తదితరులు పాల్గొన్నారు.

## కేశినేని చిన్నిని సత్కరించిన బుద్దా వెంకన్న



**విజయవాడ పశ్చిమ, మార్చి 24, (ఆంధ్రపత్రిక):** మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న ఇంటికి వచ్చిన విజయవాడ తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అభ్యర్థిగా నియమితులైన కేశినేని శివనాథ్ (చిన్ని)ని పూల మాల వేసి శాలువాతో బుద్దా వెంకన్న సత్కరించారు. ఈకార్యక్ర మం లో తెలుగుదేశం యువ నాయకులు కాంద్రేగుల రవీంద్ర కూడా పాల్గొన్నారు.

## హెూలీ సంబరాల్లో పాల్గొన్న కొలుసు పార్థసారధి

**నూజివీడు ,మార్చి 24, (ఆంధ్రపత్రిక):** హెూలీ పర్వదినాన్ని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, కూటమి అభ్యర్థి కొలుసు పార్థసారధి నూజివీడు మండలం, సిద్ధార్థ నగర్ గ్రామంలో ఆనందోత్సవాల మధ్య హెూలీ పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన ( సుగాలి) యువతి యువకులు తో కలిసి రంగులు జల్లుతూ సాంప్రదాయ నృత్యాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారంలోకి రాగానే ప్రభుత్వ పరంగా వారికి అక్రమించాల్సిన హక్కులను పరిరక్షిస్తామని ఆయన పేర్కొన్నారు. సిద్ధార్థ నగర్ పరిసర సుగాలిల నివేషణ ప్రాంతాలలో ఇప్పటికీ మౌలిక వసతుల కల్పన లేదని నూజివీడు డివిజన్ కేంద్రానికి 10 కిలోమీటర్ల దూరంలోనే ఈ పరిస్థితి ఉంటే ఈ ప్రాంత అభివృద్ధి నేను చేశానని ఈ దొరగారు ఎలా చెప్తున్నారు. జగనన్న ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చారంట స్థలాలు చూపించలేదు ఇదేనా దొరగారు జగనన్న కాలనీలో పేదలకు మీరు ఇచ్చిన ప్రాధాన్యత అంటూ గిరిజనుల స్థితిగతులపై ఎమ్మెల్యే ప్రతాప్ తీరుపై ప్రార్ధసారధి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు బాణావతు బద్రు నాయక్ , టీడీపీ నాయకులు నూతక్కి వేణుగోపాలరావు , జనసెన నాయకులు మరిడు శివ రామ కృష్ణ , మండల పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావతు నాగు , బాణావతు సోనియా మరియు గిరిజన యువత యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మెడికల్ షాపుల వ్యాపారులకు సామాజిక బాధ్యత అవసరం

## జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వి బ్రహ్మారెడ్డి




**గుంటూరు : మార్చి 24( ఆంధ్రపత్రిక ):** మెడికల్ షాపుల వ్యాపారులు వైద్యులు ప్రిస్క్రైబ్ చేసే మందులు తమ దగ్గరకు వచ్చే వారికి తమ లాభాలను కొంత తగ్గించుకొని సామాజిక బాధ్యతతో నాణ్యమైన వాటిని మాత్రమే అందించాలని ముఖ్య అతిథిగా పాల్గొన్న జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వి బ్రహ్మారెడ్డి పేర్కొన్నారు. ది ఆల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆఫ్ గుంటూర్ డిస్ట్రిక్ట్ 2024-27 సంవత్సరాలకు నూతన కమిటీ ఎంపికతో పాటు సర్వసభ్య సమావేశం స్థానిక బ్రాడీపేట గ్రాండ్ నాగార్జున సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న సీమాంధ్ర డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పివి రత్నం మాట్లాడుతూ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ వ్యాపారులు దేశవ్యాప్తంగా 140 కోట్ల ప్రజల ఆరోగ్యం కోసం లక్షలాది షాపుల ద్వారా అందిస్తున్న సేవలు ప్రభుత్వాలు వ్యాపార దృక్పథంతోనే చూడటం విచారకరమన్నారు. కార్పొరేట్ వ్యాపారులు పోటీతో హెూల్ సేలర్స్ మరియు రిటైలర్స్ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నా తమ దగ్గరకు వచ్చే సామాన్య ప్రజలకు స్నేహితునిగా ప్రేమతో సేవలు అందించాలని కోరారు. మెడికల్ షాపులు సేవ కేంద్రాలుగా భావించి కరెంటు బిల్లులలో రాయితీ, వ్యాపార పన్నుల విధానంలో రాయితీలు పారదర్శకత చూపేలా ప్రభుత్వంపై అనేక విధాలుగా ఒత్తిడి చేస్తూ పోరాడుతున్నామని తెలియజేశారు. సభకు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కేపీ రంగారావు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో చార్టెడ్ అకౌంటెంట్ పవన్ కుమార్, టీవీ సుబ్రహ్మణ్యం నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. 2024 27 సంవత్సరానికి జిల్లా అధ్యక్షునిగా గార్లపాటి ఆదినారాయణ కార్యదర్శులు కే చంద్రశేఖర్ రావు కోశాధికారిగా బి వెంకట ప్రసాద్ ల తో పాటు కార్యనిర్వాహక సభ్యులను ఎన్నుకున్నారు.

# భక్తులకు కల్పవల్లి అద్దంకి నాంచారమ్మ



**కోడూరు, మార్చి 24( ఆంధ్రపత్రిక ):** కృష్ణా తీరంలో భక్తులకు కల్పవల్లి గా పూజలందుకుంటున్న విశ్వనాథపల్లి అద్దంకి నాంచారమ్మ అమ్మవారిప్రధాన జాతరమహెూత్సవాలకు ఆలయం అధికారులు సుందరంగా తీర్చిదిద్దారు ఈనెల 24 25 తారీకుల్లో జరుగుతున్న జాతరకు రాష్ట్రంలో నలుమూలల వచ్చేటువంటి లక్షలాది భక్తులు వచ్చే అవకాశం కనబడుచున్నది దేవాదాయ అధికారులు ముమ్మరమైనటువంటి ఏర్పాట్లు చేయుచున్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా రెవెన్యూ డిపార్ట్మెంట్ , పోలీస్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వారు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారుజాతరకు ముందే15 రోజులు పాటు చిన్న అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తారు. ఆలయం నిర్మించిన గ్రామ పెద్ద రామనీడుకు కూడా ప్రత్యేక ఉత్సవాన్ని జరుపుతారు విశ్వనాథపల్లి వి.కొత్తపాలెం, గాబ, కుమ్మరపాలెం గ్రామంలో ప్రతి ఇంటి వద్ద అమ్మవారి ఊరేగింపుకు వెళ్ళినప్పుడుపూజలు చేస్తారు వాహనాలు లేకుండానే కాలి నడకన నడుచుకుంటూనే అమ్మవారిని ఊరేగింపు ప్రత్యేకత. ఈ సంవత్సరం మార్చి 24 25 తారీకుల్లో అమ్మవారి జాతర మహెూత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి ప్రస్తుతం విశ్వనాథపల్లి ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గుంటూరు ,ప్రకాశం జిల్లాలకు భక్తులకు ఎల్లవేళలా ఉన్న అద్దంకి నాంచారమ్మ అద్దంకి నాంచారమ్మ అద్దంకి గ్రామం నుంచి రావటంతో గుంటూరు ప్రకాశం జిల్లా పుట్టినిల్లుగా ఆప్రఆంతం వారు భావిస్తారు అందుకని గుంటూరు ప్రకాశం జిల్లాల నుంచి భక్తులు వేలాదిగా అధిక సంఖ్యలో పాల్గొని జాతర మహెూత్సవానికి వాహనాల ద్వారా కాలినడకల ద్వారా వస్తున్నారు రెండు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలకు మొక్కుబడులు తీర్చుకోవడానికి వస్తారు మచిలీపట్నం చల్లపల్లి రేపల్లి అవనిగడ్డ కోడూరు విజయవాడ పలు ప్రాంతాల నుంచి ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేసి ఉన్నారు పోలీస్ డిపార్ట్మెంట్ వారు ఎస్పై పి శిరీష ఆధ్వర్యంలో సుమారు 200 మంది సిబ్బందితో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేసి ఉన్నారు అద్దంకి నాంచారమ్మ అమ్మవారి దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు ఊరి పెద్దలు సమక్షంలో అధికారుల సమక్షంలో ఈ యొక్క జాతర మహెూత్సవాన్ని ఘనంగా జరగడానికి కట్టుదిట్ట ఏర్పాట్లు చేసి ఉన్నారు.

# ఏలూరు ఎంపి టిక్కెట్ తపనా చౌదరికి ఇవ్వాలి



**నూజివీడు,మార్చి 24( ఆంధ్రపత్రిక ):** నూజివీడు గ్రామీణ మండల అత్యవసర సమావేశం, గొల్లపల్లి గ్రామంలో మండల అధ్యక్షులు గోగినేని శ్రీనివాస్ కుమార్ అప్పారావు అధ్యక్షతన నిర్వహించుట జరిగింది. ఈ కార్యవర్గ సమావేశంలో ముఖ్య అంశం ఆయన రాబోయే సార్వత్రిక ఎన్నికల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఏలూరు పార్లమెంటు సీటు బిజెపి అభ్యర్థిగా గారపాటి సీతా రామాంజనేయ చౌదరి పోటీ చేసి విజయం సాధించి నరేంద్ర మోడీ కి కానుక గా ఇవ్వాలని సంకల్పంతో మన కార్యకర్తలు పనిచేస్తున్నారు. కానీ అనూహ్యంగా రాష్ట్ర వ్యాప్తంగా కుదిరిన పొత్తు ఒప్పందం లో భాగంగా తెలుగుదేశం పార్టీ శుక్రవారం ప్రకటించిన అభ్యర్థుల జాబితా లో ఏలూరు పార్లమెంటు సీటు ను కడప జిల్లా కు చెందిన "పుట్టా మహేష్ యాదవ" కు కేటాయించి నట్లు తెలిపారు. ఈ విషయమై పార్టీ కార్యకర్తలు తీవ్ర అసహనానికి గురయ్యారు. గత రెండు దశాబ్దాలుగా ఏలూరు జిల్లాలో భారతీయ జనతా పార్టీని సంస్థగతంగా బలపరుస్తున్నది మరియు నరేంద్ర మోడీ చే ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాల్లో ప్రజలకు వివిధ మాధ్యమంలలో ప్రచారం నిర్వహిస్తూ బిజెపి ని బలోపేతం చేసేందుకు గారపాటి సీతారామాంజనేయ చౌదరి" కృషి చేశారు .అలాగే రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి గా విస్తృతంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ మరియు "తపన ఫౌండేషన్" చైర్మన్ గా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ,దేశం కోసం ధర్మం కోసం " నినాదం టో ప్రజలకు చెరువై పార్టీ ని ప్రతి ఇంటికి చేరువ చేసేందుకు కృషి చేశారు. అది ఎలాగంటే పార్టీల కు అతీతంగా మన మిత్ర పక్షాల మరియు ప్రతిపక్షాల నాయకులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు, సామాన్య ప్రజలు ఈ సారి మాత్రం ఏలూరు పార్లమెంటు కు మాత్రం స్థానికంగా అందుబాటులో ఉండే, బిజెపి అభ్యర్థి గారపాటి సీతా రామాంజనేయ చౌదరి గారికి మద్ధతు ఇచ్చి గెలిపించాలని కోరుతున్నారు. మరీ ముఖ్యంగా గత పార్లమెంటు సభ్యులను చూసిన జిల్లాప్రజలు, స్థానికుడు శ్రీ చౌదరి గారు అయితేనే శ్రీ మోడీ గారి సహాయం టో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పోలవరం, చింతలపూడి ఎత్తిపోతలు పూర్తి చేయడానికి మరియు కొల్లేటి సమస్యలు పరిష్కరించడంలో,రైల్వే లైన్ల నిర్మాణం మరియు జాతీయ రహదారుల విస్తరణ పనులు లో పూర్తిగా సఫలం కాగలరు అని ,జిల్లా అభివృద్ధికి కృషి చేస్తారని జిల్లా ప్రజలు పూర్తి నమ్మకంతో ఉన్నారు. ఈ క్రమంలో "ఏలూరు పార్లమెంటు" ఉమ్మడి అభ్యర్థిగా స్థానికులు, విద్యావేత్త, పారిశ్రామిక వేత్తలు శ్రీ గారపాటి సీతా రామాంజనేయ చౌదరి గారికి ఇవ్వాల్సి0దిగా మా నూజివీడు నియోజక వర్గ గ్రామీణ మండల కార్యవర్గం ఏకగ్రీవ తీర్మానం చేసి, ఈ వినతి పత్రం ద్వారా తమకు విన్నవించుకొంటున్నాము .మన బిజెపి కార్యకర్తల పార్టీ ,మన పార్టీ లో ఏద్కెనా సాధ్యమని మా కార్యకర్తల నమ్మకం .ఎన్నికల కు చాలా సమయం ఉన్నందున మన కార్యకర్తల మనోభావాలను గుర్తించి పొత్తు లో ఉన్న పార్టీ నాయకత్వంలతో చర్చించి ,ఏలూరు పార్లమెంటు సీటును బిజెపి అభ్యర్థి కి మాత్రమే కేటాయించాలని వత్తిడి తెచ్చేందుకు, కేంద్రం మరియు రాష్ట్ర నాయకత్వం వారిని కోరారు.

# ఆర్యవైశ్యల అభివృద్ధి అభ్యున్నతికి కృషి

## తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ నూరి ఫాతిమా

**గుంటూరు : మార్చి 24( ఆంధ్రపత్రిక ):** అన్నపూర్ణ కమర్షియల్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా తూర్పు నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ నూరి ఫాతిమా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూరిఫాతిమా మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆర్యవైశ్యుల అభివృద్ధి ధేయంగా తన తండ్రి మహమ్మద్ ముస్తఫా2 అడుగులు వేస్తే తను ఆర్యవైశ్యల కోసం 10 అడుగులు ముందుకు వేస్తానని హామీ ఇచ్చారు. మహాత్మా గాంధీ నుంచి కొణిజేటి రోశయ్య వరకు అర్యవైశ్య అభివృద్ధికి పాటుపడిన వారే అని ఆమె పేర్కొన్నారు, ఆ మహానుభావుల తర్వాత ఆర్యవైశ్యలను ఆర్థికంగా రాజకీయంగా బలపరిచేందుకు "సీఎం జగన్ ముందు స్థానంలో ఉన్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కరంసెట్టి మురళీకృష్ణ వంక రాంబాబు, దేవరశెట్టి చిన్ని, తడికమల్ల మరియ ప్రసాద్,శివకుమార్ ,రవి కుమార్, ఉప్పుటూరి సురేంద్ర, మహేష్ కుమార్, శైలజ, తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల అమలులో సరికొత్త చరిత్ర

## ఇతర పార్టీల్లోంచి వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని



**గుంటూరు : మార్చి 24( ఆంధ్రపత్రిక ):** జగనన్న పాలనలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. స్థానిక చంద్రమౌళినగర్‌లోని మంత్రి కార్యాలయంలో ఆదివారం 100 మందికిపైగా టీడీపీ, జనసేన కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాల మహానాడు గుంటూరు నగర అధ్యక్షుడు జె.నాగరాజు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. వీరికి మంత్రి విడదల రజిని పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి రజిని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఈ దేశ చరిత్రలోనే సరికొత్త చరిత్ర కు నాంది పలికాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ సోదరులు ఎంతో స్వేచ్ఛంగా జీవించే రోజులు జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక వచ్చాయని వెల్లడించారు. రాజకీయ పదవుల్లో 50 శాతానికిపైగా, నామినేషన్ పనుల్లో 50 శాతానికిపైగా, చట్టసభల్లో 50 శాతానికిపైగా, ఎస్సీ, ఎస్టీ, బీసీలకే అవకాశాలు దక్కేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. ఇతర పార్టీల నుంచి వైఎస్సార్ కాంగ్రెస్‌లోకి భారీగా చేరుతున్నా రని తెలిపారు. చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో కుట్రలు, కుతంత్రాలకు తెరతీస్తారని, ఆయన మాయ మాటలను నమ్మేందుకు ప్రజలు ఎవరూ సిద్ధంగా లేరని పేర్కొన్నారు. అనంతరం గుంటూరు నగరం 29, 31 డివిజన్ల నుంచి టీడీపీ, జనసేనకు చెందిన శ్రీకాంత్, ఇమ్మానుయేల్, దుర్గా, మధు, అన్సర్, రాజేష్, పవన్, గోపి, కరిముల్లా, నరసింహ, జి.శ్యామ్, జె.పున్నయ్య, వై.రవికుమార్, కె.హరిబాబు, రాహుల్, బి.శ్యామ్, జీవరత్నం, పి.సుజిత్, సుమన్ తదితరులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంటవ్యవధిలో తల్లితండ్రుల చెంతకు తప్పిపోయిన బాలుడు

## భవానీపురం సిఐకు కృతజ్ఞతలు చెప్పిన తల్లితండ్రులు



**విజయవాడ పశ్చిమ, మార్చి 24, (ఆంధ్రపత్రిక) :** తప్పిపోయిన గంట వ్యవధిలో 4 సంవత్సరాల బాలుడిని తల్లిదండ్రుల వద్దకు చేర్చిన భవానీపురం పోలీస్‌స్టేషన్ సిఐ వి.కృష్ణకు బాలుడి తల్లి తండ్రులు కృతజ్ఞతలు చెప్పారు. భవానిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో వెల్లంపల్లి కాలనీలో నివాసం ఉండే పునుగు పాటి రాణి కొడుకు నాలుగు సంవత్సరాల బాబు తప్పిపోవడంతో వెంటనే భవానీపురం పోలీసులను ఆశ్రయించారు. ఈ ఫిర్యాదుపై సకాలంలో స్పందించిన సీఐ వి.కృష్ణ పోలీసు బృందాల ద్వారా బాబు జాడ తెలుసుకుని కేవలం ఒక గంట వ్యవధిలో తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. దీంతో అప్పటివరకూ ఆందోళనలో వున్న బాలుడి తల్లితండ్రులు తమ కుమారుడిని వెంటనే తమకు అప్పగించిన భవానిపురం సీఐ కృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బాబు తప్పిపోయాడని పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసిన వెంటనే చాలా తొందరగా భవానిపురం పోలీసులు స్పందించారని తల్లిదండ్రులు హర్షం వ్యక్తంచేసారు.

# నగరాలకు అన్యాయం చేస్తున్నవారిని ఎదుర్కొందాం

## నగరాల ఐక్యవేదిక ప్రధానకార్యదర్శి తమ్మిన హేమంత్



**విజయవాడ పశ్చిమ, మార్చి 24, (ఆంధ్రపత్రిక):** రాజకీయాల్లో నగరాల సామాజికవర్గ నాయకులకు అన్యాయం చేస్తున్నవారిని గట్టిగా ఎదుర్కొందామని నగరాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిన హేమంత్‌కుమార్ ఒక ప్రకటనలో నగరాల సామాజిక వర్గానికి విజ్ఞప్తిచేసారు. ప్రస్తుతం మన నగరాల కులస్థులకు చాలా బాధాకరమైన విషయం, మన నగరాల కులస్తుడు అందునా బీసీ నాయకుడు గా అనేక పోరాటాలు చేసి , ప్రజా వ్యతిరేక విధానాలను గుండెదైర్యంతో ఎదుర్కొని నిలబడ్డ జనసేన నాయకుడు పోతిన వెంకట మహేష్ విజయవాడ పశ్చిమ నియోజక వర్గ సీటు కోసం చేసిన ప్రయత్నం పెత్తందారుల వల్ల కోల్పోవలసి వస్తుందని అనుకోలేదన్నారు. అలాగే నమ్ముకున్న ఆర్‌ఎస్ఎస్ విధానాలే తన జీవనాడి అనుకున్న మన నగరాల కులస్తుడు అడ్డూరి శ్రీరామ్‌కి కూడా అదే పెత్తందారులు వల్ల నమ్మక ద్రోహం జరిగిందని ఆవేదన వ్యక్తంచేసారు. దీనికి గాను ఎవరైతే మనకి ద్రోహం చేసారో వారికి రానున్న ఎన్నికల్లో మన నగరాల కులస్తులం అందరం పెద్దఎత్తున సమావేశమై మన భవిషత్ కార్యాచరణ ప్రణాళికను నిర్ణయించుకొని గట్టి ఎదురు దెబ్బ ఇద్దామని హేమంత్ పేర్కొన్నారు. విజ్ఞాత కలిగిన ఆత్మీయ నగరాల కుటుంబ సభ్యులు ఈ మేరకు తగిన నిర్ణయం తీసుకోవాల్సివుందన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేసారు.

# టిడిపి డివిజన్ అధ్యక్షులతో వెంకన్నమీరా సమావేశం



**విజయవాడ పశ్చిమ, మార్చి 24, (ఆంధ్రపత్రిక):** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బుద్ధ వెంకన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం క్లస్టర్ ఇంచార్జెస్ 11 మంది, టిడిపి డివిజన్ అధ్యక్షులు 22 మంది తో మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న ,మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న, నాగుల్‌మీరా మాట్లాడుతు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడాలని ,నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేయాలని అన్నారు. డివిజన్ ప్రెసిడెంట్ లు, క్లస్టర్ ఇంచార్జెస్, యూనిట్ ఇన్చార్జెస్, బూత్ కన్వీనర్స్ ,కమిటీ మెంబర్స్ ,కార్యకర్తలు అందరూ పూర్తిస్థాయిలో కష్టపడాలని అన్నారు. తమ పరిధిలో అణువణువునా తిరిగి బూత్ వెరిఫికేషన్ చేయాలని,ఎక్కడా విభేదాలు లేకుండా సోదర సమానంతో ముందుకు పోవాలని సూచించారు. కాబోయే పార్లమెంట్ మెంబర్ కేశినేని చిన్నికి అధిక మెజార్టీ తేవాలని,గతంలో ఇచ్చిన మెజార్టీ కన్నా ఇంకా ఎక్కువ ఈ నియోజకవర్గంలో నుంచి ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు.

# మళ్లీ వైసిపిదే విజయం

(మొదటిపేజీ తరువాయి)

కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి మాట్లాడుతూ, నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ఉండే ఏడు అసెంబ్లీ స్థానాలు కైవసం చేసుకుంటామని, జనసేనకి భవిష్యత్తు లేదన్నారు. కులతత్వ, మతతత్వ పార్టీలో ఏపీలో ఒక్కటయ్యాయని ఆయన మండిపడ్డారు. నా ప్రత్యక్ష రాజకీయాలు సొంత జిల్లా నుంచి ప్రారంభిస్తున్నా.. రాష్టంలోని అన్ని జిల్లాలకు రీజినల్ కో-ఆర్డినేటర్‌గా పనిచేశాను.. పార్టీకి, ప్రజలకు విశేష సేవలు అందించాను. జిల్లాలో టీడీపీకి ఎంపీ అభ్యర్థి దొరకలేదు.. అందుకే వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడ్ని లాక్కుని టికెట్ ఇచ్చారు. మా పార్టీలో రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలు పొందిన నేతలు ఇప్పుడు మాపైనే విమర్శలు చేస్తున్నారు" అని దుయ్యబట్టారు. "టీడీపీ నేతలు వీధి రౌడీలు, చిల్లర మనుషుల్లాగా ప్రవర్తిస్తు న్నారు. మాదక ద్రవ్యాలు దిగుమతి చేసుకున్నది. చంద్రబాబు బంధువులకు చెందిన కంపెనీ. డ్రగ్స్ కేసులో టీడీపీ నేతలు దొరికితే.. వైఎస్సార్‌సీపీపైకి నెడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఆరు సీట్లకు మించి రావు. సీబీఐ విచారణలో టీడీపీ నేతల బండారం బయట పడటం ఖాయం. చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన చాలా మంది నేతలు బీజేపీకి ఎలక్ట్రోరల్ బాండ్స్ ఇచ్చారు. బ్రెజిల్ అధ్యక్షునికి అభినందనలతో ట్వీట్ పెడితే.. దాన్ని కూడా తప్పుగా చిత్రీకరి స్తున్నారు" అంటూ విజయసాయిరెడ్డి మండిపడ్డారు.

# కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా మెగా ర్యాలీ

(మొదటిపేజీ తరువాయి)

ర్యాలీలో కాంగ్రెస్ నేతలు కూడా పాల్గొనే అవకాశం ఉందని సమాచారం. ఢిల్లీ మంత్రి గోపాల్ రాయ్ ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ.. కేజ్రీవాల్ అరెస్టుపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నాయకులను భయపెట్టేందుకు, ప్రతిపక్షాలను నిర్మూలించేందుకు ప్రధాని దర్యాప్తు సంస్థలను ఉప యోగించుకుంటున్నారని పేర్కొన్నారు. జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్, బీహార్‌లో తేజస్వి యాదవ్ వంటి వారిపైన కూడా తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉంది. దీనిని కూడా లెక్కచేయకుండా.. ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో ఆప్ ప్రధాన కార్యాలయానికి సీలు వేశారు. కాంగ్రెస్ ఖాతాలు సీజ్ చేశారు. ఇప్పటి వరకు భారతదేశంలో ఏ పార్టీ కూడా ఇంత దారుణానికి ఒడి గట్టలేదని గోపాల్ రాయ్ అన్నారు. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ అరవిందర్ సింగ్ లవ్లీ కూడా బీజేపీపై విరుచుకుపడ్డారు. ఇదేనా ప్రజాస్వామ్యం? మాకు లెవెల్ ప్లే ఫీల్డ్ లేదు. మీరు ఎన్నికైన ముఖ్యమంత్రులను అరెస్టు చేస్తున్నారు. భారతదేశంలోని పురాతన రాజకీయ పార్టీ ఖాతాలను స్వాధీనం చేసుకుంటున్నారు. మా నాయకుడు రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి యుద్ధం చేస్తున్నారు. ఏ సమయంలో అయినా కాంగ్రెస్ వెనక్కి తగ్గదు అని అన్నారు. మార్చి 31న అన్ని భారత మిత్రపక్షాల నేతలు ఏకతాటిపైకి వస్తారని సీపీఎం నేత రాజీవ్ కున్వార్ అన్నారు. మేము ఢిల్లీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము, ప్రజాస్వామ్యంపై దాడులను మేము సహించమని పేర్కొన్నారు.

# వాస్తవాలు రాయండి

**అమరావతి, మార్చి 24 (ఆంధ్రపత్రిక):** భాజపా ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సాక్షి పత్రికకు పరువు నష్టం దావా నోటీ సులు పంపించారు. ఆధార రహిత వార్తలు ప్రచురించారని రూ.20 కోట్లకు పరు వు నష్టం దావా వేయను న్నట్టు నోటీసులో పేర్కొన్నారు. సంధ్య ఎక్స్పోర్ట్స్ తాము భాగస్వాములన్న వార్తపై పురందేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆమె తరపు న్యాయవాది సతీష్.. సాక్షి యాజమాన్యానికి నోటీసులు పంపారు.

# వైసిపికి మరో ఎదురుదెబ్బ

(మొదటిపేజీ తరువాయి)

వీడటానికి వెనుకాడట్లేదు. టికెట్ దక్కుతుందనే ఉద్దేశంతో ప్రత్యామ్నాయ పార్టీల కండువాలను కప్పుకొంటోన్నారు. వైఎస్ఆర్సీపీ, టీడీపీల నుంచి ఇప్పటికే పెద్ద సంఖ్యలో వలసలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. కేశినేని నాని, నల్లగట్ల స్వామిదాస్, వల్లభనేని బాలశౌరి, లావు కృష్ణదేవరాయలు, డాక్టర్ సంజయ్ కుమార్, కొలుసు పార్థసారథి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డి వంటి నాయకులు పార్టీలను ఫిరాయించిన నాయకుల జాబితాలో ఉన్నారు. ఈ జాబితాలో తాజాగా వైఎస్ఆర్సీపీకే చెందిన మరో నాయకుడు చేరారు. తిరుపతి జిల్లా గూడూరు శాసన సభ్యుడు వెలగపల్లి వరప్రసాద్ రావు వైసీపీకి గుడ్ బై చెప్పారు. భారతీయ జనతా పార్టీలో చేరారు. కొద్దిసేపటి కిందటే దేశ రాజధానిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే చేతుల మీదుగా కాషాయ కండువా కప్పుకొ న్నారు. దీనితో- తిరుపతి లోక్‌సభ నియోజకవర్గం టికెట్‌ను వరప్రసాద్‌కు కేటాయించడం దాదాపుగా ఖరారైనట్టే. ఈ టికెట్ ఇవ్వాలనే షరతుతోనే ఆయన కాషాయ కండువా కప్పుకొన్నారని చెబుతున్నారు. 2014 సార్వత్రిక ఎన్నికల సమయంలో వరప్రసాద్ తిరుపతి లోక్‌సభ నుంచి విజయం సాధించిన విషయం తెలిసిందే. 2019లో ఆయన గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. ఈ సారి ఆయనకు టికెట్ ఇవ్వలేదు వైఎస్ఆర్సీపీ అగ్రనాయకత్వం. గూడూరు సీట్‌ను మేరిగ మురళీధర్‌కు కేటాయించింది. దీనితో వరప్రసాద్.. వైసీపీకి గుడ్‌బై చెప్పారు.

# గంజాయి దొరుకుతున్నా చర్యలేవీ..

(మొదటిపేజీ తరువాయి)

ఏపీని అభివృద్ధి చేస్తామన్నారు. బోధనా పద్ధతుల్లో కేజీ నుంచి పీజీ వరకు సమూల మార్పులు చేస్తామని చెప్పారు. "ముఖ్య మంత్రి నివాసానికి కూతవేటు దూరంలోనే శాంతి భద్రతలు అదుపులో లేవు. గంజాయి బ్యాచ్ ఆగడాలకు హద్దు లేకుండా పోతోంది. రాష్ట్రంలోని యువతకు మంచి ఉద్యోగాలు రావాలంటే విద్యా విధానంలో సమూల మార్పులు చేయాలి. ఐరోపా దేశాల్లో ఉచితంగా చదువు, వైద్యం అందిస్తున్నారు. అదే పద్ధతిని మన రాష్ట్రంలోనూ ప్రవేశపెడతాం. ప్రజలు కట్టిన పన్నులకు వారు పొందుతున్న వసతులకు మధ్య వ్యత్యాసం కనిపిస్తోంది. దీన్ని తగ్గించాల్సిన అవసరముంది." అని లోకేశ్ అన్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేస్తా..

(మొదటిపేజీ తరువాయి)

జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో వర్మ, కాకినాడ, అమలాపురం, రాజమహేంద్రవరం పార్లమెంట్ తెదేపా బాధ్యులు సుజయకృష్ణ రంగారావు.. పవన్‌తో సమావేశమయ్యారు. పిఠాపురం నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులను ఇద్దరు నేతలు పవను వివరించారు. పవన్‌ను భారీ ఆధిక్యంతో గెలిపించు కొంటామని నేతలిద్దరూ స్పష్టం చేశారు. త్వరలో పిఠాపురం నుంచి ప్రచారం ప్రారంభించనున్నట్టు జనసేన అధినేత తెలిపారు. మూడు పార్టీలు సమన్వయంతో కలసి పని చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.

# చావనైనా చస్తాను కానీ..ఆ స్థానాన్ని వీడను

(మొదటిపేజీ తరువాయి)

బీమా భారతి జేడీయూను వీడి ఆర్జేడీలో చేరారు. అయితే ఆమె పూర్నియా లోక్‌సభ స్థానం నుండి ఈ ఎన్నికల్లో తాను పోటీ చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. దీంతో ఇప్పటికే ఆ స్థానం నుంచి పోటీ చేసేందుకు సిద్ధమైన కాంగ్రెస్ నాయకుడు పప్పు యాదవ్‌కు చిక్కు ఎదురైంది. ఎందుకంటే ఆర్జేడీ కాంగ్రెస్ నేతృత్వంలోని మహా కూటమిలో మిత్ర పక్షంగా ఉంది. పూర్నియా నుంచి ఎన్నికల్లో పోటీ చేసేందుకు తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసిన పప్పు యాదవ్.. తాను ఈ లోకాన్ని అయినా విడిచిపెడతాను కానీ.. పూర్నియా లోక్‌సభ స్థానాన్ని మాత్రం వదిలి వెళ్లలేనని సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు.

# బీజేపీకి ఉదయనిధి కౌంటర్

(మొదటిపేజీ తరువాయి)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెన్నై ర్యాలీలో పాల్గొని ఎంకే స్టాలిన్ డీఎంకే పార్టీ వారసత్వం కుటుంబ పార్టీ అని విమర్శలు చేశారు. కుటుంబ పార్టీలు కేవలం తమ భవిష్యత్తు మాత్రమే చూసుకుంటాయనిఅన్నారు. కానీ, నేను దేశంలో ప్రతి ఒక్కరి భవిష్యత్తు కోసం కృషి చేస్తానని మోదీ తెలిపారు. డీఎంకే, కాంగ్రెస్ పార్టీలకు మొదట ప్రాధాన్యం కుటుంబం.. తర్వాతే దేశం అని అన్నారు. అదే విధంగా ఇండియా కూటమి మొత్తం ఇదే విధానాన్ని పెంచి పోషిస్తోందని విమర్శలు చేశారు. ఇక.. తమిళనాడు మొత్తం 39 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. 2019లో డీఎంకే నేతృత్వంలోని కూటమి మొత్తం 38 స్థానాల్లో విజయం సాధించింది. డీఎంకే సొంతంగా 23 స్థానాల్లో గెలుపొంది.. 33.2 శాతం ఓట్ షేర్‌ను సంపాధించుకుంది. రాబోయే లోక్ సభ ఎ?న్నికల్లో మొదటి విడతలోనే ఏప్రిల్ 19న తమిళనాడులో పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.

# రంగుల పండుగ హోలీ..

(మొదటిపేజీ తరువాయి)

తెలియజేస్తున్నాను. 'హోలీ' పండుగ ప్రజలందరిలో సౌభ్రాతృత్వం మరియు సద్భావనలను బలపరిచి, సమాజంలో శాంతి మరియు శ్రేయస్సును పెంపొందించే రంగులమయ శక్తివంతమైన పండు గకు చిహ్నంగా నిలుస్తుంది. 'హోలీ' పండుగ రంగులు చల్లుకునే ఆనందకరమైన వేడుకల ద్వారా జాతీయ సమైక్యతపై మన నమ్మకాన్ని, విశ్వాసాన్ని బలపరుస్తుంది. 'హోలీ' పండుగ స్ఫూర్తి అన్ని సామాజిక అడ్డంకులను అధిగమించి, సమ సామాజిక నిర్మాణాన్ని బలోపేతం చేస్తుంది, చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తుంది.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఎమ్మెల్యే ఘననివాళి

**భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఆదర్శం**

**బూరుగుపూడిలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా**



**కోరుకొండ, మార్చి 24( ఆంధ్రపత్రిక) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని, బ్రతికున్న కాలంలో చేసిన పనుల వల్లే ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకుని వారి విగ్రహాలు నెలకొల్పుటానికి అవకాశం ఏర్పడుతుందని రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలో మాజీ సర్పంచ్ కంటే సత్తిబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కంటే వినయ్ తేజ ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రాం ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని తెలియజేశారు. వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. అటువంటి నాయకుల స్ఫూర్తితో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి వారి ఆశయ సాధన కోసం కార్యరూపం దాల్చి ఎన్నో కార్యక్రమాలు అమలు చేసిన ఘనత దక్కుతుందన్నారు. కొద్ది రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో ఈవీఎం బటన్ నొక్కే ముందు ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేయకుండా, పొరపాటున ఏదైనా వేరే గుర్తుకు ఓటు వేస్తే ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అవసరం లేదని, పారదర్శక పాలన తమకు అక్కరలేదని, పెత్తందారుల పాలన కోరుకుంటున్నట్టు అర్థం వస్తుందన్నారు. వైయస్సార్ కుటుంబ సభ్యులు అంతా ఐకమత్యంతో పనిచేయాలని, అలాగైతేనే విజయం సాధ్యపడుతుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని, రాజానగరం నియోజకవర్గంలో వైయస్సార్ జెండాను ఎగరవేయాలని ప్రజలు చూస్తున్నారని తెలియజేశారు. వైఎస్సార్ కుటుంబ సభ్యులు భేదాభిప్రాయాలు లేకుండా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఈసందర్భంగా బూరుగుపూడి గ్రామానికి చెందిన యువ నాయకుడు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కంటే వినయ్ తేజ గ్రామంలో అందిస్తున్న సేవా కార్యక్రమాలను, పార్టీ కోసం చేస్తున్న సేవలను ఆయన వివరిస్తూ అభినందించి, ఆయనకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా గ్రామంలో క్రొవ్విడి రాంపండు కుటుంబం ఎన్నో సేవలు అందించిందని ఆ కుటుంబం సేవలను గుర్తు చేశారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కంటే వినతేజ మాట్లాడారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నక్క రాంబాబు, జడ్పిటిసి సభ్యులు కర్రి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ కంటే సత్తిబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యులు పిట్టా కృష్ణ, సొసైటీ చైర్మన్ బుడ్డిగ సత్తిబాబు, వైయస్సార్ యువ నాయకులు ఏడిద పండు, మండల పార్టీ కన్వీనర్ అడపా కనకరాజు, మేక రాజు, వివిధ గ్రామాల వైఎస్ఆర్సిపి నాయకులు, బూరుగుపూడి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన శ్రీవారి తెప్పోత్సవాలు





**తిరుమల, మార్చి 24( ఆంధ్రపత్రిక) :** తిరుమలలో ఐదు రోజుల పాటు జరిగిన శ్రీవారి వార్షిక తెప్పోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. చివరి రోజు శ్రీ మలయప్పస్వామి శ్రీదేవి, భూదేవి సమేతంగా తెప్పపై విహరించి భక్తులకు కనువిందు చేశారు. ముందుగా స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను శ్రీవారి నాలుగు మాడ వీధుల్లో ఊరేగించి శ్రీవారి పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. రాత్రి 7 గంటలకు విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన తెప్పపై శ్రీభూ సమేతంగా శ్రీమలయప్పస్వామి వారు ఆశీనులై పుష్కరిణిలో ఏడు చుట్లు విహరించి భక్తులను కటాక్షించారు. మంగళవాయిద్యాలు, వేదపండితుల వేదపారాయణం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనల మధ్య తెప్పోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, ఇఓ ఎవి.ధర్మారెడ్డి, ఎస్ ఇ -2 జగదీశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యన్‌సిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం



**విజయవాడ, మార్చి 24(ఆంధ్రపత్రిక) :** యన్‌సిసి ఉద్యోగుల రాష్ట్ర అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందని, రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా విశాఖపట్నం కు చెందిన ఎం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా కర్నూలు ఎన్సిసి గ్రూపుకు చెందిన నాగేంద్రప్రసాద్, కోశాధికారిగా విజయవాడకు చెందిన జీవీకే దుర్గాప్రసాద్ మరియు వారి కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి పి రాజశేఖర్ తెలియజేశారు. విజయవాడ గాంధీ నగర్‌లోని ఎన్జీవో హోమ్‌లో రాజశేఖర అధ్యక్షతన జరిగిన ఎన్సిసి ఉద్యోగుల రాష్ట్ర సర్వసభ్య సమావే శానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షుడు ఏ విద్యాసాగర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్సిసి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరవడం ఆనందంగా ఉందని, కొత్తగా ఏర్పడిన కార్యవర్గం ఉద్యోగుల మనోభావాలకు అనుగుణంగా వారి శ్రేయస్సుకే నిలబడాలని, అలాగే ఏపీ ఎన్జీవో సంఘం జేఏసీ ఏ పిలుపునిచ్చిన పాల్గొనాలనీ కోరారు. ఎన్జీవో సంఘం ఎన్సిసి ఉద్యోగులకు ఎల్లప్పుడూ చేదోడు వాదోడుగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తుందని తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి శ్రీపీ రాజశేఖర్ సహా ఎన్నికల అధికారి మధుసూదన్ విద్యాసాగర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు.

# అభివృద్ధి జరగాలంటే బాబే రావాలి

**విజయవాడ, మార్చి 24(ఆంధ్రపత్రిక) :** తాడిగడప మున్సిపాలిటీ యనమలకుదురు గ్రామం శివ పార్వతి నగర్‌లో తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి పెనమలూరు నియోజ కవర్గం మాజీ శాసనసభ్యులు బోడే ప్రసాద్ వీరికి గురుమూరి వెలగపూడి శంకర్ బాబు అనుమోలు ప్రభాకర్ అనంత నేని ఆజాద్ శొంఠి శివరామ ప్రసాద్ వీరంకి కుటుంబరావు సమక్షంలో జనసేన నాయకులు తాటిపూడి గణేష్ వడ్డే జీవ కరిమికొండ కోటేశ్వరావు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీలో జాయిన్ అయినా వీరంకి నంది యూత్ వీరంకి శశికాంత్.తుమ్మల రత్న కిషోర్. నారగాని రాము. ఆరేపల్లి జగదీష్. ప్రసాద్. బెజవాడ దుర్గేష్.సేకం మోహన్. నాగార్జున. కారంకి వెంకి. వంకాయలు పాటి నాగసాయి. మధు. చలమల శెట్టి గోపి. గాజుల గౌతం. కోలా త్రినాధ్. కాయల సాయి.

తాడిశెట్టి జ్యోజి తాడిశెట్టి నాగబాబు గారపాటి నాగార్జున ఈడే దుర్గాప్రసాద్ చామంతుల ప్రసాద్. రాజులు పార్టీ జానకి ప్రసాద్. దాసరి ప్రసాద్. పత్యం వెంకన్న పోట్ల బాబు పామర్తి సురేష్ పామర్తి మహేష్ మహిళా వెంకటేశ్వరావు మామిడాల హరిబా బు మామిడాల హరిబాబు మాధవ్‌లు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు జాయిన్ అయ్యారు రాబోయే రోజుల్లో తెలుగు దేశం పార్టీ అధికారంలో రావటం చంద్రబాబునాయుడు విజన్ ఉన్న లీడర్ యువత భవిష్యత్తు బంగారు బాటలో నడవాలంటే బాబుని ముఖ్య మంత్రి చేసుకోవ టం ఈ రాష్ట్రానికి ఎంత అవసరమని ఈరోజు ఈ రాష్ట్రంలో యువత దారితప్పి పోయారని ఈరోజు ఎక్కడ చూసినా గంజాయి డ్రగ్స్ విపరీతంగా పెరిగిపోయాయని యువతని దారితప్పి బానిసలుగా తయారు చేస్తున్నాయని ఈ రాష్ట్రం గాడిలో పడాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి అయి యువతకి ఉద్యోగ కల్పన చేసి అందరిని ఉద్యోగస్తులుగా కుటుంబాలు బాగుపడతాయని అభివృద్ధి జరగాలంటే బాబే రావాలి తెలుగు దేశం పార్టీ జనసేన బిజెపి కూటమిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు

# పీవోకే భారత్‌లో విలీనం..

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాని ఇటీవల చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన ఇలా స్పందించారు. 'కశ్మీరు వాళ్లు ఎప్పుడైనా స్వాధీనం చేసుకో గలరా? పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించి వాళ్లు ఆందోళన చెందాలి. అక్కడ దాడి చేసి ఆక్రమించుకునే అవసరం మనకు ఉండదని ఏడాదిన్నర క్రితమే చెప్పాను. ఎందుకంటే అక్కడ పరిస్థితులు మారుతున్నాయి. భారత్లో విలీనం కావాలని పీవోకే ప్రజలే స్వయంగా డిమాండు చేస్తున్నారు' అని రాజ్నాథ్ పేర్కొన్నారు. ఓ జాతీయ వార్తా ఛానల్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పీవోకేకు సంబంధించి ప్రభుత్వం ఏదైనా ప్రణాళిక రూపొందిస్తోందా? అన్న ప్రశ్నకు స్పందిస్తూ.. 'ఇంతకంటే ఎక్కువ చెప్పలేను. చెప్పకూడదు. ఏ దేశంపైనా మనం దాడి చేయం. ప్రపంచంలో ఏ దేశంపైనా దాడి చేయడం/ ఇతర దేశాల నుంచి అంగుళం భూమి కూడా ఆక్రమించుకునే లక్షణం భారత్‌కు లేదు. కానీ, ఎవరైనా మనపై దాడి చేస్తే వాళ్లని వదిలే ప్రసక్తే లేదు. పీవోకే విషయానికొస్తే.. గతంలో, ఇప్పుడూ అది మనదే. భారత్లో విలీనమవుతుందనే విశ్వాసం ఉంది' అని రాజ్నాథ్ పేర్కొన్నారు. హోలీ సందర్భంగా లద్దాఖ్లోని లేహ్ సైనిక స్థావరాన్ని రాజ్నాథ్ సింగ్ సందర్శించారు. సైనికులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జవాన్లు, ఇతర సీనియర్ సిబ్బందితో మాట్లాడారు. "దిల్లీ మన దేశ రాజధాని. ముంబయి మన ఆర్థిక రాజధాని. వీటి మాదిరిగానే లద్దాఖ్ మన శౌర్యానికి రాజధాని" అని పేర్కొన్నారు. హోలీ పండుగ కోసం ఇక్కడికి రావడం తన జీవితంలోని అత్యంత సంతోషకరమైన క్షణాల్లో ఒకటని ఆనందం వ్యక్తం చేశారు.

# సింగిల్‌గా పోటీ..

**ఉత్తరప్రదేశ్,మార్చి 24 :** బహుజన్ సమాజ్ పార్టీ ఉత్తరప్రదేశ్‌లోని 80 లోక్‌సభ స్థానాలకు గాను తొలివిడతలో 16 స్థానాలకు అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. పొత్తు పుకార్లను కొట్టిపారేస్తూ బీఎస్పీ అధినేత్రి మాయావతి వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తాము స్వతంత్రంగానే పోటీ చేయాలని నిర్ణయించారు. బీఎస్పీ తొలి విడత జాబితాలో ఉత్తరప్రదేశ్‌లోని సహారన్‌పూర్, కైరానా, ముజఫర్‌నగర్, బిజ్నోర్, నగీనా, మురాదాబాద్, రాంపూర్, సంభాల్, అమ్రోహా, మీరట్, బాగ్‌పట్ స్థానాలతో సహా 16 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఈ రాష్ట్రంలో మొత్తం 80 లోక్ సభ నియోజ కవర్గాలు ఉన్నాయి. సహారన్‌పూర్ నుంచి మాజిద్ అలీ, కైరానా నుంచి శ్రీపాల్ సింగ్, ముజఫర్‌నగర్ నుంచి దారా సింగ్ ప్రజాపతి, బిజ్నోర్ నుంచి విజయేంద్ర సింగ్, నాగినా (ఎస్సీ స్థానం) నుంచి సురేంద్ర పాల్ సింగ్, మొరాదాబాద్ నుంచి మహ్మద్ ఇర్ఫాన్ సైఫీలను బరిలోకి దించింది. ఇక రాంపూర్ నుంచి జిషాన్ ఖాన్, సంభాల్ నుంచి షౌలత్ అలీ, అమ్రోహా నుంచి మొజాహిద్ హుస్సేన్, మీరట్ నుంచి దేవవ్రత్ త్యాగి, బాగ్‌పత్ నుంచి ప్రవీణ్ బన్సాల్‌లకు బీఎస్పీ టికెట్ ఇచ్చింది. గౌతమ్ బుద్ధ నగర్ నుంచి రాజేంద్ర సింగ్ సోలంకి, బులంద్‌షహర్ (ఎస్సీ స్థానం) నుంచి గిరీష్ చంద్ర జాతవ్, అయోన్లా నుంచి అబిద్ అలీ, పిలిభిత్ నుంచి అనిస్ అహ్మద్ ఖాన్ అలియాస్ ఫూల్ బాబు, షాజహాన్‌పూర్ (ఎస్సీ) నుంచి దోదరం వర్మ బరిలోకి దిగనున్నారు.

# త్వరలో ప్రజల్లోకి చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

సభలు, రోడ్ షోల్లో ఆయన పాల్గొననున్నారు. ఈ నెల 27 నుంచి పర్యటన ప్రారంభించనున్నారు. 31 వరకు వరుసగా పర్యటించనున్నారు. రోజుకు 3 నుంచి 4 నియోజకవర్గాల్లో సభలు, రోడ్ షోలు సాగేలా ప్రణాళిక రూపొందించినట్లు తెదేపా వర్గాలు తెలిపాయి. 27న పలమనేరు, నగరి, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. 28న రాప్తాడు, శింగనమల, కదిరి.. 29న శ్రీశైలం, నందికొట్కూరు, కర్నూలు.. 30న మైదుకూరు, ప్రొద్దుటూరు, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ప్రచారంలో చంద్రబాబు పాల్గొననున్నారు. 31న కావలి, మార్కాపురం, సంతనూతలపాడు, ఒంగోలులో పర్యటిస్తారు. సోమ, మంగళవారాల్లో ఆయన తన సొంత నియోజకవర్గం కుప్పం వెళ్లనున్నారు.

# ఎపి బిజెపి జాబితాపై తుది కసరత్తు..

(మొదటిపేజీ తరువాయి)

పార్టీలో జాయిన్ అయిన ఎమ్మెల్యే వరప్రసాద్ కు తిరుపతి లోక్ సభ స్థానాన్ని బీజేపీ కేటాయించింది.

**బీజేపీ లోక్ సభ అభ్యర్థులుగా..!**

రాజమండ్రి- పురందేశ్వరి
అనకాపల్లి- సీఎమ్.రమేశ్
అరకు- కొత్తపల్లి గీత
రాజంపేట- కిరణ్ కుమార్ రెడ్డి
తిరుపతి- వరప్రసాద్ (మాజీ ఎంపీ)
నరసాపురం- శ్రీనివాస వర్మ ( ఏపి బిజేపి రాష్ట్ర కార్యదర్శి)

**బీజేపీ అసెంబ్లీ అభ్యర్థులుగా దాదాపు వీరే..!**

ఎచ్చెర్ల - నడికుదిటి ఈశ్వర్ రావు
విజయవాడ వెస్ట్ - సుజనాచౌదరి
బద్వేలు - పనతల సురేష్
ఆదోని - పార్ధసారధి
పాడేరు - ఉమా మహేశ్వరరావు
ధర్మవరం - వరదాపురం సూరి లేదా సత్యకుమార్
జమ్మలమడుగు - ఆదినారాయణ రెడ్డి
కైకలూరు - కామినేని శ్రీనివాస్ లేదా తపనా చౌదరి
వైజాగ్ నార్త్ - విష్ణుకుమార్ రాజు

# కర్ణాటక సీఎం కీలక వ్యాఖ్యలు

(మొదటిపేజీ తరువాయి)

జాబితాలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఎం.మల్లికార్జున్ ఖర్గే అల్లుడు, ఐదుగురు పిల్లలను కర్ణాటకలో పోటీలో ఉంచుతున్నట్లు తెలిసింది. దీనిపైన సిద్ధరామయ్య మాట్లాడుతూ.. మేము నియోజకవర్గ ప్రజలు సిఫార్సు చేసిన వారికే టిక్కెట్లు ఇచ్చామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కనీసం 20 లోక్‌సభ స్థానాల్లో విజయం సాధిస్తుందని సిద్ధరామయ్య ధీమా వ్యక్తం చేశారు. కర్నాటకలో మొత్తం 28 సీట్లు గెలుస్తామని చెబుతున్న బీజేపీ మాదిరిగా అబద్ధాలు చెప్పబోనని, అది సాధ్యం కాదని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదు హామీలు తప్పకుండా ఎన్నికల్లో పార్టీని గెలిపిస్తాయన్న నమ్మకం తనకు ఉందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఏడాది రూ.36,000 కోట్లు ఖర్చు చేశాం. వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.52,900 కోట్లు కేటాయిస్తాం. బీజేపీలా అబద్ధాలు చెప్పడం లేదు అని సిద్ధరామయ్య అన్నారు.

ఎన్నికల సంఘం ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున

# ప్రింటింగ్ ప్రెస్లు 'నియమావళి' పాటించాలి



**అమలాపురం, మార్చి 24, ఆంధ్ర పత్రిక:** ఎన్నికల ప్రవర్తనా నియమాళి అమలులో ఉన్న నేపథ్యంలో జిల్లాలోని వివిధ రకాల ప్రింటింగ్ ప్రెస్లు, ముద్రణ సంస్థలు కరపత్రాలు, పోస్టర్లు, ఇతర మెటీరియల్ ప్రింటింగ్ విషయంలో నిబంధనలు పాటించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు . ప్రజాప్రాతినిధ్య చట్టం–1951లోని 127ఏ ప్రకారం కరపత్రాలు, పోస్టర్లు ముద్రించి నపుడు సంబంధిత పత్రాలపై ప్రింటర్, పబ్లిషర్ పేర్లు, చిరునామా స్పష్టంగా ఉండాలని పేర్కొన్నారు. వాటిని ముంద్రించిన మూడు రోజుల్లోపు మూడు కాపీలను జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యాలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగుణంగా ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యాలు నడుచు కోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉన్నంత కాలం నియమావళిని తప్పనిసరిగా ఆచరిం చాలన్నారు ఎన్నికల నిర్వహణ అధికారులకు ఎన్నికల ప్రవర్తన నియమావళి, పోలింగ్ ప్రక్రియ సువిధా, సి– విజిల్ యాప్ల పై అవగాహన తప్పని సరిగా ఉండాల న్నారు. సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇతర పోలింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సద్వినియోగం చేసుకోవడంలో నియామక ప్రక్రియ నుంచి ఓటు హక్కును వినియోగించుకునే వరకు వివిధ దశల్లో చేయాల్సిన విధి విధానాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు.

# పేదల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి



**అమలాపురం, మార్చి 24, ఆంధ్ర పత్రిక:** రాష్ట్రం అనాలోచితంగా తీసుకు వచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో పేదలు తమ భూములపై హక్కులు కోల్పోతున్నారని టీడీపీ అమలాపురం పార్లమెంటు ఇన్చార్జ్ హరీష్ బాలయోగి విమర్శించారు. ఈ నేపథ్యంలో ఆత్మనూన్యతా భావంతో ఆత్మహత్య లకు పాల్పడుతున్న పేదల మరణాలకు వైసీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ లోపాలను ఖండిస్తూ ఆయన కార్యాలయం నుంచి ఆదివారం ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని సహజ వనరులను దోచుకుంటున్న ప్రభుత్వం.. పేదల భూములు కూడా కాజేస్తుందన్నారు. కార్పొరేట్లకు దోచుపెట్టే ఇటువంటి కుట్రలను ప్రజలంతా తిప్పి కొట్టాలని కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం తోనే పేదలకు మేలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా ప్రజలంతా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.

# తుంబురు తీర్థంకు విశేష సంఖ్యలో విచ్చేసిన భక్తులు



**తిరుమల, మార్చి 24, ఆంధ్ర పత్రిక:** తుంబూరు తీర్థముక్కోటికి విశేష సంఖ్యలో విచ్చేసే భక్తుల సౌకర్యార్థం టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఆదివారం, సోమవారం ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి సంద్భంగా విశేష సంఖ్యలో భక్తులు శేషాచల అడవుల్లోని తుంబూరుతీర్థ ముక్కోటికి వస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు భక్తులను అనుమతించారు. శ్రీవారి సేవకుల ద్వారా భక్తులకు అన్నప్రసాదం, నీళ్లు, మజ్జిగ పంపిణీకి టీటీడీ ఏర్పాట్లు చేసింది. వైద్య బృందా లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్లు అత్యవసర సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంచారు. భక్తుల భద్రత కొరకు టీటీడీ భద్రత, పోలీస్, ఆటవి సిబ్బంది సేవలందిస్తున్నారు. భక్తులను సోమవారం ఉదయం 5 గంటల నుంచి 11 గంటల వరకు మాత్రమే తుంబురు తీర్థంకు అనుమతిస్తారు. కాగా, ఆదివారం భక్తుల సౌకర్యార్థం టీటీడీ చేసిన ఏర్పాట్లను విజిఓ నందగోపాల్, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీదేవి, వైద్య అధికారి డాక్టర్ కుసుమకుమారి, అన్నప్రసాదం ప్రత్యేకాధికారి జిఎల్ఎన్.శాస్త్రి తదితరులు పర్యవేక్షించారు.

# మండల కేంద్రంలోని మంచినీటి కొరతను తీర్చండి



**కూనవరం, మార్చి 24 (ఆంధ్ర పత్రిక):** కొన్ని రోజులుగా మంచినీరు సరఫరా లేక కూనవరం స్థానిక ప్రజలు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారని వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య అన్నారు.సీపీఎం మండల పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలు కొన్ని రోజులుగా ఇబ్బంది పడుతున్నారని ఉన్నత అధికారులు ద్రుష్టి సారించాలని అన్నారు.గత కలెక్టర్ సుమిత్ కుమార్ కి తెలియ జేయడం జరిగిందని ఇంతలోనే ఆయన బదిలీపై వెళ్లారని అన్నారుకూనవరం, టేకులబోరు ప్రజలు నీళ్ల బిందలతో మోటార్ బండ్లపై,ట్రాక్టర్లతో నీళ్లు తెచ్చుకోవడం తాము చూశామని అన్నారు.పెళ్లిళ్లు, ఫంక్షన్లకు ప్రజలు ఇంకా ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేసారు.ఈ సమస్యకు ప్రత్యేక నిధులు కేటాయించి సమస్య ను పరిష్కరించాలని కోరారు.పక్కనే శబరి, గోదావరి నదులు ఉన్నా మంచి నీటి సమస్యతో ఇబ్బంది పడటం దారుణం అని అన్నారు.రానున్న వేసవి కాలంలో ఈ సమస్య ఇంకా ఉధృతం అవుతుందని, అంతే కాకుండా మండల వ్యాప్తంగా ఎక్కడ నీటి సమస్య ఉంటే అక్కడ సమస్య పరిష్కరానికి అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పాయం సీతారామయ్య, జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, ఎంపీటీసీ జయసుధ, సర్పంచ్ బొగ్గా వెంకమ్మ, శంకర్ తాళ్లూరి శ్రీనివా సరావు, కర్నాటి శ్రీనివాసరావు, పాయం సత్యనారాయణ,బాబు బొర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# జనసేనకి మాజీ మేయర్ సరోజ రాజీనామా!



**కాకినాడ, మార్చి 24 (ఆంధ్ర పత్రిక):** జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాకినాడ నగర మాజీ మేయర్ పోల్సపల్లి సరోజ రాజీనామా చేశారు. జనసేనలో బీసీలకు, కష్టపడే కార్యకర్తలకు అన్యాయం జరుగు తుందంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ సభ్యత్వానికి, రాష్ట్ర కార్యదర్శి పదవికి ఆమె రాజీనామాను జనసేనానికి లేఖ ద్వారా పంపారు. ఆదివారం స్థానికంగా విలేకరులతో సమావేశం నిర్వహించి ఆమె ఆవేదనను వెల్లబుచ్చారు. ఎన్నో కష్టనష్టాలను ఓర్చి జనసేనలో పనిచేశామని అందులో గుర్తింపు మాత్రం లేదన్నారు. జనసేనలో పార్టీ నాయకుడు నాదెండ్ల మనోహర్, ఆయన అనుచర గణం హరిప్రసాద్, చక్రవర్తి, కేకేలతో ఇబ్బందులు అవమానాలు ఎదుర్కొన్నానన్నారు. బీసీలకు ఎనలేని అన్యాయాన్ని జనసేన చేస్తుందని ఇంత జరుగుతున్నా పవన్ కళ్యాణ్ స్పందించకపోవడం దారుణమన్నారు. రాజమండ్రికి చెందిన గంటా స్వరూప భర్తతో పాటు పలువురు నాయకులు మరణించినా వారిలో ధైర్యం కల్పనకు జనసేనాని పట్టించుకోకపోగా వారిని ఓదార్చిన దాఖలాలు కూడా లేవన్నారు. పార్టీ చిన్నాభిన్నం అవ్వడానికి మనోహరే కారణమని ఆయన టీడీపీకి కోవర్టుగా పనిచేస్తున్నాడని చెప్పారు. జనసేన పార్టీలో కేవలం ఇప్పటివరకు ముగ్గురు బీసీలకు మాత్రమే అసెంబ్లీ సీట్లు కేటాయించారన్నారు. వేరే పార్టీలోకి చేరతామా, కాకినాడ రూరల్ నుండి స్వతంత్రంగా పోటీ చేస్తామా అనే కార్యాచరణను త్వరలో తెలియజేస్తామని సరోజ చెప్పారు. జనసేన ఓటమికి అన్ని నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తామని సరోజ, చెరియన్లు తెలిపారు. జనసేన పార్టీ ఒక ప్రైవేట్ కళాశాల వంటిదని అక్కడ కాపు సామాజిక వర్గానికి చెందిన వారికే ప్రాధాన్యత ఇస్తారని, బీసీ, ఇతర కులాల వారికి అవకాశం ఉండదని సరోజ చెప్పారు.

# రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా పాపారావు



**కాకినాడ, మార్చి 24 (ఆంధ్ర పత్రిక):** ఏపీ రహదారులు, భవనాల (ఆర్అండ్బి) శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా చెల్లుబాని పాపారావు నియమితుల య్యారు. శనివారం రాత్రి మంగళగిరిలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ పాపారావుకు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పాపారావు ఒక ప్రకటనను ఆదివారం విడుదల చేశారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగ సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధుల సహాయంతో పరిష్కరించి మన్ననలను పొందుతానని పాపారావు తెలిపారు. ఈ సందర్భంగా పాపారావుకు పలువురు ఉద్యోగులు అభినందనలు తెలిపి సత్కరించారు.

# వైభవంగా దేవుని కోనేరు వద్ద చక్రతీర్థం

**కోరుకొండ, మార్చి 24 (ఆంధ్రపత్రిక):** చారిత్రిక ప్రసిద్ధి గాంచిన కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవాలు పురస్కరించుకుని ఐదవ రోజు ఆదివారం స్వామివారి కోనేరు వద్ద చక్ర తీర్థం ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఆలయంలో యధా విధిగా పూజలు నిర్వహించిన తర్వాత రెండు పల్లకీలలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారు, అనంతపద్మనాభ స్వామి వారు, శ్రీ చక్ర పెరుమాళ్ళు స్వామి వార్లు గిరిప్రదక్షణగా కోనేరు వద్దకు చేరుకు న్నారు. అనంతరం ముఖమండపంలో ఆస్థాన పరిచి విశ్వక్సే నారా ధన, పుణ్యాహ వచనము, పంచామృత అభిషేకములు జరిపి చక్ర తీర్థం నిర్వహించారు. అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారా యణ స్వామి దేవస్థానం డిప్యూటీ కమిషనర్, కోరుకొండ ఫెస్టివల్ ఆఫీసర్ డిఎల్వి రమేష్ బాబు, ఆలయ వంశ పరంపర ధర్మకర్త ఎస్వీ రంగ రాజ బట్టర్ ఆధ్వర్యంలో వేద పండితులు పాణింగపల్లి పవన్ కుమా ర్ ఆచార్యులు మంత్రోచ్ఛరణతో, అర్చక స్వాములు పెద్దింటి చంటి బాబు, పెదపాటి గిరిధర్, నాగాచార్యులు తదితర స్వాముల మంత్రో చ్ఛరణతో ఘనంగా చక్ర తీర్థ కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈకార్యక్రమంలో కోరుకొండ తహసిల్దార్ డి రాజ్యలక్ష్మి, ఎంపీడీవో హేమసుందర్ రావ్, డిప్యూటీ తహసిల్దార్ నరేష్, కర్రి వీర గణేష్, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అడపా నాగమురళి, వైయస్సార్సీపి రాష్ట్ర నాయకులు బొరుసు బద్రి, ఎంపీటీసీ కాళ్ళ వీరబాబు, బొండాడ చందు, కటకం బాబ్జి, వాకా నరసింహారావు, చిక్కిరెడ్డి భాస్కర్, పంచాయితీ కార్యదర్శి వి శ్రీరామ్, సచివాలయ కార్యదర్శి గణపతి,



గరగ శ్రీధర్, కేతినీడి అశోక్, నిడమనూరి చిన్నబాబు, గరగ శ్రీధర్ బాబు, యెజ్జు ఉమాపార్వతీశం తదితరులు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో కోరుకొండ ఎస్సై ఆనంద్ కుమార్ విస్తృత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి విజయవంతంగా తీర్థ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నవరం దేవ స్థానం సిబ్బంది, గ్రామ పోలీసులు, పోలీస్ ఇబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాను క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం..

**రాజమహేంద్రవరం, మార్చి 24 (ఆంధ్ర పత్రిక):** జిల్లాను క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా క్షయ నివారణ అధికారి డా. ఎన్. వసుంధర, పేర్కొన్నారు. ప్రపంచ టీబీ దినోత్సవము పురస్కరించుకొని ఆదివారం స్థానిక రాజమ హేంద్రవరం జిల్లా క్షయ నివారణ కార్యాలయములో క్షయ నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా క్షయ నివారణ అధికారి డా. ఎన్ వసుంధర మాట్లాడుతూ జిల్లాను క్షయ రహిత జిల్లాగా చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తామన్నారు. జిల్లాలో 109 పంచాయతీలు టిబి ముక్త పంచాయతీలుగా ఎన్నికవడం పట్ల హర్షం ప్రకటించి, ఇక ముందు కూడా ఇలానే కొనసాగాలని సూచించారు. జిల్లాలో 2023 సంవత్సరంలో 51,668 టిబి కఫం టెస్టులు జరుగగా 2946 కేసులు నమోదు అయ్యినట్టు తెలియచేశారు. మైకోబాక్టీరియం ట్యూబర్ క్యులోసిస్ బ్యాక్టీరియా వల్ల టి బి వ్యాధి వస్తుందని, ఈ వ్యాధికి సకాలంలో గుర్తించి చికిత్స అందిస్తే ఈ వ్యాధిని నివారించ వచ్చునన్నారు. ప్రజలలో ఈ వ్యాది పట్ల అవగాహన కల్పిస్తున్నామ న్నారు. క్షయవ్యాధి పట్ల ఎటువంటి వివక్ష లేకుండా వ్యాది సోకిన చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ చికిత్స అందిస్తుందని పేర్కొన్నారు. డా.. ట్రైగ్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకు కాలం తో పాటు



మారిన చికిత్స వివరాలు తెలియచేశారు. ఈ సందర్భంగా 12 మంది టిబి రోగులకు డా. ట్రైగ్ పోషకాహార కిట్లను అందచేశారు. ఐ ఎం ఎ సెక్రెటరీ డా. వై.. గురు ప్రసాద్ టిబి వ్యాధిని అంతం చేయాలని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యమానికి ప్రియదర్శిని కాలేజ్ ఆఫ్ నర్సింగ్ మరియు సాయి కాలేజీ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు మరియు అధ్యాపకులు, ఆరోగ్య సిబ్బంది డిఎన్ఎమ్ఓ డా.పి. శ్రీనివాస్, ఎం ఓ టి సి డా. సౌమ్య, ఎన్ టి ఈ పి స్టాఫ్ ఎం. రా జు, వి.ఆచారి, ఎస్.గంగాధర్, కే. చందన్ కుమార్, ఎల్. సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు. నర్సింగ్ కాలేజీ విద్యార్థులకు పోస్టర్ కాంపిటీషన్ మరియు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో విజేతలకు బహుమతులు ఇవ్వడం జరిగింది. 2023 వ



సంవత్సరములో టీబీ విభాగములో అత్యున్నత ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు పురస్కారాలు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్ర మమునకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కే. వెంకటే శ్వరరా వు, జిల్లా క్షయ నివారణ అధికారి డా.ఎన్. వసుంధర, ఐ ఎం ఎ సెక్రెటరీ ద్వర్. వై.. గురు ప్రసాద్, హార్లిక్స్ మేనేజర్ నిత్య నంద్, ఆల్ ఇండియా టిబి అసోసియేషన్ ఎక్జిక్యూటివ్ మెంబర్ డా. ఎం ఎ. ట్రైగ్, కోక – కోల అసిస్టెంట్ మేనేజర్ డి.సతీష్ బాబు, పల్మోనాలజిస్ట్ డా.ఎ.మేరీ వసంత తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి అభ్యర్థులను గెలిపించండి



**మలికిపురం, మార్చ్ 24 ఆంధ్ర పత్రిక:** రాబోయే పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని అమలాపురం పార్లమెంటు టిడిపి అభ్యర్థి గంటి హరీష్ మాథూ ర్ కోరారు. ఆదివారం మలికిపురం మండలం లక్కవరం గ్రామంలో జరిగిన టిడిపి జనసేన బిజెపి పార్టీలఉమ్మడి సమావేశానికి హరీష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఒక ప్రణాళికాబద్ధంగా ఉమ్మడి అభ్యర్థుల విజయానికి అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. పాలక పార్టీ ఎటువంటి అక్రమాలకు పాల్పడిన వెంటనే నాయకులకు తెలియజేయాలని ఆయన కోరారు. రాజోలు అసెంబ్లీ జనసేన అభ్యర్థి దేవా వరప్రసాద్ మాట్లాడుతూ మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు ఐక్యతతో తన విజయానికి పాటుపడాలని కోరారు. సమావేశానికి ఉమ్మడి పార్టీల సమన్వయకర్త గుండు బోగుల పెద్దకాపు అధ్యక్షత వహించారు.

# సమైక్యతతో నడుద్దాం.. ప్రజా ప్రభుత్వాన్ని స్థాపిద్దాం..

- టీడీపీ అమలాపురం పార్లమెంటు అభ్యర్థి హరీష్ బాలయోగి పిలుపు
- రాజోలు నియోజకవర్గంలో టీడీపీ–జనసేన–బీజేపీ విస్తృత స్థాయి సమావేశం



**అమలాపురం, మార్చ్ 24 ఆంధ్ర పత్రిక:** సమైక్యతే టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి తొలి విజయమని తెలుగుదేశం పార్టీ అమలాపురం పార్లమెంటు అభ్యర్థి హరీష్ బాలయోగి స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా 6 గ్యారంటీల మేనిఫెస్టోను ప్రతి ఒక్కరికీ వివరించి, ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడంలో భాగం కావాలని పిలుపునిచ్చారు. రాజోలు జనసేన అభ్యర్థి దేవ వరప్రసాద్ ఆధ్వర్యంలో మూడు పార్టీల విస్తృత స్థాయి సమావేశం మలికిపురం మండలం లక్కవరం గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం ఎన్ని విధాలుగా నష్టపోయిందో ప్రజలందరికీ తెలుసని గుర్తు చేశారు. ఈ దుర్మార్గ ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు అంతా ఏకం కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. టీడీపీ–జనసేన–బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న ప్రజా ప్రభుత్వం తోనే రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని వివరించారు. దీనికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీనియర్ నాయకులు అడబాల యుగేంధర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు చిటిగేల రామ్మోహనరావు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుచ్చిబాబుని గెలిపించుకుంటాం..



**ఐ.పోలవరం, మార్చి 24, ఆంధ్ర పత్రిక:** టిడిపి,జనసేన, బిజెపి కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఆదివారం ఐ.పోలవరం గ్రామం వాకాడివారి మెరకలో తెలుగుదేశం,జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తలు అందరూ కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ముమ్మిడివరం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన,బిజిపి పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు) విచ్చేసినారు.ఈ సమావేశంలో తెలుగుదేశం,జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తలు మాట్లాడుతూ వచ్చే సార్వతిక ఎన్నికల్లో తెలుగుదేశం,జనసేన,బిజిపి పార్టీల నుండి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేయుచున్న దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు)ను అఖండ మెజారిటితో గెలిపించు కుంటామని నాయకులు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు),రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు ని సన్మానించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సాగిరాజు సూరిబాబురాజు,మామిడాల బాబులు,బులి కాసులు,మామిడాల బుజ్జి,కూనపరెడ్డి సత్యనారాయణ,వాకాడి ధనరాజు,ఉద్దిస ధనరాజు,కాకర్లపూడి రాజేష్,పిన్నమరాజు శివరాజు,మద్దింశెట్టి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలోకి కొనసాగుతున్న చేరికలు



**కాట్రేనికోన, మార్చి 24, ఆంధ్రపత్రిక:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ముమ్మిడివరం నియోజక వర్గం తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) ఆధ్వర్యంలో కాట్రేనికోన మండలం బూలవారిపేట, జిల్లెల్లవారిపేట, వేట్లపాలెం, తలారివారిపేట తదితర గ్రామాల నుండి రెండు వందల మంది వైస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి జాయిన్ అయ్యారు. వేట్లపాలెం నుండి కాట్రేనికోన మాజీ సొసైటీ అధ్యక్షులు శీలం సూర్యనారాయణ తన అనుచరులతో తెలుగుదేశం పార్టీలోనికి చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మరియు నరసాపురం నియోజకవర్గ పరిశీలకులు గుత్తుల సాయి, రాష్ట్ర కార్యదర్శి, కాకినాడ సీటి నియోజకవర్గ పరిశీలకులు నాగిడి నాగేశ్వరరావు, కాట్రేనికోన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, దాట్ల పృథ్వీరాజ్, దాట్ల పవన్,కాట్రేనికోన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వెంట్రు సుధీర్, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జిల్లా బి.సి సెల్ అధికార ప్రతినిధి విత్తనాల వెంకటరమణ, గెద్దనపల్లి సర్పంచ్ దంతులూరి సీతారామకృష్ణంరాజు, చెయ్యేరు సర్పంచ్ చెల్లి సురేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల కృష్ణ, రాష్ట్ర ఎస్.సి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్తాల ప్రసాద్, జంగా శ్రీనివాసరావు,జనసేన వీరమహిళ ఓగూరి భాగ్యశ్రీ, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు మాదే యోగీశ్వరి, ఓగూరి నూతన్ బాబు, మాజీ ఎంపీటీసి నేలపాటి చెంచలరావు, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు కాశి నరేష్ బాబు, బండారు యేసు, విత్తనాల నాగ శ్రీనివాసరావు (బుజ్జి), కమజు లక్ష్మిరమణారావు, కడలి వెంకట సత్యనారాయణ, మండల ఎస్.సి సెల్ అధ్యక్షులు జొన్నాడ రాజారావు, వాసంశెట్టి రాజేశ్వరరావు, గుబ్బల చంద్రరావు, గెద్దాడి శ్రీను, రవివర్మ, ఈదరపల్లి కాశీరాజు, కొండేటి చినబాబు, కాండ్రేగుల సత్యప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీవారి పార్వే టోత్సవం



**సోమల, మార్చి 24,ఆంధ్ర పత్రిక:** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని సోమల మండలం లో ని ఆవుల పల్లి గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ వారి పార్వే టోత్సవంను, ఉభయ దారులు గాపెద్ద ఉప్పర పల్లి కమ్మ వంశస్తులతో. టి.టి.డి. ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ క్రమంలో ఉదయం స్వామి వారికి అభిషేకాలు ,హోమాలు,శ్రీవారిగాత్ర గానం ,పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజే శారు. అనంతరం మధ్యాహ్నం భక్తులు కు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ రాహుల్ ,అర్చకులు గోపి ఆచార్యలు ,గురుమూర్తి భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కంబాల శ్రీనివాసరావుచే

# దాడి చిత్రం పోస్టల్ ఆవిష్కరణ



**గోకవరం, మార్చి 24 (ఆంధ్రపత్రిక) :** గోకవరం మండల కేంద్రం తంటికొండ రోడ్డులో లేఅవుట్ ప్రాంగణంలో ఆదివారం దాడి చిత్రం పోస్టర్ ను విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన వ్యవస్థాపక అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు టిడిపి నాయకులు దాసరి తమన్నదొరతో కలిసి ఆవిష్కరిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ, ముందుగా దాడి చిత్రం పోస్టర్ ను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దాసరి తమ్మన్న దొరతో కలిసి ఆవిష్కరణ చేసినట్లు, అంతేకాకుండా ఇప్పుడున్న రాజకీయ పరిస్థితులపైన, హిందూ మతం మీద జరిగిన దాడులు, జరుగుతున్న దాడులు, జరగబోయే దాడులు, హిందువుల దీన స్థితి మీద చిత్ర నిర్మాణం చేశామన్నారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు మిగిలాయని, అది అవ్వగానే చిత్ర టీజర్, ట్రైలర్ ను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేతుల మీదగా విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్య క్రమంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, వల్లూరి జగన్నాధరావు శర్మ, ఉంగరాల ఆది విష్ణు, దాసరి తరుణ్, కట్టా కళ్యాణ్, జనసేన టౌన్ కన్వీనర్ పదిలం మురళి, జనసేన మండల రైతు కమిటీ అధ్యక్షుడు ప్రగడ ప్రభ, జనసేన మండల యూత్ కన్వీనర్ మిరియాల గాంధీ, జనసేన మండల ప్రధాన కార్యదర్శి చల్లపల్లి దుర్గాప్రసాద్, గోకవరం టౌన్ యూత్ అధ్యక్షులు దోసపాటి సుబ్బారావు,ఎస్సీ సెల్ టౌన్ కన్వీనర్ నేతల నరేంద్ర, మండల ఉపాధ్యక్షులు గవిని దుర్గాప్రసాద్, ఉంగరాల శివాజీ, అలమండ శివాజీ, సుంకర శివ, కన్నబాబు దేవీపట్నం మండల ప్రెసిడెంట్ చారపు రాయుడు, కలిగిన నాగు, నాగవరపు చందు, దోసపాటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# మోహినీ అవతారంలో శ్రీ అలఘునాథుడు



**గూడూరు,మార్చి 24, ఆంధ్ర పత్రిక:** గూడూరు పట్టణంలోని శ్రీ అళఘునాథ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్స వాలు వైభవంగా సాగుతున్నాయి. మోహిని అవతారం లో స్వామివారు దర్శనమిచ్చారు. మాడ వీధి ఉత్సవం నిర్వహించారు. లక్ష్మీ జయంతి సందర్భంగా మహిళలచే సామూ హిక కుంకుమ పూజ వైభవంగా జరిగాయి. భక్తులు పూజా కార్యక్ర మాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉభయ కర్తలుగా బట్ట శ్రీనివాసులు ధర్మపత్ని కృష్ణమ్మ కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## టిడిపి అధినేత చంద్రబాబును కలిసిన తుగ్గలి నాగేంద్ర



**పత్తికొండ ,మార్చి 24,(ఆంధ్ర పత్రిక) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడును పత్తికొండ నియోజకవర్గం బీసీ నాయకులు తుగ్గలి నాగేంద్ర శనివా రం కలిసి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి గురించి వివరించారు. కర్నూలు జిల్లా పత్తికొండ నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ బలంగా వుందని అధిష్టానానికి వివరించారని కార్యకర్తలు తెలిపారు. పత్తికొండ నియోజకవర్గంలో టిడిపి కార్య కర్తలు, తెలుగుదేశం పార్టీ పరిస్థితి, గురించి బాబుకు. వివరిం చినట్లు సమాచారం. రాష్ట్ర అభివృద్ధి ,సంక్షేమమున దృష్టిలో పెట్టు కొని కార్యకర్తలు ,నాయకులు మనస్పర్ధలు విడిచిపెట్టి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని ఎన్నికల్లో గెలిపించాల్సిందిగా పార్టీ జాతీయ నాయ కులు చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు కార్యకర్తలు చెప్పారు.

# కనకవీడులో ఉచిత వైద్య శిబిరం



**నందవరం, మార్చి 24(ఆంధ్ర పత్రిక):** ఆదోని మధు హాస్పిటల్ నిర్వాహకులు నందవరం మండలం కనకవీడు గ్రామంలో ఉచిత వైద్య శిబి రాన్ని నిర్వహించారు. వైద్య నిపుణులు శిబిరానికి వచ్చిన పేషెంట్లకు గుండె పరీక్షలు, కీళ్ల పరీక్షలు, షుగర్, బీపీ, వివిధ రకాల రక్త పరీక్షలు చేయడం జరిగింది. ప్రజలకు సేవ చేయాలని దృక్పథంతో మధు హాస్పిటల్ ద్వారా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు డాక్టర్.కె అరుణ,డాక్టర్. దేవన గౌడ్.. తెలిపారు. వైద్య శిబిరానికి 125 పైగా పేషెంట్లు వచ్చి వైద్య సేవలను వినియోగించుకున్నారని వైద్యులు తెలిపారు.ఉచిత వైద్య శిబిరం ద్వారా వైద్య సేవలు అందించిన మధు హాస్పటల్ సిబ్బందికి రోగులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

# క్షయ వ్యాధి నిర్మూలనే ధ్యేయం



**సోమల,మార్చి 24,ఆంధ్రపత్రిక:** సోమల మండలంలోని ప్రభుత్వ వైద్యశాల డా.ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా బస్ స్టాండ్ నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలన కుప్రభుత్వం అనేక సంస్కరణలు చేపట్టారు.ఈ క్రమంలో వ్యాధి బారిన పడిన వారికి ఉచితం గా మందుల ను అందజేస్తుందని తెలిపారు. క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నప్పుడు సమీపంలో ని ప్రభుత్వ వైద్యశాల లోని వైద్యులు ను సంప్రదించాలని కోరారు.వైద్యసిబ్బంది కూడా తమ పరిధిలోని వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి తగిన వైద్యసేవలు అందించాలని సూచించారు.అనంతరం వైద్యసిబ్బంది క్షయ వ్యాధి గురించి ర్యాలీ లో ప్రజలు కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది ,ఏ.ఎన్. ఎం.లు ,ఆశ ,సి.హెచ్.ఓ. అంగన్వాడీ టీచర్స్,పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులకు మృతుల ఉసిరి తప్పదు



**ఎమ్మిగనూరు. మార్చి 24 (ఆంధ్ర పత్రిక):** కడప జిల్లాలో ఒట్టి మిట్టా మం డలం మాధవరం గ్రామానికి చెందిన చేనేతల భూమిని కబ్జాకు గురైన వైసి పి నాయకులు వల్ల మనస్థాపానికి గురై ఒకే కుటుంబంలో ముగ్గురు వ్యక్తు లు ఆత్మహత్యకు గురై మృతికి కారకులైన వైసిపి నాయకులకు ఉసిరి తప్పదని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బివి. జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నివాసం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ సొంత భూమిని రెవెన్యూ రికార్డుల్లో తారుమారు చేసి అక్రమంగా కబ్జా చేసిన వైసిపి నాయకులతో పోరాటాలు చేసే స్తోమత లేక పోవడంతో బిసి చేనేత కుటుంబంలో ముగ్గురు నిండుప్రాణం బలి తీసుకున్న సంఘటన చోటు చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత జిల్లాలో జరిగిన ఘటనపై జగన్ తక్షణం స్పందించాలని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి సొంత జిల్లాలోని ప్రజలకు రక్షణ లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్ర ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నార్థకం గా మారిందన్నారు. ఆత్మహత్య సంఘటన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దుస్తులు పంపిణీ



**గూడూరు, మార్చి 24, ఆంధ్ర పత్రిక:** గూడూరు పట్టణంలోని డి. ఎన్ .అర్ కమ్యూనిటీ హాల్ నందు రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో 30 మందికి చీరలు, పంచెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు సనత్ రెడ్డి మాట్లా డుతూ నైతిక పుట్టినరోజు పురస్కరించు కొని వారి తల్లిదండ్రులు అమెరికాలో ఉన్నప్ప టికీ వెస్ట్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు గత మూడు సంవత్సరాలు నుండి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న వారిని అభినందిస్తున్నానని అన్నారు. క్లబ్ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధనంజయ రెడ్డి, రాఘవరెడ్డి సుబ్రహ్మణ్యం, తాళ్లూరి శ్రీనివాసులు, సేగు శ్రీనివాసులు, సిద్ధారెడ్డి, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టల ఆదివారం పండుగ



**గూడూరు,మార్చి 24 , ఆంధ్ర పత్రిక:** ఏసుప్రభు రాకను ఆనందంగా జరుపుకునే మట్టల ఆదివారం సందర్భంగా గూడూరు పట్టణంలో క్రిస్టియన్లు ఏసు ప్రభు గీతాలను ఆలపిస్తూ ప్రదర్శన నిర్వహించారు. గూడూరు పట్టణంలోని ఎస్. ఎ.ఎల్.సి .చర్చి నుండి మట్టల ఆదివారం సందర్భంగా క్రిస్టియన్లు ఏసుప్రభు గీతాలు ఆలపిస్తూ పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. చర్చి పాస్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభువు రాకను స్వాగతిస్తూ మట్టల ఆదివారం జరుపుకుంటున్నామని ప్రభువు దీవెనలతో సమస్త ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

# 29 తేదిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ రాక

**- వైసిపి జిల్లా కో ఆర్డినేటర్ స్థల పరిశీలన**

**- వీవర్స్ గ్రాండ్‌లో మేము సిద్ధం బహింగ సభ ఏర్పాటు**



**ఎమ్మిగనూరు, మార్చి 24 (ఆంధ్ర పత్రిక):** పట్టణంలో జరుగునున్న మేము సిద్ధం బహింగ సభ కార్యక్రమానికి ఈనెల 29 తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి రానున్నారని వైసిపి జిల్లా కో ఆర్డినేటర్ రామ సుబ్బారెడ్డి. ఎమ్మెల్సీ ముదుసూదన్ పేర్కొ న్నారు. ఆదివారం పట్టణంలోని వీవర్స్ గ్రాండ్ మేము సిద్ధం బహింగ సభకు వైసిపి జిల్లా కో ఆర్డినేటర్ రామ సుబ్బారెడ్డి. ఎమ్మెల్సీ ముదుసూదన్. స్థానిక ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి. ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక. ఎంపి అభ్యర్థి బివై రామయ్య. ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి స్థల పరిశీలన చేశారు. 29 తేదిన వీవర్స్ కాలనీ గ్రౌండ్ లో వైసిపి తలపెట్టిన మేము సిద్ధం బహింగ సభ కు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా కో ఆర్డినేటర్ మాట్లాడుతూ ఇటీవల నాలుగు ప్రాంతాల్లో తలపెట్టిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన "సిద్ధం" సభల కు ప్రజల బారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేశారన్నారు.అదే ఉత్సాహంతో ముఖ్యమంత్రి బస్సు యాత్ర ప్రారంభిస్తున్నారు. ఈనెల 29న ఎమ్మిగనూరులో ఉంటుందన్నారు.అలాగే ప్రజలతో మాట్లాడతారన్నారు. ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన సంక్షేమం,అభివృద్ధిని వివరించడమే కాకుండా ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తారన్నారు. మేమంతా సిద్ధం సభను పార్టీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ సమ న్వయకర్తలు, పార్టీ ప్రజాప్రతినిధులు, పరిశీలకులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు కలిసికట్టుగా విజయ వంతం చేయాల న్నారు. రాయలసీమ ప్రాంతంలో వైయస్సార్సీపి బలంగా ఉందని, వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.అనైతిక పొత్తు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఏనాడు ఒంట రిగా పోటీ చేయలేదని గుర్తు చేశారు.14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేశానని చెప్పుకునే చంద్రబాబు.. జగన్‌ను చూసి భయపడి అనైతిక పొత్తు పెట్టుకున్నా రన్నారు. ఈ పొత్తును ప్రజలు నమ్మబోర న్నారు.ఒక్క శాతం ఓట్లు లేని వారితో, ఒక్క సీటు కూడా గెలవలేని వారితో పొత్తు పెట్టుకోవడం టీడీపీ దిగజారుడు రాజకీయానికి నిదర్శనమన్నారు. గతంలో మోదీని తీవ్రంగా విమర్శించి ఇప్పుడు పొత్తు పెట్టుకున్నాడు మరో సారి ఘోరంగా ఓడిపోవడం ఖాయమన్నారు. అందితే జుట్టు అంద కుంటే కాళ్లు పట్టుకోవడం చంద్రబాబుకే చెల్లుబాటు అన్నారు. కర్నూలు జిల్లాలో మరోసారి 2019 సంవత్సరం ఎన్ని కల ఫలితాలే పునరావృతం అవుతాయన్నారు.రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్సీపీ ప్రభు త్వమే వస్తుంద న్నారు. ఇప్పటికే కర్నూలును న్యాయ రాజ దానిగా ప్రకటించామ న్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనుమతుల్లో కొంత జాప్యం జరిగిందన్నారు.ఇప్పటికే మానవ హక్కుల కమిషన్, లోకాయుక్త,వక్ఫ్‌బోర్డు ట్రిబ్యునల్ ఏర్పాటయ్యా యన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. జగన్నాథగట్టు వద్ద రూ.1000 కోట్లతో న్యాయ విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన చేశారన్నారు. కర్నూలును న్యాయరాజధానిగా కొనసాగిస్తామన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఉన్నత వర్గాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారందరికీ ఈ ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలిచిందన్నారు.ఎన్నికలకు మరింత సమయం ఉందని, అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బుట్టా శివనీలకంఠ. బుట్టా ప్రతుల్. బుట్టా నాగరాజు. వైసీపీ పట్టణ అధ్యక్షులు,బుట్టా రంగయ్య. జిల్లా వక్ఫ్‌బోర్డు ఉపాధ్యక్షులు రియాజ్,కౌన్సిలర్లు బజారి, శివప్రసాద్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### ముత్తుముల సమక్షంలో

## ఎంపీటీసీ సభ్యుని జన్మదిన వేడుకలు



**బేస్తవారిపేట, మార్చి 24(ఆంధ్రపత్రిక):** గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో బేస్తవారిపేట మండలం జేబీకే పురం గ్రామ ఎంపీటీసీ సభ్యుడు పూనూరు భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా అశోక్ రెడ్డి కేక్ కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు బేస్తవారిపేట మండల అధ్యక్షుడు సో రెడ్డి మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

### బోయకొండ గంగమ్మ ఆలయంలో

# అమ్మవారి సంకీర్తనలు



**చౌడేపల్లి,మార్చి24(ఆంధ్రపత్రిక) :** చిత్తూరు జిల్లా,చౌడేపల్లి మండలము,దిగువపల్లి పంచాయతీలో వెలసిన శ్రీబోయకొండ గంగమ్మ దేవస్థానం నందు ఆదివారం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ నాగరాజ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకీర్తన సంగీత అకాడమీ,వేదగిరి సుహాసిని బృందం,హైదరాబాదు వారిచే శ్రీఅమ్మవారి సంకీర్తనలు ఆలపించారు.వేదగిరి సుహాసిని గానం భక్తులను రంజింపజేసిందన్నారు.వారికి శ్రీఅమ్మవారి దర్శన భాగ్యం కల్పించి,సత్కరించి తీర్థ ప్రసాదములు అందజేశారు.ఈ సందర్భంగా నాగరాజ రెడ్డి మాట్లాడుతూ బోయకొండ గంగమ్మను దర్శించుకోవడానికి దేశం నలుమూలల నుండి భక్తులు తరలివస్తుంటారని,వారికి సులభంగా అమ్మవారి దర్శనభాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేస్తున్నామన్నారు. బోయకొండ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు జి.భారతి,దేవస్థాన కార్యనిర్వహణాధికారి,అర్చకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మారుతి ఆసుపత్రి వైద్య శిబిరానికి విశేష స్పందన



**బంగారుపాళ్యం-మార్చి 24(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం తంబుగానిపల్లి, కొత్త వెంకటాపురం గ్రామాలకు చెందిన యువత ఆధ్వర్యంలో తిరుపతికి చెందిన మారుతి హాస్పిటల్ వారిచే ఉచిత ఆర్థోపెటిక్ వైద్య శిబిరం ఆదివారం తంబుగానిపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం ఇ.నరసింహాలు నాయుడు,ఇ.లోకనాథం నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు.మండలంలోని అనారోగ్యంతో ఉన్న ప్రజలు వచ్చి వైద్యులు వద్ద పరీక్షించుకోవడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో సుమారు 250 మందికి పైన రోగులు వైద్యం చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇ.పూణీత్, ఇ.మోతిలాల్, ఇ.కార్తీక్, సి.అరుణ్ కుమార్,ఎర్రండ్లపల్లి లక్ష్మిపతినాయుడు,మారుతి వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చలి వేంద్రం ప్రారంభం




**గూడూరు,మార్చి 24 , ఆంధ్ర పత్రిక:** వేసవికాలంలో చలివేంద్రాలు ప్రజలకు దాహార్తి తీర్చే కేంద్రాలుగా ఉపయోగ పడతాయని డాక్టర్ రోహిణి పేర్కొన్నారు.ఆదివారం గూడూరు పట్టణం లోని ఐ.సి. ఎస్ రోడ్డు లోని కూరగాయల మార్కెట్ పక్కన ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో కొండూరు సుబ్రమణ్యం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో చలి వేంద్రన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టరు రోహిణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణ పరిధిలో పలు ప్రాంతాల్లో అనేక స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం సాంప్రదాయం గా కొనసాగుతుంది.ఈ క్రమంలో ప్రగతి సేవా సంస్థ ముందుకు వచ్చి గూడూరు పట్టణంలోని ఐ.సి. ఎస్ రోడ్డులో చలి వేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కడి వేటి చంద్ర శేఖర్, సెక్రటరీ చంద్ర శేఖర్, ట్రెజరర్ శ్రీనివాసులు, విజయ్, హరిబాబు, రవీంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### బడుగు బలహీన వర్గాలను బలి తీసుకోవడమేనా,

## సామాజిక న్యాయమంటే జగన్ రెడ్డీ



**బేస్తవారిపేట, మార్చి 24(ఆంధ్ర పత్రిక):** బేస్తవారిపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యా లయం నందు చేనేత కార్మికుల మరణాల గురించి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పట్టిం చుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ ముప్పూరి రాము మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలనలో బడుగు, బలహీన వర్గాల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ లేదన్న విషయం రాజంపేట గ్రామంలో చేనేత కుటుంబం బలవన్మరణంతో మరోసారి రుజువైందని టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ మూపూరి రాము జగన్ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి భూ అక్రమణలకు బీసీ చేనేత కుటుం బం బలన్మరణం పొందటం చాలా బాధాకరమని, రోజు రోజుకు జగన్ రెడ్డి అనుచరుల అరాచకాలు శృతి మించుతున్నాయన్నారు. చేనేత కుటుంబం బలవన్మరణానికి ఏం సమాధానం చెప్తావ్ జగన్ రెడ్డీ? ఇదేనా నువ్వు చెబుతున్న సామాజిక న్యాయమా అని, ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో చేనేత కుటుంబం ఆత్మహత్యకు జగన్ రెడ్డిదే బాధ్యత అని, వైసీపీ నేతల భూ కబ్జాలకు నిండు కుటుంబం బలైందని, రాజంపేట నియోజక వర్గం, ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాల సుబ్బారావు, భార్య పద్మావతి, చిన్న కుమార్తె వినయ ఆత్మహత్యకు పాల్పడటం చాలా బాధాకరమన్నారు. జగన్ రెడ్డి సొంత జిల్లాలోనే పేదల భూములు లాగేసుకుంటున్నారంటే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చునన్నారు. వ్యవస్థల ను చేతుల్లోకి తీసుకుని రికార్డులు తారుమారు చేసి, వైసీపీ నేతల వేధింపులను ఆ కుటుంబం తట్టుకోలేక సొంత భూమిని కోల్పోయాం, ప్రభుత్వం న్యాయం చేయదనే ఆవేదనతో పాల సుబ్బారావు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిందని బడుగు, బలహీన వర్గాలంటే జగన్ రెడ్డికి చిన్నచూపు అని జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి టార్గెట్ చేసి మరీ బీసీలను వేధిస్తున్నాడన్నారు. బీసీల ఆస్తులు దిగ మింగి వారిని బలితీసుకోవడం జగన్ రెడ్డికి అలవాటుగా మారిందన్నారు. కొన్నాళ్ల క్రితం జగన్ సొంత జిల్లా కడపలో నందం సుబ్బయ్య అనే పద్మశాలీ నేతను అత్యంత దారుణంగా చంపేశారు. నేటికీ నింది తులపై చర్యల్లేవు. ఈ సంఘటన మరువక ముందే ఇప్పుడు మరో దారుణానికి ఒడిగట్టారు. జగన్ రెడ్డి చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో బడుగు, బలహీనవర్గాలు జగన్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఇకనైనా బీసీలపై దమనకాండ ఆపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**హిందూపురం,మార్చి 24 (ఆంధ్ర పత్రిక):** పట్టణంలోని సప్తగిరి డిగ్రీ కళాశాలలో ఆదివారం 2005 - 10 సంవత్సరాలకు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్ శివ శంకర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో దాదాపు 50 మంది వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన విద్యార్థిని, విద్యార్థులు మాట్లాడుతూ తాము కళాశాలలో చదువుకునే రోజులలో అధ్యాపకులు ఎంతో ఆప్యాయంగా తమకు తమకు విద్యాబుద్ధులు బోధించినందున తాము ప్రస్తుతం ఉద్యోగాలలో స్థిరపడి జీవితాలు కొనసాగిస్తున్నామన్నారు. ఇంకా తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి శివశంకర్ రెడ్డి, ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపాల్ మంజునాథ్, ఎంబీఏ నారాయణరెడ్డి ,ఏవో గంగిరెడ్డి ఇతర అధ్యాపకులు ప్రకాష్ రెడ్డి ,ఉపేంద్ర ,శేఖర్ పార్థసారథి, కేశవరెడ్డి ,రమేష్, ఉపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి కిష్టప్ప ,గోపీనాథ్ రావు, తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం విద్యార్థులు అధ్యాపకులందరినీ శాలువాలతో ఘనంగా సన్మానించారు.

### వారిధి చారిటబుల్ ట్రస్ట్ అద్వర్యంలో

## సిద్దు కుటుంబానికి ఆర్థిక సాయం



**హిందూపురం, మార్చి 24 (ఆంధ్ర పత్రిక) :** ఈనాడు విలేకరి సిద్దు అకాల మరణం చెందా రన్న విషయం తెలుసుకున్న వారిది చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారధి చారిటబుల్ ట్రస్టు సభ్యులు రిపోర్టర్ సిద్దు కుటుంబ సభ్యులకు రూ. 10వేల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో నిమ్మకాయల రాము, డి ఆర్ జి శ్రీకాంత్, రాకేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై దాడి

**-18 మంది అరెస్ట్ , రూ.68,300లు స్వాధీనం..**



**హిందూపురం, డిసెంబర్ 10 (ఆంధ్ర పత్రిక):** హిందూపురం రూరల్ మండలంలోని మలుగూరు గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పేకాట స్థావరంపై స్పెషల్ బ్రాంచ్ పోలీసులు దాడులు చేసి 18 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.68,300లు స్వాధినం చేసుకు న్నట్లు రూరల్ సీఐ శ్రీనివాసులు తెలిపారు.

# గొంప క్రిష్ణకు మద్దతుగా పది వేల మంది సమావేశం



ఎస్ కోట /కొత్తవలస మార్చి 24 (ఆంధ్రపత్రిక): టీడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ కు మద్దతుగా శృంగ వరపుకోట తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సమారు పది వేల మంది సమావేశం ఏర్పాటు చేశారు,ఆదివారం సాయంత్రం 4గంటలకు సుమారు పది వేలు మంది అభిమానులుతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం ఈ సమావేశంలో గొంప క్రిష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ ఆపత్కాలంలో ఉన్నప్పుడే తను ఎస్ కోట రావడం జరిగిందనీ ,తానేమీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వచ్చి కోట్లు గడించలేదనీ, పెత్తనాలు చేయలేదు ఎవర్నీ వేధించలేదన్నారు, కష్టంలో ఉన్నప్పుడు వచ్చాను ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడి మనసు తెలుసుకుని నడుచుకున్నాననీ, మీ అందరి కష్టాన్ని నేను పంచుకున్నాను..నేను మీరు తయారు చేసిన నాయకుడిని.. మీరు నడిపిం చిన నాయకుడిని.. మీరు నాతో ఉన్నందుకే ఇంత వరకు రాగలిగానని, అందుకే చివరి వరకు మీతోనే ఉంటాను నేను మీతో, మీరు నాతో మనం శృంగవరపుకోటతో అనే నినాదంతో వెళ్దాం అని అన్నారు. నాకు పార్టీ మోసం చేసిందని నేను అనుకోవడం లేదు.. కానీ పార్టీ నియోజకవర్గంలో కష్టపడుతున్న మమ్మల్ని సంప్రదించకుండా నిర్ణయం తీసికోంది అని మండిపడ్డారు.టికెట్ కోసం లాబీయింగులు చేసి.. సెంటిమెంట్, ఎమోషన్, బ్లాక్ మెయిల్స్ చేయాల్సి వస్తుందని నేను ఏ నాడూ అనుకోలేదన్నారు, నేను అవేమీ నమ్ముకోలేదు.. అంత వరకు దిగజారలేదన్నారు.నాకు తెలిసిన రాజకీయం కేవలం ప్రజలకు సేవ చేయడం.. కార్యకర్తకు కష్టం వస్తే తోడుగా ఉండడం నాయకుడికి కష్టం కలిగితే అండగా నిలవడం మాత్రమే అని అన్నారు.గత కొన్ని సంవత్సరాల నుండి రూ. కోట్లు ఖర్చు చేశాను.. ప్రతి పైసా నేను కష్టపడి సంపాదించినా డబ్బు మాత్రమే.అది కూడా సక్రమంగా టాక్స్ కట్టిన డబ్బులు అని అన్నారు.కార్యకర్తల కోసం, ప్రజల కోసం ఈ జిల్లాలో నా లాగా ఖర్చు చేసిన నాయకుడు ఎవరైనా ఉంటారా టీడిపి నీ ప్రశ్నించారు, నారా లోకేష్ మంగళగిరిలో చేసిన ప్రతీ కార్యక్రమం నేను ఇక్కడ అమలు చేశానన్నారు, ప్రతి కార్యక్రమం తోపుడు బండ్లు,లైబ్రరీస్ పుస్తకాలూ, ఇస్త్రీ పెట్లు న సొంత నిధులతో వెచ్చించనవి అని అన్నారు. పిల్లలు కోసం పరీక్షా సామాగ్రి(సుమారు 8వేలు %రాజ% విద్యార్థులకు), రైతులుకు స్ప్రేయింగ్ మెషిన్స్(3వందల),సేఫ్టీ కిట్లు(3వేలు) యువత కోసం విద్య సంకల్పం పేరు మీద ఎస్ ఐ, కాన్స్టేబుల్ డి ఎస్ సి పరీక్షలకు పుస్తకాలు, మహిళలకు కుట్టు మెషిన్, బీటీషన్ కోర్సులు ద్వారా స్వయం ఉపాధి ఇలా అన్ని వర్గాలకు నాకు తోచినంత సాయం అందించానుమ్నారు. నా జీవితం మొత్తం దారపోయాడానికి సిద్ధంగా ఉన్నాననీ తెలిపారు, మన నియోజకవర్గం ఎలా అభివృద్ధి చేయాలనే లక్ష్యం పెట్టుకున్నాననీ రాబోయే అయిదేళ్ళు.. ఏం చేయాలి ఎలా చేయాలి...?? ఎన్ని పరిశ్రమలు తేవాలి.., ఎంత మందికి ఉద్యోగాలు ఇవ్వాలి...?? ఎన్ని రోడ్లు వేయాలి..? అనే లెక్కలు మాత్రమే వేసుకున్నాను.అమెరికా నుండి ఒక పాతికేళ్ల ప్రణాళికతో అడుగు పెట్టానన్నారు,అంత ఈజీగా వదిలిపెట్టననీ అనుకున్నది చేసి తీరతానన్నారు,మన గ్రామాలు దేశంలో ఆదర్శ గ్రామాలుగా మారాలి.. మన రైతులు లాభసాటి సాగు చేయాలి,మన యువత అత్యున్నత కొలువులో ఉండాలి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో లగుడు రవికుమార్(జామి మండల పార్టీ అధ్యక్షులు),గొంప వెంకటరావు(వేపాడ మండల పార్టీ అధ్యక్షులు),గోరపల్లి రాము(కొత్తవలస మండల పార్టీ అధక్షులు),గుమ్మడి భారతి(నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు),ఇప్పాక త్రివేణి(జామి మేజర్ పంచాయతి మాజీ సర్పంచ్),రాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు),రెడ్డి పైడి బాబు (జామి మాజీ మండల పార్టీ అధ్యక్షులు), జుత్తాడ రామసత్యం (శృంగవరపుకోట మండల పార్టీ సెక్రటరీ), ఆదారి రమేష్ (ఎస్.కోట టౌన్ చీఫ్ సెక్రటరీ),మాదిబోయిన మంగరాజు (ఎస్.కోట టౌన్ టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు), కోరుకొండ శ్రీను(వాసి మాజీ సర్పంచ్),గనివాడ సన్యాసి నాయుడు (విన్యకాపల్లి సర్పంచ్),ఇందుకూరి శ్రీనిరాజు(రాజిపేట సీనియర్ నాయుకులు),మతల ఎర్రినాయుడు (మాజీ ఎంపీటీసీ -పెదకండేపల్లి), అప్పలసత్యం (మాజీ సర్పంచ్ -రేవళ్లపాళెం), కోరుకొండ శ్రీనివాస్ రావు(వాసి మాజీ సర్పంచ్), సత్యనారాయణ(ధర్మవరం),కిలపర్తి హరి(ఐటీడీపీ అధ్యక్షులు-ఎస్ .కోట),అప్పలనాయుడు(కొట్యాడ సీనియర్ నాయుకులు), కిలపర్తి హరి(ఐటీడీపీ అధ్యక్షులు-ఎస్.కోట), వెంకటరమణ (సంతగవిరమ్మపేట), బంగారునాయుడు (సీతమ్మపేట సీనియర్ నాయుకులు),బొబ్బిలి అప్పారావు(గ్రామ పార్టీ అధ్యక్షులు-కృష్ణాపురం)త్రినాద్(గ్రామ పార్టీ ప్రెసిడెంట్-మామిడిపల్లి),గోరుపోటు వెంకటరమణ (మాజీ ఎంపీటీసీ -సోంపురం), సత్యనారాయణ (ధర్మవరం), కిలపర్తి హరి(ఐటీడీపీ అధ్యక్షులు-ఎస్ .కోట),సిరికి రమణ (ఆతవ మాజీ .సర్పంచ),మంచిన అప్పలసూరి (మాజీ సర్పంచ్ ఆకుల సీతంపేట),కొట్టన అర్జున రావు (మాజీ వైస్ ప్రెసిడెంట్ వీలుపర్తి) ,సేనాపతి గణేష్ (ఐ టి డి పి వేపాద మండల ప్రెసిడెంట్),అక్కు నాయుడు,మోపాడా అప్పారావు ఐదు మండలాల గొంప క్రిష్ణ అభిమానులు, పాల్గొన్నారు.

## ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టులను ఖండించండి!

### కేజ్రీవాల్, హేమంత్ సోరెన్, మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్ మరియు ఇతర ప్రతిపక్ష నాయకులను తక్షణమే విడుదల చేయాలి: డి హరినాథ్



ఎ. కొండూరు మార్చి 24 (ఆంధ్రపత్రిక): ఎక్సైజ్ కుంభకోణంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్టు చేయడాన్ని సీపీఐఎంఎల్ లిబరేషన్ తీవ్రంగా ఖండిస్తోందని,ఇది మోడీ పాలన యొక్క హద్దులేని ఎమర్జెన్సీకి మరియు దేశంలో ప్రతిపక్షాలను మరియు ప్రజాస్వామ్య గొంతులను అణిచి వేసే కుట్రకు సూచిస్తోందని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు డి హరినాథ్ తెలియజేశారు. ఆదివారం ఆంధ్ర పత్రిక విలేకరితో మాట్లాడుతూ జారండ్‌కు చెందిన హేమంత్ సోరెన్ తర్వాత, అరవింద్ కేజ్రీవాల్, రాజకీయ ప్రేరేపిత ఆరోపణలతో అరెస్టయ్యాడు, అవి నిరూపించబడలేదు. ఢిల్లీలో, ఇతర ప్రముఖ ఆమ్ ఆద్మీ పార్టీ (ఎఎపీ) నాయకులు - ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా మరియు పార్లమెంటు సభ్యుడు సంజయ్ సింగ్ అదే ఆరోపణతో ఇటీవలి కాలంలో అరెస్టయ్యారనిహరినాథ్ అన్నారు. , వారిలో ఎవరూ బెయిల్ పొందలేదు మరియు ఛార్జిషీట్ లేదా విచారణ కనుచూపు మేరలో లేనప్పటికీ జైలులోనే ఉన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన 2014 నుంచి ఈడీ సంబంధిత కేసుల్లో దాదాపు 95 శాతం ప్రతిపక్ష నేతలపైనే ఉన్నాయని హరినాథ్ తెలిపారు .గత కొన్ని సంవత్సరాలుగా, భారతీయ జనతా పార్టీ (బిజెపి) నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రతిపక్ష నాయకులను వేధించడానికి మరియు భయపెట్టడానికి ఈడి మరియు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) వంటి ఫెడరల్ ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తున్నారని హరినాథ్ ఆరోపించారు..

## వ్యవస్థలను నిలబెట్టేది మీడియానే

### సార్వత్రిక ఎన్నికలు-మీడియా పాత్ర' అనే అంశంపై సదస్సు

### శ్రీనివాసరెడ్డిని సన్మానించిన జర్నలిస్టులు, ప్రజాసంఘాలు

తిరువూరు, మార్చి 24 (ఆంధ్రపత్రిక): సమాజంలో మార్పు తీసుకురాగల శక్తి జర్నలిజానికి ఉందని, దిగజారిపోతున్న వ్యవస్థలను నిలబెట్టేది మీడియానే అని ఇండియా జర్నలిస్టు యూనియన్(ఐజేయూ) జాతీయ అధ్యక్షులు తెలంగాణ మీడియా అకాడమి ఛైర్మన్ కె.శ్రీనివారెడ్డి ఉద్ఘాటించారు.



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్(ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో 'సార్వత్రిక ఎన్నికలు--మీడియా పాత్ర' అనే అంశంపై నిర్వహించిన సదస్సుల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు అధ్యక్షతన స్థానిక గాంధీనగర్‌లోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఈ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి వందల కోట్లు ఖర్చు చేస్తున్నా ఎన్నికల సంఘం కళ్లకు గంతలు కట్టుకున్నట్లు వ్యవహ రిస్తుందన్నారు. మీడియాలో వార్తలు వస్తున్నప్పటికీ వాస్తవాలను బయటపెట్టటానికి సంకోచిస్తుంద న్నారు. ఎన్నికల్లో డబ్బు ప్రాధాన్యత పెరిగిందని ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కనీస ఖర్చు రూ.10,702 కోట్లు ఉందన్నారు. రాజకీయ పార్టీలకు ఎలక్ట్రోరల్ బ్యాండ్స్ ద్వారా డబ్బు సమకూరుతుందన్నారు. అంతేకాకుండా ఐటీ, ఈడీ, సీబీఐ సంస్థల దాడుల చేయటం ద్వారా కూడా వేల కోట్ల రూపాయలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి డబ్బులు సమకూరుతున్నాయని చెప్పారు. దేశంలో దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న 23శాతం ప్రజలు ఓటు వేసేందుకు డబ్బులకు ఆశపడి ఉండవచ్చునేమో గాని ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులు కూడా ఓటుకు డబ్బులు తీసుకోవటం దారుణం అన్నారు. పత్రికల స్వేచ్ఛ. హక్కుల కోసం ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉందని ఎలక్ట్రానిక్ మీడియాకు అలాంటి వ్యవస్థ లేకపోవటంపై విచారం వ్యక్తం చేశారు. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానికి మీడియా, సోషల్ మీడియాలను ఒకే వ్యవస్థగా తీసుకొని మీడియా కౌన్సిల్ ఏర్పాటు చేయాలని అనేక సార్లు కేంద్రానికి వినతిపత్రాలు ఇవ్వటం జరిగిందన్నారు. ప్రధాన స్రవంతిలోని మీడియా బయటకు తీయలేని వాస్తవాలను సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. స్వీయ నియంత్రణ పాటించాల్సిన సోషల్ మీడియాలో విశృంఖలత్వం పెరిగిపోవటం ఆందోళన కలిగిస్తుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఉన్న చట్టాన్ని కేంద్రం రద్దు చేసి జర్నలిస్టులను మెడికల్ రిప్రజెంటేటివ్స్ కేటగిరిలో చేర్చిందన్నారు. జర్నలిస్టులు యాజమాన్యాల పేరు చెప్పి తాము చేయాల్సిన బాధ్యతను సక్రమంగా చేయాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై క్రిమినల్ కేసులు, నేరారోపణలు ఉంటే ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు. మీడియానే ప్రజాస్వామ్యానికి కళ్లు అని స్పష్టం చేశారు. సిటిజన్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వి.లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో డబ్బు ప్రాధాన్యత ఎక్కువ కావటం వల్ల 5 కోట్ల మంది జనాభా ఉన్న రాష్ట్రంలో 25 లోక్‌సభ అభ్యర్థుల కోసం 100 కుటుంబాలు, 175 అసెంబ్లీ అభ్యర్థుల కోసం 600 కుటుంబాలు మాత్రమే పోటీలో ఉంటున్నాయని చెప్పారు. ఎన్నికల్లో మద్యం కోసం చేసే ఖర్చు అత్యధికంగా ఉందన్నారు. ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత మద్యం వల్లనే ఎక్కువ మంది యువత మద్యానికి బానిసలుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వలంటీర్ వ్యవస్థ ప్రభుత్వం నుంచి గౌరవవేతనం తీసుకుంటూ ఒక పార్టీకి ఓటు వేయమని చెప్పటం సమంజసం కాదన్నారు. మీడియా ఎప్పుడూ స్వాతంత్రంగా పని చేయలేదని, మీడియా యాజమాన్యాలకు అనుగుణంగా జర్నలిస్టులు పని చేస్తారని చెప్పారు. అయినా సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, మంచి పనులను మీడియా ద్వారానే వెలుగు చూస్తున్నాయని చెప్పారు. ప్రొఫెసర్ ఎంసీ దాస్ మాట్లాడుతూ మీడియా సంస్థలు ఓటు హక్కు, ఓటు వేసే బాధ్యతపై ప్రజలకు అవగాహన కలిగించాల్సి అవసరం ఉందన్నారు. కొన్ని దేశాల్లో ఓటు వేయకపోతే ప్రజలకు ఆంక్షలు విధించే పద్ధతి అమలులో ఉందన్నారు. మనదేశంలో దాదాపు 60 కుంభకోణాలను వెలికితీసింది మీడియానే అన్నారు. జర్నలిస్టులకు కనీస వేతన చట్టం, రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. రాజ్యాంగం ఉల్లంఘన జరిగిన చోట సుప్రీంకోర్టు కల్పించుకుని చట్టబద్ధ రక్షణ కల్పిస్తేనే జర్నలిస్టులకు ధైర్యం ఉంటుందన్నారు. ఐజేయూ కార్యదర్శి డి.సోమసుందర్ మాట్లాడుతూ మీడియా కమీషన్, వేజ్‌బోర్డు ఏర్పాటు, జర్నలిస్టులకు రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. మీడియాలో రూ.3లక్షల కోట్లు పెట్టుబడులు ఉన్నాయని వాటిలో 86శాతం కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ చేతిలో ఉన్నట్లు చెప్పారు. పెయిడ్ న్యూస్ వంటి మీడియాలో జరుగుతున్న అవినీతిని ఐజేయూ, ఏపీయూడబ్ల్యూజే సంఘాలు బయటపెట్టటం జరిగిందన్నారు. పౌర సమాజం చైతన్యం అయితేనే మీడియాకు స్వేచ్ఛవస్తుందన్నారు. ఐజేయూ కార్యవర్గ సభ్యులు ఆలపాటి సురేష్‌కుమార్ మాట్లాడుతూ మీడియా యాజమాన్యాలు, జర్నలిస్టులు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి డబ్బులు తీసుకుని వారిని విమర్శిస్తూ వార్తలు రాయటం సాధ్యం కాదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఓటరుకు మంచి సమాచారాన్ని అందించలేమని తద్వారా ప్రజాస్వామ్యానికి ద్రోహం చేసినట్లు అవుతుందని పేర్కొన్నారు. విదేశాల్లో డిజిటల్ మీడియా పెరగటం ద్వారా ప్రజల్లో ఓటు, ఎన్నికల వ్యవస్థపై నమ్మకం పెరిగిందన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు, ఐవీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్‌లు ప్రసంగించారు. ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ అధ్యక్షులు చావా రవి అతిథులకు స్వాగతం పకలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఎస్కే బాబు, రామసుబ్బారెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియాఅసోసియేషన్ అధ్యక్షులు ఏల్చూరి శివ, విజయవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కంచర్ల జయరాజు, కార్యదర్శి దాసరి నాగరాజు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, ఫొటో జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు విజయభాస్కర్, ప్రధాన కార్యదర్శి రూబిన్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీనివాసరెడ్డికి ఘన సన్మానం:** తెలంగాణ మీడియా అకాడమి ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి తొలిసారి విజయవాడకు వచ్చిన కె.శ్రీనివాసరెడ్డిని జర్నలిస్టు సంఘాలు, ప్రజాసంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. విశాలాంధ్ర సంపాదక మండలి ఛైర్మన్ కె.రామకృష్ణ, విశాలాంధ్ర విజ్ఞాన సమితి ఛైర్మన్ ముప్పాళ్ల నాగేశ్వరరావులు శ్రీనివాసరెడ్డికి పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. విశాలాంధ్ర ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఎం.మురళీకృష్ణ ఆధ్వర్యంలో విశాలాంధ్ర సిబ్బంది సన్మానించారు. వీరితో పాటు విజయవాడ నగరంలోని వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు శ్రీనివాసరెడ్డిని ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా సి.రాఘవాచారి రాసిన సంపాదకీయల మూడవ సంపుటి 'రాజ్యాంగం,న్యాయస్థానాలు, చట్టసభలు' పుస్తకాన్ని సి.రాఘవాచారి ట్రస్ట్ సభ్యులు బి.జమందార్, అక్కినేని చంద్రరావు శ్రీనివాసరెడ్డికి అందించారు.

## శోభనాపురం గ్రామంలో ఆత్మీయ సమావేశం



ఆగిరిపల్లి, మార్చి 24 (ఆంధ్రపత్రిక): ఆగిరిపల్లి మండలం శోభనాపురం గ్రామంలో ఈరోజు నూజి వీడు నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముద్రబోయిన వెంకటేశ్వరరావు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పేద బడుగు బలహీన వర్గాలు రాజకీయంగా ఈ నియోజకవర్గంలో అభివృద్ధి చెందాలి అంటే ఆయా వర్గాలు ఏకతాటిపైకి వచ్చి ముందడుగు వేయాలన్నారు . నూజివీడు నియోజకవర్గంలో తాను రెండుసార్లు ఓడిపోయా నని ఇటీవల నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా వచ్చిన కొలుసు ప్రార్థసారథి అంటున్నారని నా కార్యకర్తల వల్ల నేను ఓడిపోలేదని నా వెనుక ఉన్న నాయకులు వల్ల తాను ఓడిపోయాను అన్నారు అదే నాయకులు ఇప్పుడు మీ వెనుక ఉన్న విషయాన్ని మీరు గుర్తుంచుకోవాలని లేకపోతే మీకు వారు పంగనామాలు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు 2024లో తాను నాయకులను నమ్ముకోలేదని కష్టంలో ఉన్నానని తనకు అండగా నిలిచేందుకు వస్తున్న ప్రజానీకాన్ని కార్యకర్తలను నమ్మి వారికి ముద్దరబోయిన అండ ముద్దరబోయినకు వారి అండ చిరస్థాయిగా ఉండాలని స్వతంత్ర అభ్యర్థిగా ముందుకు వెళుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు, నాయకులు, అభిమానులు మరియు సోదర సోదరీమణులు పాల్గొనడం జరిగింది.

## ఆర్ అండ్ బి డి కిరణ్ కుమార్ పరవేక్షణలో సీ.సీ. రోడ్డు నిర్మాణ పనులు



మొగల్తూరు మార్చి 24 (ఆంధ్రపత్రిక): పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం గ్రామంలో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రహదారి నిర్మాణ పనులు ఆర్ అండ్ బి . డి ఈ. బి వి ఎస్ కిరణ్ కుమార్ పర్యవేక్షణలో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పర్యాటకులకు ప్రయోజనకరంగా ఈ రహదారి ఎంతగానో ఉపయోగ పడుతుందని ఈ ప్రాంతానికి చెందిన ప్రజలు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బీచ్ కు వెళ్లే పలువురు పర్యాటకులు సౌకర్యం ఏర్పడిందని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తూ స్థానిక శాసనసభ్యులు ప్రసాదరాజుకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## గవర్ల అనకాపల్లిలో పోలిపల్లి అమ్మవారి జాతర రేపే

మునగపాక ,మార్చి 24 (ఆంధ్రపత్రిక): తోటాడ సమీపంలో గవర్నర్ అనకాపల్లి ఏటి బ్రిడ్జి వద్ద గల సమీప గ్రామాల ఇలవేలు పైన పోలిపల్లి అమ్మవారి జాతర మహో త్సవం మంగళవారం ఘనంగా నిర్వ హించినునట్లు బుద్ధ రవిశంకర్ తెలి పారు. అమ్మవారి ఉత్సవం సందర్భ ంగా మంగళవారం తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం భారీ అన్న సమారాధన, సాయంత్రం ఘటాల ఊరేగింపు, తోడపెద్ద సేవలు, చిటికెలభజనలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భారీ బాణాసంచా వెలుగులతో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. సమీప గ్రామాల ప్రజల భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.



## వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో గౌర పూర్ణిమ





ఆగిరిపల్లి ,మార్చి 24 (ఆంధ్రపత్రిక): ఆగిరిపల్లి మండలం ఈదర అడ్డరోడ్డు లో వెలసి ఉన్న వేదాంత సైన్సు ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో సోమవారం ( ఈ నెల 25) న గౌరీ పౌర్ణమి మహోత్సవ ఉత్సవం జరుగుతుందని ఆలయ అధికారులు కృష్ణ మిశ్ర దాస్, పీతాంబర కృష్ణ దాస్ తెలిపారు. సోమవారం గౌరపూర్ణిమ సందర్భంగా గౌడియ వైష్ణవ ఆచార సాంప్రదాయానికి ఆధారభూతమైన చైతన్య మహా ప్రభువు 520 సంవత్సరంల క్రితము కలకత్తా పట్టణమునకు దగ్గరలో ఉన్న మాయాపూర్ లో ఆయన చంద్రగ్రహణం రోజున ఆవిర్భావం జరిగిందని అందువల్ల ఆయన జన్మించిన

రోజున హోలీ పౌర్ణమిని గౌరపూర్ణిమగా పేర్కొని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని, నిత్యానంద ప్రభు, చైతన్య మహాప్రభులకు ఇద్దరికీ అభిషేకాలు నిర్వహిస్తామని,రేపటి పూజా వివరాల గురించి తెలుపుతూ వేకువ ఝామునే మంగళ హారతి, తులసి హారతి, చైతన్య చరితామృతం, దర్శన హారతి ,హరినామ సంకీర్తన మహాభిషేకం ,గౌరకథ, మహా హారతి, చప్పన భోగ, మహా ప్రసాదం వితరణ జరుగునని అధిక సంఖ్యలో భక్తులందరూ ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కాగలరని తెలిపారు.

## విశాఖలో రివాల్వర్ కలకలం

### బెంబేలెత్తిపోతున్న నగరవాసులు



విశాఖపట్నం, క్రైమ్ న్యూస్, మార్చి 24 (ఆంధ్రపత్రిక): విశాఖ నగరంలో ఏ నిమిషంలో ఏం జరుగుతుందోనని నగరవాసులు బెంబేలెత్తిపోతున్నారు. మర్డర్లు, మత్తు పదార్థాలు, గంజాయి, తుపాకులతో నగరంలో క్రైమ్ రేటు పెరిగిపోతుంది.విశాఖలో ఒక రివాల్వర్, ఒక పిస్టల్ గుర్తించామని, నగర జాయింట్ పోలీస్ కమిషనర్ ఫకీరప్ప తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక శ్రీ కృష్ణ ట్రావెల్ ఆఫీస్ లో శివ నాగరాజు అనే వ్యక్తి పని చేస్తున్నాడు. జార?ండ్ నుంచి వచ్చిన వ్యక్తి బెంగళూరు కి ట్రావెల్స్ బుక్ చేసుకున్నాడు. మద్యం మత్తులో జార?ండ్ నుంచి వచ్చిన వ్యక్తి అనుమానస్పాదంగా తిరగడంతో, అతన్ని శివ నాగరాజు అడగగా భయం తో అక్కడ నుంచి పారిపోయాడు.

పారిపోతున్న క్రమంలో బ్యాగ్ లో నుంచి పడిపోయిన రెండు తుపాకీలు, ఏడాది క్రితం చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబంధించి పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేయడంతో బయటపడింది.? అప్పటి నుంచి శివ నాగరాజు వద్దనే గన్స్ ఉంచుకున్నాడు. ? కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## కిడ్నీ బాధితుడికు స్నేహితులు ఆర్థిక సాయం



నరసాపురం మార్చి 24(ఆంధ్రపత్రిక): మొగల్తూరు ఆదర్శకాలనికి చెందిన మారెళ్ళ గణపతి కి ఇటీవల కాలంలో రెండు కిడ్నీలు పాడయ్యిపోవంతో డయాలసిస్ చేయించుకుంటూ అనారోగ్యంతో బాధపడుతు కిడ్నీ మార్పిడి చికిత్స చేయించుకోనేందుకు సుమారు 20 లక్షలు వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడని సమాచారం తెలుసుకున్న మొగల్తూరు శ్రీ పెనుమెత్స రంగరాజు జిల్లా పరిషత్ హైస్కూల్ 2004-2005 బ్యాచ్ కి చెందిన గణపతి స్నేహితులు తమ వంతు సాయంగా వైద్య ఖర్చుల నిమిత్తం రెండు వాట్సప్ గ్రూపుల ద్వారా సేకరించిన రూ.40500/- ఆదివారం గణేష్ నివాసానికి వెళ్లి అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ స్నేహితుడి వైద్య ఖర్చులకు దాతలు సహకరిం చాలని కోరారు.సహాయం చేయాలనుకునే దాతలు 95501 38545 ఫోన్ నంబర్ లో సంప్రదించాలని,ఫోన్ పే,గూగుల్ పే ద్వారా సహాయాన్ని అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాము,సురేష్,గణేష్, పాము,శివకృష్ణ,త్రివిక్రమ్, కె.ప్రసాద్,ఎన్. శ్రీను, ఐ.రాజు తదితరులు ఉన్నారు.

## గుంటూరులో లఘు ఉద్యోగ భారతి' ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి సభ్యుల సమావేశం




గుంటూరు, మార్చి 24(ఆంధ్రపత్రిక): ఆదివారం నాడు గుంటూరు, అరండల్ పేట లోని 'యోగి భవన్' లో లఘు ఉద్యోగ భారతి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభాగం సభ్యుల సమావేశం, రాష్ట్ర జనరల్ సెక్రటరీ శ్రీ తులసి యోగీష్ ఆధ్వర్యంలో జరిగింది.తొలుత భరతమాత, విశ్వకర్మ చిత్రపటాలకు పూజ నిర్వహించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లఘు ఉద్యోగ భారతి నేషనల్ సంఘటన్ మంత్రి ప్రకాష్ చంద్ర, ప్రత్యేక అతిథిగా లఘు ఉద్యోగ భారతి నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మరియు నేషనల్ బోర్డు మెంబెర్ హరిహరన్ రామమూర్తి, గౌరవ అతిథులుగా నేషనల్ వర్కింగ్ కమిటీ మెంబెర్స్ అనంత్ గోటేటి, అన్నే కృష్ణ బాలాజీ, స్టేట్ ప్రెసిడెంట్ ఎం. వెంకటేశ్వరరావు, తులసి గ్రూప్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు విచ్చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర జనరల్ సెక్రటరీ తులసి యోగీష్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో ప్రతి జిల్లా ఎన్నో సహజ, మానవ వనరులు కలిగి, మ్యానుఫ్యాక్చరింగ్, సర్వీస్, ఎక్స్పోర్ట్ లాంటి రంగాలకు అనుకూలంగా ఉందని అన్నారు. రాబోయే 25 సంవత్సరాల్లో భారత్ అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి చెంది విశ్వగురుగా ప్రపంచానికి తన సేవలను అందించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. రాబోయే 5 సంవత్సరాల్లో భారత దేశం మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే దేశంలోని అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందాలని ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి చెంది దేశ అమృత కాల సంకల్పంలో భాగస్వామి అవ్వాలని అన్నారు. ఆ దిశగా మనందరం 'లఘు ఉద్యోగ భారతి' ద్వారా వున్న వనరులను, అవకాశాలను ఉపయోగించుకుని ప్రగతిని సాధించాలని, ఇతర రాష్ట్రాలకు మన రాష్ట్రం మార్గదర్శకంగా నిలవాలని అన్నారు. ముఖ్య అతిథి ప్రకాష్ చంద్ర మాట్లాడుతూ భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవి అని, కష్టపడే మనస్తత్వం ప్రతి భారతీయుడి నరనరాల్లో ఉందన్నారు. కుటీర, చిన్నతరహా పరిశ్రమల స్థాపన, వాటికి కావలసిన ఆర్థిక వనరులు, అనుమతుల కోసం ఏ ప్రభుత్వ విభాగాలను సంప్రదించాలి, చేతి వృత్తుల కళాకారులు వారి ఉత్పత్తుల మార్కెటింగ్ ఏ విధంగా పెంపొందించుకోవాలి అనే అంశాలపై వివరణ ఇచ్చారు. హరిహరన్ రామ్మూర్తి మాట్లాడుతూ బ్యాంక్ రుణాలు తీసుకున్న పుడు ప్రభుత్వం ప్రకటించే సబ్సిడీ, ఇన్సెంటివ్స్ ఎలా పొందాలి, వాయిదాలు చెల్లింపుల విషయంలో లోటుపాట్లను గురించి వివరించారు. ప్రతి రాష్ట్రంలోనూ సభ్యుల సంఖ్య పెంచుకుంటే వ్యవస్థకు బలం చేకూరుతుందని తద్వారా తమ వాణిని ప్రభుత్వానికి మరింత గట్టిగా వినిపించి సమస్యా పరిష్కారాన్ని త్వరగా పొందవచ్చునని అన్నారు. ఏ.పీ. షూ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ చుక్కపల్లి అరుణ్ కుమార్, పాదరక్షల ఉత్పత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక వినతి పత్రాన్ని ప్రకాష్ చంద్ర కు అందజేశారు. తులసీ సీడ్స్ అధినేత తులసి రామచంద్ర ప్రభు మాట్లాడుతూ పరిశ్రమకు కావలసిన వ్యాపార అభివృద్ధికి తీసుకోవలసిన మెళకువలు, వ్యాపార నిర్వహణలో ఏర్పడే అంతర్గత సమస్యలను ఎలా అధిగమించాలనే అంశాలను గురించి విశదీకరించారు. ఉత్పత్తిదారుడు కేవలం ఒక వస్తువును తయారు చేయటంతోనే తృప్తి పడకూడదని, నిరంతరం పరిశోధనా చేస్తూ మరికొన్ని క్రొత్త వస్తువులను తయారు చేసుకుంటూ, టార్గెట్లు పెట్టుకుని, పరిశ్రమను మరింత విస్తృత పరచుకుని అభివృద్ధిని సాధించాలన్నారు. స్టేట్ ప్రెసిడెంట్ శ్రీ మాదాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ ఉత్పత్తులలో 50 శాతం భారతదేశం నుండే తయారవుతున్నాయన్నారు. యువత విదేశాలలో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలపై మోజు పడకుండా పారిశ్రామికవేత్తలుగా, వ్యాపారవేత్తలుగా మారినప్పుడు అభివృద్ధిని సాధించి దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. అనంతరం చిన్న తరహా పరిశ్రమల నిర్వహణలో సాధారణంగా ఎదురయ్యే సమస్యలేమిటి, వాటిని ఎలా ఎదుర్కొనాలి అనే అంశంపై సభ్యుల ఇష్టాగోష్ఠి జరిగింది. చివరిగా అనంత్ గోటేటి వందన సమర్పణ గావించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి చిన్నతరహా, కుటీర పరిశ్రమలకు సంబంధించిన లఘు ఉద్యోగ భారతి సభ్యులు హాజరయ్యారు. సభకు అనంత్ గోటేటి అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినందుకు నిర్వాహకులను ఆహూతులు అభినందించారు.

# శ్రీరామాలయ నిర్మాణంలో అన్నీ అక్రమాలే?



ఎస్టిమేట్ ను తుంగలో తొక్కిన అధికార పార్టీ నాయకులు - పట్టించుకొని ధర్మాదాయ దేవాదాయ శాఖ అధికారులు!- అవకతవకలపై దర్యాప్తు జరిపించాలని ఆర్.ఎస్ పేట గ్రామస్థుల డిమాండ్.

**వేపాడ,మార్చి,24(ఆంధ్రపత్రిక):**మండలంలోని రామస్వామిపేట గ్రామంలో ధర్మాదాయ దేవాదాయ శాఖ నిధులతో నిర్మిస్తున్న శ్రీరామాలయ నిర్మాణంలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని గ్రామ మాజీ సర్పంచ్ గొలగాని కృష్ణ పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈఆలయం నిర్మాణానికి గ్రామస్తులు 4లక్షలు సమకూర్చగా ఎండోమెంట్ అధికారులు మరో 16లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు ఎండోమెంట్ ఇంజినీరింగ్ అధికారులు గుడి నిర్మాణంతో పాటు గుడి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం,గుడి చుట్టూ స్టీల్ గ్రిల్స్,గర్భగుడి ద్వారం వద్ద విలువైన కర్రతో గుమ్మం ఏర్పాటుకు అధికారులు ఎస్టి మేషన్ వేశారన్నారు.కానీ సంబంధిత కాంట్రాక్టర్ పైన పేర్కొన్న ఏ ఒక్కటీ సక్రమంగా నిర్మించకపోగా వాటిని పూర్తిగా మార్పు చేసి ప్రైవేట్ వ్యక్తులతో నాణ్యత లేకుండా నిర్మించడం తగదన్నారు.అలాగే కర్రతో ద్వారబందం నిర్మించాల్సి ఉండగా సిమెంట్ తో నిర్మించడం,ప్రహరీ గోడ నిర్మాణం నిలిపివేయడం, అలాగే గ్రిల్స్ పరిమాణం తగ్గించడం,సేకరించిన విరాళాలకు జవాబుదారీతనం లేకపోవడం వంటి చర్యల వల్ల ఊరికి అరిష్టమన్నారు.గుడి నిర్మాణానికి సంబందించి కాంట్రాక్టర్ తో పాటు ఎండోమెంట్ అదికారులు కూడా పర్యవేక్షించిన పాపాన పోలేదని ఆరోపించారు.గ్రామస్తులందరికీ దేవుడైన రామాలయ నిర్మాణంలోను రాజకీయాలు చేయడం పార్టీ పరంగా విభేదించడం సబబు కాదని మాజీ సర్పంచ్ గొలగాని కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.

## వేలాది మంది భక్తులకు ప్రసాద వితరణ చేసిన ధర్మవరపు బ్రదర్స్

### ఉదయం 6 గంటల నుండి సాయంత్రం గంటల వరకు జరిగిన ప్రసాద వితరణ



**వేపాడ,మార్చి,24(ఆంధ్రపత్రిక):** మండలంలోని సోంపురం గ్రామ ఇలవేల్పు దేవతగా బాసిల్లిన శ్రీ ముత్యాలమ్మ తల్లి తీర్థ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది.వేకువ జాము నుంచే భక్తులు వేలాదిగా తరలి వెళ్లి పసుపు, కుంకాలు సమర్పించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన కీర్తిశేషులు ధర్మవరపు అబ్బాయి కుమారులు సత్తిబాబు,సన్యాసిరావు బ్రదర్స్ తో పాటు తమ కుటుంబ సభ్యులందరూ తన తండ్రి జ్ఞాపకార్థం ముత్యాలమ్మ తల్లి పై ఉన్న భక్తితో గజమాలను అలంకరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించా రు.అనంతరం ఉదయం 6 గంటల నుండి సాయంకాలం 6:00 వరకు వేలాది మంది భక్తులకు పులిహోర,మజ్జిగ ప్యాకెట్ల ప్రసాదాన్ని వితరణ గావించారు. దశాబ్దాలు తరబడి తమ కుటుంబంకు అమ్మవారిపై ఉన్న నమ్మకం,భక్తితో ధర్మవరపు బ్రదర్స్ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మవరపు బ్రదర్స్ కుటుంబ సభ్యులతో పాటు గ్రామానికి చెందిన మునసబు మనుమలు సోము నాయుడు, రామనాయుడు దంపతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సోంపురంలో వైభవంగా జరిగిన ముత్యాలమ్మ తీర్థ మహోత్సవం

### ఉత్సాహంగా జరపనున్న సోమ,మంగళవారాల్లో తీర్థ మహోత్సవం



**వేపాడ,మార్చి,24(ఆంధ్రపత్రిక):** మండలంలోని సోంపురం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి 67వ తీర్థ మహోత్సవం కీర్తి శేషులు జాగరపు పెద రామునాయుడు ఆశీస్సులుతో ఆలయ నిర్వాహక కమిటీ సారధ్యంలో మొదటిరోజు ధూప,దీప నైవేద్యాలతో వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.అలాగే అదే రోజు మధ్యాహ్నం మూడు గంటలకు తీన్మార్ డప్పుల వాయిద్యం,రాత్రి ఎనిమిది గంటలకు శివ లవ్లీ ఈవెంట్స్ గాజువాక వారిచే డాన్సు బేబీ డాన్స్ నృత్యాలు అందరినీ విశేషంగా అలరించాయి. అలాగే 2వ రోజు 25వ తేదీన సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు గుర్రాల పరుగుల పందెం జరుగుతుంది.అదే రోజు రాత్రి 8గంటలకు లవ్లీ రాక్స్ గాజువాక వారిచే డాన్స్ బేబీ డాన్స్ కదురమ్యంగా జరుగుతుంది. అదేవిధంగా మూడవరోజు 26న మంగళవారం ఎడ్ల పరుగు పందెం జరుగుతుంది.అలాగే అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు బాలనాగమ్మ బుర్రకథ చిన్నారి గ్రూపు శ్రీకాకుళం వారిచే జరుగుతోందని ఆలయ నిర్వహణ కమిటీ తెలిపారు.

## పలువురు జనసైనికులు వైసీపీలో చేరిక



**అచ్యుతాపురం,మార్చి,24(ఆంధ్రపత్రిక):** ఎమ్మెల్యే కథల బాబు రాజు డిసిసిబి మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమార్ వర్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అతిథి గృహం కొండకర్ల లో జనసేన పార్టీకి చెందిన ఎస్సి జెడ్ కాలనీ దెబ్బ పాలెం లోని జనసేన యూత్ అందే బాబ్జి గుర్రం సూరిబాబు కోట చంద్రమోహన్ కోట దేవుళ్ళు తదితరులు వైసీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కన్నబాబు రాజు వైసీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## 5గురు పందెం రాయుళ్లు అరెస్ట్

### మూడు కోడిపుంజులు,రూ.800 రూపాయలు నగదు స్వాధీనం వల్లంపూడి ఎస్సై కోనేటి రాజేష్.



**వేపాడ,మార్చి,24(ఆంధ్రపత్రిక):**మండలంలోని సోంపురం గ్రామంలో గ్రామ దేవత ముత్యాలమ్మ తీర్థ మహోత్సవం సందర్భంగా గ్రామ శివారులలో నిర్వహించిన కోడిపందెం శిబిరంపై దాడి చేసి ఐదుగురు వ్యక్తులను పట్టుకున్నట్టు వల్లంపూడి ఎస్సై కే.రాజేష్ తెలిపారు.గ్రామదేవత పండగను పురస్కరించుకొని కోడిపందాలు నిర్వహిస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేసి ఐదుగురు పందెం రాయులను,మూడు కోడిపుంజులను,వారి నుంచి ఎనిమిది వందల రూపాయలు నగదును స్వాధీనం పరుచుకొని కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు.ఈ దాడిలో సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సూరిబాబు,కానిస్టేబుల్ నాయుడు,మిగతా తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## "శైలు" షార్ట్ ఫిల్మ్ తీసిన సోంపురం యువత

### శ్రీముత్యాలమ్మతల్లి ఆశీస్సులతో ట్రైలర్ విడుదల




**వేపాడ,మార్చి,24( ఆంధ్రపత్రిక):** మండలంలోని సోంపురం యువత సారథ్యంలో శైలు అనే షార్ట్ ఫిల్మ్ షూటింగ్ ను పూర్తిచేసి ఆదివారం సాయంత్రం గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ తల్లి తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని లాంఛనంగా శైలు షార్ట్ ఫిల్మ్ ట్రైలర్ ను విడుదల చేసారు.ఈ చిత్రానికి తెరపల్లి కుమార్ నిర్మాత కాగా దర్శకుడుగా,హీరోగా గ్రామానికి చెందిన మనోజ్ నటించారు. అతిధి పాత్రలో ద్వారపూడి లక్ష్మీ నాయుడు నటించారు.

ఈ చిత్రానికి ఎడిటింగ్, మ్యూజిక్ మొత్తం మొబైల్ లోనే చేసి వారి ప్రతిభను చాటారు.ఈ షార్ట్ ఫిల్మ్ ను ఈ నెల 31న విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ ఫ్రెండ్స్ ఫర్ ఎవర్ బృందం స్థానిక విలేకరులకు తెలిపారు.

## క్షయ మహమ్మారిని శాశ్వతంగా నిర్మూలిద్దాం..

### జిల్లాలో 1200 మంది క్షయ వ్యాధిగ్రస్తులు..

### నెలకు రూ 5 లక్షలు ఖర్చు, దాతలు ముందుకు రావాలి..

### జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున



**విశాఖపట్నం, మార్చి 24 (ఆంధ్రపత్రిక):** జిల్లాలో క్షయ మహమ్మారిని శాశ్వతంగా నిర్మూలించేందుకు జిల్లా యంత్రాంగం, వైద్యులు, నిక్షయ మిత్రలు, పారిశ్రామిక వేత్తలు కలిసికట్టుగా కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. క్షయ స్వల్పకాలిక వ్యాధి అయినప్పటికీ క్రమం తప్పకుండా మందులు, పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు తగిన వ్యాయామం చేయడం ద్వారా క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని, జిల్లా ప్రజలకు కలెక్టర్ పిలుపు నిచ్చారు. ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ, క్షయ నిర్మూలన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అవగాహనా ర్యాలీకి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జిల్లా పరిషత్ వరకు కొనసాగిన ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతున్న క్షయ మహమ్మారిని కలిసి కట్టుగా తరిమికొట్టాలని పిలుపు నిచ్చారు. జిల్లాలో 1200 మంది క్షయ వ్యాధిగ్రస్తులు ఉన్నారని, మొండి క్షయతో బాధ పడుతున్న వ్యాధిగ్రస్తులు మరో 30 మంది వరకు ఉన్నారని అన్నారు. వీరందరికీ అవసరమైన మందులను ఎప్పటికపుడు అందించడం జరుగుతుందని తెలిపారు. వాటితో పాటు పారిశ్రామిక వేత్తలు అందిస్తున్న సిఎస్ఆర్ నిధులతో బలవర్ధకమైన పౌష్టికా హారాన్ని ప్రతి నెల ఉచితంగా అందిస్తున్నామని అన్నా రు. పౌష్టికాహార కిట్ల కొరకు ప్రతి నెల సుమారు రూ.5 లక్షల వరకు సిఎస్ఆర్ నిధులను వెచ్చిస్తున్నామని, ఈ ఏడాది జనవరి వరకు పౌష్టికాహార కిట్లను రోగులకు అందించామన్నారు. ఫిబ్రవరి, మార్చి మాసాల్లో పౌష్టికా హార కిట్లను అందజేసేందుకు ఆలోచ న చేస్తున్నట్లు చెప్పారు. మానవతా ధృక్పదంతో రోగులకు మంచి చేయాలని బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందజేసేందుకు ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలకు, క్షయవ్యాధి నివారణ కోసం కృషిచేస్తున్న వైద్యులు, వైద్య సిబ్బంది, నిక్షయ మిత్రలను సత్కరించుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి.జగదీశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను తొలిసారి గుర్తించిన డా.రా బర్ట్ కోచ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా టీబి నియంత్రణ అధికారి డా. సిహెచ్.పూర్ణేంద్రబాబు తమ శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో ప్రభుత్వ చెస్ట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ఆర్. సునీల్ కుమార్, ఎంఒడిటిసి డా.సత్యవేణి, పెందుర్తి సూపరింటెండెంట్ డా. ఎన్.ఆర్.కె.దొర, శ్రీకాకుళం విశ్రాంత జిల్లా టీబి నియంత్రణ అధికారి డా.ఎన్. అనూరాధ, జిల్లా పంచా యతీ అధికారి ఎం.వి.ఎ. శ్రీనివాసరావు, పలువురు వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా క్షేత్రంలో ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగుతున్న విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె. కె.రాజు



**విశాఖపట్నం, మార్చి 24 (ఆంధ్రపత్రిక):**ఇటివలే నియోజకవర్గంలో పలు పార్కులను సందర్శిస్తున్న తనకు ఆయా పార్కులకు వస్తున్న వాకర్స్ ఆత్మీయంగా స్వాగతం పలుకుతున్నారని ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు అనందం వ్యక్తం చేసారు. పార్కు సందర్శనలో వాకర్స్ ఆదరణ మరువలేనిదన్నారు. ఈమేరకు ఎన్నికల ప్రచారంలో బాగంగా కైలాసపురం డి ఎల్ బి గ్రౌండ్ వద్ద ఆదివారం కె కె రాజు ఓటర్లను కలిశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు యువత సహకరం అందించాలని ఈసందర్బంగా కె కె రాజు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సిక్కు వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఆనంద సింగ్ , జీవీఎంసీ కో- ఆప్షన్, సభ్యులు సేనాపతి అప్పారావు, పైడి రమణ, మరియు పార్టీ శ్రేణులు, యువకులు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

కె కె రాజు కి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని సీతమ్మ ధార కళింగ కోమటి వైశ్య సంక్షేమ సేవ సంఘం సభ్యులు తెలిపారు. విశాఖ ఉత్తరం నియోజకవర్గం ప్రియదర్శిని కోలనీ సామాజిక భవనంలో కళింగ వెశ్య ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కె.కె రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో14 వార్డు కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజు, తలాసు సాయిమోహన్, బోగి ప్రవీణ్ కుమార్, గోవింద్ రావు, పొట్టూరు రామ్మోహన్రావు, కోరాడ మోహన్రావు, గుడ్ల కృష్ణ, గుడ్ల సత్యనారాయణ, కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

**కొండవాలు ప్రాంత ప్రజలకు అండగా ఉంటా:** రానున్న ఎన్నికల్లో తమకు ఓటు వేసి గెలిపిస్తే, కొండవాలు ప్రాంతాన్ని దత్తత తీసుకోవడంతో పాటు, కొండవాలు ప్రాంతాలు అబివృద్ధి పై చర్యలు తీసుకుని ఆయా ప్రాంత ప్రజలకు అండగా ఉంటానని వైసీపీ ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు హామీ ఇచ్చారు.ఈమేరకు జీవీఎంసీ 48వ వార్డు ఏ ఎస్ ఆర్ నగర్ సామాజిక భవనంలో వార్డు పార్టీ శ్రేణులతో ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో కెకె రాజు పాల్గొన్నారు. ఈసందర్బంగా కెకె రాజు మాట్లడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో మురికి వాడల అభివృద్ధి చెందడంతో పాటుగా కొండవాలు ప్రాంతల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ చూపారన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు బాణాల శ్రీనివాస రావు, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మండల అధ్యక్షులు అల్లు శంకర రావు, జెసిఎస్ మండల కన్వీనర్ నీలి రవి, వసంతల అప్పారావు, కర్రి రామారెడ్డి 48వ వార్డు సీనియర్ నాయకులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు, గ్రామపెద్దలు, యువకులు, మహిళలు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనకు కలిసి వస్తున్న వైసిపిలో వర్గ పోరు

### వందమంది వైసీపీ కార్యకర్తలు జనసేనలో చేరిక

### వైసిపి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ ప్రాంతంలో వైసీపీకి తీవ్ర నష్టం



**మునగపాక ,మార్చి,24(ఆంధ్రపత్రిక):** ఎమ్మెల్యే కన్నబాబురాజు, అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ ఎమ్మెల్యే కన్నబాబురాజు వర్గాల మధ్య వర్గ పోరు జనసేన పార్టీకి కలిసి వస్తుంది. వైసిపి లో ఉన్న ప్రముఖ నాయకులంతా ఒకరు ఒకరుగా తమ అనుచరులతో కలిపి జనసేనలో చేరిపోతున్నారు. ఇటీవల అనకాపల్లి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ద్వారపు రెడ్డి బాబ్జి తమ అనుచరులతో కలిపి జనసేన లో చేరగా, ఆదివారం మునగపాక మండల వైసీపీ ఉపాధ్యక్షుడు అల్లవరపు రమణబాబు ఆధ్వర్యంలో సుమారు వందమంది వరకు కార్యకర్తలు వైసిపికి రాజీనామా చేసి ఉమ్మడి అభ్యర్థి జనసేన నాయ కుడు సుందరపు విజయ్ కుమార్ సమక్షంలో జనసేన కార్యాలయంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా విజయకు మార్ మాట్లాడుతూ ఎలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గం గా తీర్చిదిద్దేందుకు యువత సహకారం అందించాలని కోరారు.

జనసేన పార్టీలో చేరిన వారిలో వైసీపీ మండల ఉపాధ్య క్షులు అల్లవరపు రమణబాబు మునపాక చెందిన ఆడారి కృష్ణ మునగపాక పిఎసిఎస్ మాజీ ఉపాధ్యక్షుడు కొయిలాడ రాంబాబు, కోలంకి మోహన్ రావు, కర్రీ రాజారావు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు టెక్కలి పరశురాం ప్రధాన కార్యదర్శి కాళ్ళ చంద్రమోహన్ ఏవి సత్యనారాయణ ఆడారి శ్రీకాంత్, వీర మహిళ, సరోజినీ, పలువురు జనసైనికులుఎల్లపు సంతోష్, పలువురు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు

## బోజంకివానిపాలెంలో నేడు,రేపు వైభవంగా శ్రీరావాలమ్మ తల్లి తీర్థ మహోత్సవం

### 25న అమ్మవారికి ప్రత్యేక పూజలు.

### మధ్యాహ్నం భారీ అన్నసంతర్పణ,మహిళా కోలాటం,పౌరాణిక నాటకం

### 26న జిల్లా స్థాయి ఎడ్ల పరుగు పందాలు,డాన్స్ బేబీ డాన్స్ నృత్యాలు





**వేపాడ,మార్చి,24(ఆంధ్రపత్రిక):**మండలంలోని చినగుడిపాల శివారు బోజంకివానిపాలెం గ్రామస్తుల ఇలవేల్పుగా పూజలందుకుంటున్న శ్రీరావాలమ్మ తల్లి తీర్థ మహోత్సవం సోమ మంగళవారాల్లో వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.గ్రామ సర్పంచ్ బోజంకి రామునాయుడు,గ్రామ పెద్దలు,ప్రజలు,ఉత్సవ కమిటీ,గ్రామ యువత సారథ్యంలో జరుగుతున్న ఈ తీర్థ మహోత్సవంలో భాగంగా సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.ఉదయం 11గంటల నుంచి భర్తవానిపాలెం గ్రామానికీ చెందిన శ్రీ రాధాకృష్ణ మహిళా కోలాటం ప్రదర్శన జరుగుతుంది.అలాగే మధ్యాహ్నం 12గంటల నుంచి భారీ ఎత్తున అన్న సంతర్పణ జరుగుతుంది.రాత్రి 7గంటల నుంచి శ్రీరామాంజనేయ యుద్ధం,శ్రీకృష్ణార్జునుల యుద్ధం పౌరాణిక నాటక ప్రదర్శనలు జరుగుతాయి. అలాగే మంగళవారం మధ్యాహ్నం 3గంటల నుంచిడీసీసీబీ చైర్మన్ వేచలపువెంకట చిన రాము నాయుడు పర్యవేక్షణలో గుర్రాల పరుగు పందాలు జరుగుతాయి.అదే రోజు రాత్రి 8గంటల నుంచి జే. ఎన్.ఏ ఈవెంట్స్ నెల్లూరు వారిచే డాన్స్ బేబి డాన్స్ నృత్య ప్రదర్శనలు కదు రమ్యంగా జరుగు తాయి.భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని గ్రామ సర్పంచ్ బోజంకి రాము నాయుడు ఆశా భావం వ్యక్తం చేశారు.

## వైసీపీ నేత భూదాహానికి చేనేత కుటుంబం బలి, అందుకు సహకరించిన రెవిన్యూ అధికారుల పై వెంటనే తగు చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలి

### టిడిపి బీసీ సెల్, రాష్ట్రప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు



**మునగపాక ,మార్చి,24(ఆంధ్రపత్రిక):**రాజంపేట పార్లమెంట్, ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరానికి చెందిన పాల సుబ్బారావు, పాల పద్మావతి, వీరి కుమార్తె వినయ మీరు చేనేతకు చెందిన చేతి మగ్గం ఆధారంగా కుటుంబాన్ని పోషించేవారు వీరికి ఒంటిమిట్ట పరిధి లోని హైవే పక్కన 3.10 ఎకరా ల భూమిపై వైసీపీ పెద్దలు కన్ను పడి రెవిన్యూ వారితో కొమ్మక్కై అక్రమంగా ఆన్లైన్ చేసు కున్నారని తెలుసుకుని మా భూమి ఎట్లా అన్యాక్రాంతం చేస్తారని పలుమార్లు రెవిన్యూ వారిని సంప్ర దించిన పేదవాడైన పాల సుబ్బారావు మాటను పట్టించుకోనందున వారి కుటుంబం బలి కావలసి వచ్చింది. ఈ సంఘటన కారణమైన వారిని వెంటనే కఠినంగా శిక్షించి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పెంటకోట విజయ్. దొడ్డిరమేష్. మల్ల నరసింగరావు. కాంద్రేగుల శంకర్ పాల్గొన్నారు.

## వైకాపా ఎంపీ, ఎమ్మెల్యేలు గెలిపించాలని సర్పంచ్ విజయలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**మొగల్తూరు మార్చి 24 (ఆంధ్రపత్రిక):** నరసాపురం పార్లమెంట్ వైకాపా అభ్యర్థిని గూడూరి ఉమ బాల, నరసాపురం నియోజకవర్గం అసెంబ్లీ వైకాపా అభ్యర్థి ముదునూరి ప్రసాద్ రాజు అత్యధిక మెజార్టీతో గెలుపొందేలా చూడాలని పేరుపాలెం సౌత్ గ్రామ సర్పంచ్ తిరుమనీ విజయలక్ష్మి కోరారు. ఆది వారం మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పేరుపాలెం సౌత్ గ్రామ సర్పంచ్ తిరుమని విజయలక్ష్మి అమ్మవారికి పసుపు కుంకుమ, పువ్వులు అక్షంతలుతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చీర జాకెట్టు మరియు అరటిపండ్లు గెల భక్తిశ్రద్ధలతో సమర్పించారు. అనంతరం ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో నరసా పురం ఎంపీ గూడూరి ఉమ బాల, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద్ రాజులు భారీ మెజార్టీతో గెలుపొం దాలని ఆమె వారిని కోరుకున్నారు. ఈమె వెంట ఆమె కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకటలాడిన బండి ముత్యాలమ్మ ఆలయం



**మొగల్తూరు మార్చి 24 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కుబడులు తీర్చుకుని దర్శించుకున్నారు. ఆలయ కార్య నిర్వాహణాధికారి దెందు కూరిరామ కృష్ణంరాజు,ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కదలి మాణిక్యాలరావు మరియు బోర్డు సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అమ్మవారి ఆలయం భక్తులతో కిట్టకట్టలాడుతూ కనిపించింది.

## శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**విశాఖపట్నం, మార్చి 24(ఆంధ్రపత్రిక):** స్థానిక ఎం వి పి కాలనీ లోని శ్రీ సత్య సాయి ప్రేమ సదన్ మందిరం ప్రాంగణం లో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. శ్రీ సత్య సాయి సేవా సమితి- విశాఖపట్నం సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛంద రక్త దాన శిబిరంలో 28 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. యెన్ టి ఆర్ బ్లడ్ బ్యాంకు తో కలిసి సంయుక్తంగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం లో శ్రీ సత్య సాయి యువత, పుర జనులు, పదాధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని శ్రీ సత్య సాయి సేవా సంస్థలకు చెందిన కే వేణుగోపాల్, కేశవ్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# రాబోయేది ఉమ్మడి ప్రభుత్వం

◆ చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయం ◆ విజయవాడ ఎంపీ అభ్యర్థి శివనాథ్





**తిరువూరు,మార్చి 24 (ఆంధ్రపత్రిక):**మరో రెండు నెలల్లో రాబోయేది ఉమ్మడి ప్రభుత్వమని, టిడిపి జనసేన బిజెపిల ఆధ్వర్యంలో మహాకూటమి విజయంతో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని కూటమి విజయవాడ ఎంపీ అభ్యర్థి కేసినేని శివనాథ్ చిన్ని అన్నారు. తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కూలికపూడి శ్రీనివాసరావు నేతృత్వంలో తిరువూరు దారా పూర్ణయ్య ఎస్టేట్లో ఆదివారం జరిగిన మాదిగల ధూం ధాం కార్యక్రమం సూపర్ సక్సెస్ అయింది. తిరువూరు నియోజక వర్గంలోని గ్రామాల నుంచి వేలాదిగా జనం తరలి రావడంతో ధూం ధాం దుమ్ము రేపింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మాదిగల ధూమ్ ధామ్ కార్యక్రమానికి విచ్చేసిన జన సందోహాన్ని చూస్తూ ఉంటే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు విజయం సాధించి విజయోత్సవ సభగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అమరావతి రాజధాని ఉద్యమంలో శ్రీనివాసరావు చేసిన పోరాట పటిమను గుర్తించిన చంద్రబాబు ఆయనకు తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా సీట్ ఇచ్చారని, తిరువూరు కి సూర్యచంద్రు లాంటి ఇద్దరు నాయకులు కొలికపూడి, దేవదత్ కాంబినేషన్ లో తిరువూరు అభ్యర్థి అత్యధిక మెజారిటీతో గెలవాలని ఆకాంక్షించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగతో సమావేశం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాదిగ జాతి సంపూర్ణంగా తెలుగుదేశానికి మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారని శివనాథ్ తెలిపారు. ఇటువంటి శుభదినాన మాదిగ సామాజిక వర్గం అంతా కూటమికి మద్దతు తెలిపి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేస్తే, ఎస్సీ వర్గీకరణ జరగాలి, ఎస్సీ సామాజిక వర్గంలో రద్దయిన 27 రకాల పథకాలను తిరిగి తెచ్చుకోవాలన్నారు. బిజెపి అగ్ర నాయకత్వం కూడా ఎస్సీ రిజర్వేషన్ కు అనుకూలంగా ఉన్నట్లు తెలిపిందని, కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రాగానే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు. జనసేనాని పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడుతూ ఆయనకు ఎక్కడ తగ్గాలో ఎక్కడ నెగ్గాలో బాగా తెలుసని సీట్ల పంపకంలో తగ్గిన పవన్ ప్రజల హృదయాలను గెలిచారని చిన్ని పేర్కొన్నారు. ఎస్సీ సామాజిక వర్గంలో అధిక శాతం పేద వర్గాల వారు ఉన్నారని వారందరికీ చంద్రబాబు నాయుడు ప్రవేశపెడుతున్న సూపర్ సిక్స్ పథకాలతో మేలు జరుగుతుందని వెల్లడించారు. ఎస్సీ సామాజిక వర్గం వారంతా బాగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని జీవన విధానంలో మార్పు రావాలని శివ నాథ్ కోరారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ తిరువూరులో తాగు సాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, చంద్రబాబు అధికారంలోకి రాగానే తిరువూరు ప్రజల దాహార్తిని తీర్చుతానని రైతాంగానికి సాగునీరు అందిస్తానన్నారు. తిరువూరు నియోజకవర్గంలో ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగ యువతకు విద్య ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. తిరువూరు ప్రాంతానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు మీద స్టడీ సర్కిల్ నిర్మించి దానిలో 500 మంది ఒకేసారి కూర్చొని చదువుకునే విధంగా ఇంటర్నెట్ సౌకర్యం పోటీ పరీక్షలకు కావలసిన స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉంచుతానని శ్రీనివాస్ తెలిపారు. ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తానని, టిడిపిని గెలిపిస్తే దళిత వాడలు బాగు చేస్తానని ప్రతి గ్రామంలో రక్షిత మంచి నీరు సరఫరా నిమిత్తం ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని శ్రీనివాస్ వెల్లడించారు. మాల మాదిగలు ఒకటేనని, ఐక్యంగా ఉందామని, అభివృద్ధిని పంచుకుందామని ఆయన వెల్లడిం చారు. ఇప్పటివరకు జగన్మోహన్ రెడ్డి పై ఒంటరిగా పోరాడానని, ఇప్పుడు తెలుగుదేశం జనసేన బిజెపి కుటుంబం నాకు అండగా ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు పోరాడుతానని తెలిపారు. తాను రాజకీయాల్లోకి వచ్చింది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలను బాగు చేయటానికేనని చెప్పారు. దళిత బిడ్డల భవిష్యత్తు కోసం రాజకీయాల్లోకి వచ్చిన నన్ను తిరు వూరు నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘు రాం, రైతు సంఘం అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు, టిడి పి సీనియర్ నాయకులు శావల దేవదత్, పార్టీ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య, టిడిపి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్య క్షులు మొరుగు వెంకటేశ్వరరావు, తిరువూరు నియోజకవర్గం లోని సీనియర్ నాయకులు సుంకర కృష్ణమోహన్, తాళ్లూరి రామా రావు, గద్దె వెంకటేశ్వరరావు, గడ్డి కృష్ణారెడ్డి, అలవాల రమేష్ రెడ్డి, దుబ్బాక వెంకటేశ్వర్లు, మండల శాఖల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# యలమంచిలి రవిని కలిసిన కేశినేని చిన్ని

**విజయవాడ, మార్చి 24 (ఆంధ్రపత్రిక):** విజయవాడ తూర్పు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు యలమంచిలి రవిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని)..కలిసారు. గతంలో ప్రజారాజ్యం నుంచి విజయవాడ తూర్పు నియోజకవర్గంలో శాసనసభ్యునిగా గెలిచిన యలమంచిలి రవి. పటమట మరియు కృష్ణలంక ప్రాంతాలలో పట్టున్న నేత యలమంచిలి రవి...కేశినేని చిన్ని మరియు యలమంచిలి రవి భేటీ నగరంలో చర్చనీయాంసం అయ్యింది.




నేడు యర్రగొండపాలెం లోని శ్రీ త్రిపురాంతకంలో శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి మరియు శ్రీమత్ బాల త్రిపుర దేవి సుందరి దేవి అమ్మవారిని దర్శించుకున్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి తదుపరి పలువురు స్థానిక నాయకులతో కలయిక...

# 2025 నాటికి క్షయను అంతమొందించాలన్నదే లక్ష్యం

- రాష్ట్రంలో ఏటా పది లక్షలకు పైగా పరీక్షల నిర్వహణ
- చికిత్స, న్యూట్రిషన్ అందించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేలా చర్యలు
- రాష్ట్ర టీబీ నివారణ అధికారి డా. టి.రమేష్




**విజయవాడ, మార్చి 24 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో 2025 నాటికి క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలన్నదే లక్ష్యమని జాతీయ క్షయ నివారణ కార్యక్రమం (ఎన్టీఈపీ) కింద పటిష్ట కార్యాచరణతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంహెచ్ అండ్ ఎఫ్‌డబ్ల్యూ జాయింట్ డైరెక్టర్, రాష్ట్ర టీబీ నివారణ అధికారి డా. టి.రమేష్ అన్నారు.ఆదివారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా నగరంలోని ఓల్డ్ జీజీహెచ్ వద్ద ప్రత్యేక కార్యక్రమం జరిగింది. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నర్సింగ్, ఫార్మా కళాశాలల విద్యార్థులు, ఎన్టీఈపీ భాగస్వామ్య పక్షాల ప్రతినిధులు తదితరులు ప్రత్యేకంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర టీబీ అధికారి డా. టి.రమేష్ మాట్లాడుతూ ప్రపంచ టీబీ కేసుల్లో దాదాపు 24 శాతం దేశంలో నమోదవుతున్నాయని.. మరణాలు కూడా ఎక్కువగా నమోదవుతున్నాయని తెలిపారు. ఇలాంటి టీబీని 2025 నాటికి పూర్తిగా అంతమొందించాలనే ఉద్దేశంతో జాతీయ క్షయ నివారణ కార్యక్రమం కింద వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. క్షయ కేసులను గుర్తించేందుకు రాష్ట్రంలో 720 ట్రూనాట్, 50 సీబీనాట్ సెంటర్ల ద్వారా ఏటా పది లక్షలకు పైగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ అనే కొత్త కార్యక్రమాన్ని ఈ ఏడాది చేపట్టనున్నట్లు తెలిపారు. మొదటగా 12 జిల్లాల్లో నిర్వహించేందుకు సంబంధించి సర్వే జరుగుతోందన్నారు. టీబీ పెషెంట్లకు పోషకాహార భద్రత కల్పించేందుకు న్యూట్రిషన్ కిట్లను అందజేస్తున్నామని.. ఇప్పటి వరకు 95 వేలకు పైగా ఇలాంటి కిట్లను అందించినట్లు తెలిపారు. క్షయ వ్యాధికి చికిత్స ఉంది కాబట్టి రోగ లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించి.. సరైన చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డా. టి.రమేష్ పిలుపునిచ్చారు.స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం భేష్: జిల్లా క్షయ నివారణ అధికారి డా. జె.ఉషారాణిఎన్టీఆర్ జిల్లాలో క్షయ కేసులను గుర్తించేందుకు పెద్ద ఎత్తున పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, క్షయ నివారణ అధికారి డా. జె.ఉషారాణి అన్నారు. టీబీ రోగులకు పోషకాహార మద్దతు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో నిక్షయ్ మిత్రలను గుర్తించి టీబీ రోగులకు ఉచితంగా న్యూట్రిషన్ కిట్లు అందించేందుకు ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రివెంటివ్ థెరపీకి ప్రత్యేక ప్రణాళికలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. 2025 నాటికి క్షయ నిర్మూలన లక్ష్యంగా చేపడుతున్న కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థలు కూడా కీలక భాగస్వామ్యం అందిస్తున్నట్లు డా. ఉషారాణి తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎంవో డా. శోభారాణి, వాసవ్య మహిళా మండలి సెక్రటరీ డా. జి.రష్మి, డీటీసీ మెడికల్ ఆఫీసర్ డా. జి.గుణశ్రీ, డీఎంహెచ్‌వో, ఎన్టీఈపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్, విజయవాడ నందు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కొంత మంది టీబీ రోగులకు పోషకాహారం అందజేయడం జరిగింది. క్షయ నివారణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నుంచి డాక్టర్ ప్రమోద్ చలసాని, ప్రముఖ ఊపిరితిత్తుల డాక్టర్ డా. రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి

### జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు: కలెక్టర్ ఎస్. డిల్లీరావు



**విజయవాడ, మార్చి 24 (ఆంధ్రపత్రిక):** రాధ, కృష్ణుల ప్రేమకు ప్రతిరూ పంగా జరుపుకునే అతి ముఖ్యమైన హెూలీ పండుగను జిల్లా ప్రజలు ఆనందోత్సా హాలతో జరుపుకో వాలని జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు ఆకాంక్షించారు. హెూలీ పండుగ సంద ర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. హెూలీ పండుగ విశిష్టతను ప్రతి ఒక్క రూ తెలుసుకొని సంప్రదాయ బద్ధంగా రసా యన రహిత రంగులతో జరుపుకోవాలన్నారు. ప్రతి ఒక్కరి జీవితం ఇంద్ర ధనస్సులో ఉండే సప్తవర్ణ శోభితం కావాలన్నారు. పురాణాలలో హెూలీ పండుగకు ఒక ప్రత్యేకత ఉందన్నారు. ఒక కోణంలో చూస్తే హిరణ్యకశిపునిపై విష్ణు వు సాధించిన విజయాన్ని కూడా సూచి స్తుందని, చెడుపై మంచి సాధించిన విజ యానికి సంకేతంగా హెూలీ పండుగ ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారనీ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ సంతోషాలు వెల్లి విరియాలనీ కోరుతూ జిల్లా కలెక్టరు డిల్లీరావు హెూలీ పండుగ శుభా కాంక్షలు తెలియజేశారు.



మార్కాపురం లోని వేములకోటలో మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకల్లో మరియు పలు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి, పలువురు స్థానిక నాయకులు

# ఎలక్షన్ సీజర్ నిర్వహణపై ప్రత్యేక దృష్టిపెట్టండి

- ◆ క్షేత్రస్థాయిలో ఫ్లయింగ్ స్క్వాడ్‌లు క్రియాశీలంగా పనిచేయాలి
- ◆ డేటా అప్‌లోడింగ్‌లో వేగం, కచ్చితత్వం అవసరం
- ◆ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**విజయవాడ, మార్చి 24 (ఆంధ్రపత్రిక):**ప్రలోభాలకు అడ్డుకట్ట వేసి.. నిష్పక్షపాత వాతావరణంలో ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఎథికల్ ఎలక్షన్స్ నిర్వహించేందుకు ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ (ఈఎస్ఎంఎస్)ను సమర్థవంతంగా అమలు చేయడంపై ఎన్ఫోర్స్‌మెంట్ విభాగాల అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు సూచించారు.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డిల్లీరావు ఆదివారం క్యాంపు కార్యాలయం నుంచి ఆర్వోలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల నోడల్ అధికారులు తదితరులతో ఎలక్షన్ సీజర్లపై సమావేశం నిర్వహించారు. తొలుత ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో, జిల్లా మొత్తంమీద జరిగిన సీజర్ల వివరాలను తెలియజేశారు. ఈ నెల 16వ తేదీ నుంచి 24వ తేదీ వరకు దాదాపు రూ. 1.27 కోట్ల నగదు, 2,503 లీటర్ల మద్యం, 4,100 గ్రాముల మత్తు పదార్థాలు, 7,139 గ్రాముల విలువైన లోహాలు తదితరాలను కలుపుకొని మొత్తంమీద దాదాపు రూ. 3.60 కోట్ల విలువైన నగదు, వస్తువులను సీజ్ చేసినట్లు వివరిం చారు. నగదు, మద్యం, మత్తు పదార్థాలు, విలువైన వస్తువులు తదితరాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులతో జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తతతో, క్రియాశీలంగా పనిచేయడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి బృందాలతో పోలీస్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్, ఐటీ, కమర్షియల్, ఫారెస్ట్, బ్యాంకింగ్, ప్రజా రవాణా తదితర విభాగాల జిల్లా నోడల్ అధికారుల మధ్య మంచి సమన్వయం ఉండాలన్నారు. ఈఎస్ఎంఎస్ యాప్‌లో సీజర్లకు సంబంధించిన సమాచారాన్ని వేగంగా కచ్చితత్వంతో అప్‌లోడ్ చేయాలని సూచించారు. రోజువారీ సీజ్‌ల సమాచారాన్ని సంబంధిత నియోజకవర్గాల ఆర్‌వోలకు కూడా పంపాలన్నారు. నివేదికల రూపకల్పనపైనా దృష్టిసారించాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. జిల్లాస్థాయి గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీ కార్యకలాపాలు మార్గదర్శకాలకు అనుగుణంగా జరిగేలా చూడాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, ఆర్‌డీవోలు బీహెచ్ భవానీ శంకర్, కె.మాధవి, రవీంద్రరావు, ఏడీసీపీ ఎం.కృష్ణ మూర్తినాయుడు, ఎల్‌డీఎం కె.ప్రియాంక, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





విజయవాడలో మట్టల ఆదివారం సందర్భంగా జరిగిన ఊరేగింపులో పాల్గొన్న ప్రజలు

ఆంధ్రపత్రిక ఫొటోలు: సిహెచ్.విజయభాస్కర్

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com